


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# ప్రజా భాగస్వామ్యంతో జాతి నిర్మాణం

- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యానికి సహకరించాలి
- ప్రభుత్వం మంచి పనిచేస్తే ప్రజలు కలిసి వస్తారు
- రోడ్ డాక్టర్ పేరుతో 'జీరో పాత్ హోల్ మిషన్'
- గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి
- ఎల్‌నినోను సమర్థవంతంగా అధిగమించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2

ప్రజా భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్ర మాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. మంగళవారం సచివాలయంలో ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సమీక్షించారు. ప్రభుత్వం మంచి పనిచేస్తే ప్రజలు భాగస్వాములు అవుతారు. వాస్తవాలను ప్రజలకు వివరించగలిగితే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మ తులు చేపట్టాలని ఆదేశించారు. నెల వారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం.. ఎల్‌నినో ఉన్నా ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉంది.. 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని వెల్లడించారు.

## నేడు శాంతిభద్రతలపై సమీక్ష

**క్షేత్రస్థాయి నివేదికలతో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఎన్నడూ లేని విధంగా డీజీపీ మొదలుకుని క్షేత్రస్థాయిలో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు అన్ని శ్రేణుల అధికారులను ఈ సమీక్షలో భాగస్వామ్యులను చేస్తున్నారు. వివిధ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, శాంతిభద్రతల నిర్వహణ వంటి అంశాలపై తన వద్ద ఉన్న రిపోర్టులతో దిశానిర్దేశం చేయనున్నారు.



- వివరాలు 5 లో..

## అమరావతికి రాజమార్గం

- అందుబాటులోకి సీడ్ యాక్సెస్ రోడ్డు
- నేడు ట్రయల్ రన్‌కు ఏర్పాట్లు పూర్తి
- స్టీల్ బ్రిడ్జిలు, ఎమ్మెల్యే-ఎమ్మెల్సీ టవర్లు సిద్ధం
- రేపు సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం


రాజధాని అమరావతి ప్రగతి పథంలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కారం కానుంది. రాజధాని నగరానికి రాజమార్గంగా సింహ ద్వారంగా చెప్పుకుంటున్న సీడ్ యాక్సిస్ రోడ్డులోని అత్యంత కీలకమైన రెండో భాగం ఆగస్టు 13 నుంచి ప్రజలకు అందు బాటులోకి రాబోతోంది. ప్రతిష్టాత్మక సీడ్ యాక్సెస్ రోడ్డును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదేరోజు బకింగ్ హామ్ కెనాల్, కొండవీటి వాగులపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలు, ప్రజాప్రతినిధుల కోసం నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లను సీఎం ప్రారంభించనున్నారు. బుధవారం ముఖ్యమంత్రి కాన్వాయ్‌తో ట్రయల్ రన్ నిర్వహించేందుకు సీఆర్‌డీఏ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ రహదారి నిర్మాణం ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంది.

6




## ఎల్‌నినోనూ ప్రగతి పరుగులు

### సీఎం చంద్రబాబుకు జూలై నెల ఆర్థిక నివేదిక



సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు 2026 జూలై ఆర్థిక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఎల్‌నినో ఉన్నా ఆర్థికంగా నిలకడైన వృద్ధి నమోదు చేసిందని ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7శాతం వృద్ధి రేటు నమోదైంది. ఆర్థిక నివేదికపై సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీ 15శాతం వృద్ధిరేటు సాధించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూడాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు ఇస్తే లక్ష్యాల సాధన సులువు అవుతుందని తెలిపారు.

2




3, 4

అభివృద్ధి వికేంద్రీకరణ...

## అనుబంధ పర్యావరణ వ్యవస్థ!

ఫార్చ్యూన్ ఇండియా కథనంలో "ఆంధ్రా రైజింగ్ స్టార్" నారా లోకేష్ అంతరంగం

## ఆక్వా రైతులకు శుభవార్త

- రూ.1.50లకే యూనిట్ విద్యుత్
- రాయితీని విస్తరిస్తూ కీలక నిర్ణయం
- జోన్ల విధానం, నిబంధనలు తొలగింపు
- 6,500 ఆక్వా ఫారాలకు ప్రయోజనం
- గత జూన్ 1 నుంచే అమలుకు ఉత్తర్వులు
- పాలకొల్లులో ఆక్వా రైతుల కృతజ్ఞత సభ
- జీవో విడుదల చేసిన మంత్రులు



ఆక్వా రంగానికి ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది. గత జూన్ 1 నుంచే ఈ రాయితీ అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది.

5

ఆక్వా జోన్, నాన్ అక్వాజోన్ అనే తేడా లేకుండా రాయితీని అమలు చేయనుంది. ఈ నిర్ణయంతో 6,500 ఆక్వా ఫారాలకు ప్రయో జనం చేకూరనుంది. ఆక్వా రైతులకు ఖర్చు తగ్గించి.. ఉత్పత్తిని పెంచి.. ఎగుమతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## లోకేశ్ అంటే జగన్‌కు భయం



- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వ్యాఖ్య
- డీఎస్సీ అక్రమాలంటూ గొడ్డలి పార్టీవి డ్రామాలని ఎద్దేవా

- వివరాలు 11 లో..

ఆసుపత్రులలో శానిటేషన్ సిబ్బందికి

## ముఖ ఆధారిత హాజరు

- మంత్రి సత్యకుమార్ ఆదేశం

- వివరాలు 11 లో..

# ప్రజా భాగస్వామ్యంతో జాతి నిర్మాణం

- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యానికి సహకరించాలి
- ప్రభుత్వం మంచి పనిచేస్తే ప్రజలు కలిసి వస్తారు
- రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్
- జూలై నెలలో 10.70 శాతం వృద్ధి నమోదు
- ఎల్‌నినోను సమర్థవంతంగా అధిగమించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ప్రతిఒక్కరి భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు,ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందిస్తే జాతి నిర్మాణానికి సహకరించినట్టే. ప్రతి ఉద్యోగి.. ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరిం చాలని సూచించారు. పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ అనేది ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేస్తున్నారు.. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయాలని సూచించారు. ప్రభుత్వం మంచి పనిచేస్తే ప్రజలు భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనం. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరించ గలిగితే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ. నెల వారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం. జూలై నెలలో 10.70 శాతం వృద్ధిని నమోదుచేయగలిగాం. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుంది. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని, వీటిని అధిగమించాలని సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఉన్నా.. సానుకూల వృద్ధి

- 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం
- వివిధ రంగాల్లో పెరుగుదలపై ఆర్థిక నివేదిక
- విద్యుత్ వినియోగంలో 13.7, ఖనిజాల్లో 32.8 శాతం
- గణనీయంగా పెరిగిన దేశీయ, విదేశీ పర్యాటకులు
- 15 శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర ప్రణాళికలు
- సామాన్యుడిపై ధరల భారం లేకుండా కార్యాచరణ
- స్థూల ఉత్పత్తి పడిపోకుండా సమన్వయం చేసుకోవాలి
- జీఎస్డీపీ, నెలవారీ ఆర్థిక నివేదికపై సీఎం సూచనలు
- ఆర్థిక పరిస్థితిపై అధికారులకు దిశానిర్దేశం



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలకడైన వృద్ధి నమోదు చేస్తోందని జూలై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేస్తోంది. గడచిన రెండేళ్లుగా జాతీయ వృద్ధి రేటు కంటే ఏపీ వృద్ధిరేటు మెరుగ్గా నమోదు అవుతోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి వాస్తవ వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం నమోదు చేస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో 9.9 శాతానికి పెరిగింది. రాష్ట్రంలోని వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయ మైన వృద్ధి నమోదు అవుతున్నట్టు నెలవారీ ఆర్థిక నివేదిక పేర్కొం ది. ఈ మేరకు సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు 2026 జూలై ఆర్థిక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. 2026 జూన్‌తో పోలిస్తే పారిశ్రా మిక ఉత్పత్తి 8.2 శాతం మేర పెరిగిందని నివేదిక పేర్కొంది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలానికి సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 89,383 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో 304 శాతం మేర పెరు గుదల రికార్డు అయినట్టు నివేదిక పేర్కొంది. అటు కూరగాయల ఉత్పత్తిలోనూ 44.8 శాతం మేర పెరుగుదల ఉన్నట్టు ప్రణాళికా విభాగం స్పష్టం చేసింది. పశుసంవర్ధక శాఖలో మాంసం ఉత్పత్తి 9.6 శాతం, గుడ్ల ఉత్పత్తి 5.1 శాతం, సముద్రపు రొయ్యల్లో 17 శాతం వృద్ధిని సాధించాయి. సేవా రంగంలో ఐటీ, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదు అయింది. ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2 శాతం మేర పెరిగాయి. అలాగే వాణిజ్య వాహనాల కొనుగోళ్లు 51.6 శాతం వృద్ధిని కనబరిచింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో జీఎస్టీ పన్ను వసూళ్లు 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరాయి. ఖనిజాల్లో 17.9 శాతం, విద్యుత్ వినియోగం 22.2 శాతం మేర పెరిగింది.

### పర్యాటకం, పెట్టుబడులు

జూలై మాసానికి సంబంధించి పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దేశీయంగా 3.10 కోట్ల మంది, 35,951 మంది విదేశీ టూరిస్టులు రాష్ట్రానికి వచ్చారని జూలై నెల ఆర్థిక నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టుల పెట్టుబడులు గ్రౌండింగ్‌తో 75.4 శాతం మేర, రూ.60 వేల కోట్ల మేర ఎంఎస్ఎంఈ రంగ పెట్టుబడులు 73.6 వృద్ధిని నమోదు చేశాయి. పన్ను, పన్నేతర ఆదాయాల్లో గణనీయంగా వృద్ధి నమోదు అయింది. 2025-26 రెండో త్రైమాసి కంలో వ్యవసాయ రంగం 13.5 శాతం మేర వృద్ధి నమోదు చేసింది. పారిశ్రామిక రంగం 10.6 శాతం మేర, సేవల రంగం 9.9 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఫలితంగా కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది.

### ఎల్‌నినో సంక్షోభంలో లక్ష్యాల్ని సాధించాలి

ఎల్‌నినో లాంటి సంక్షోభ సమయంలోనూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికా విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశా రు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ వివిధ అంశాలను పరి గణనలోకి తీసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. వాణి జ్య పన్నుల శాఖ తరహాలోనే అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ టెక్నాల జీని సమర్థంగా అనుసంధానించి లక్ష్యాలను చేరుకోవాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఉందని కృష్ణా నదిలో ప్రవాహాలు లేని కారణంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండలేదని.. గోదావరికి వచ్చిన వరద ప్రవాహాలను మళ్లించి కృష్ణా డెల్టాకు నీరిచ్చామని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నా యని.. ఈ నేపథ్యంలో స్థూల ఉత్పత్తి పడిపోకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి లోటుపాట్లను సరిచేసుకో వాలన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ అత్యున్నత స్థాయి లక్ష్యాలను చేరుకునేలా వనరుల నిర్వహణ చేపట్టాలన్నారు. నిర్దిష్టమైన ప్రమాణాలను అనుసరించి ఫలితాలు వచ్చేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. రూపొందించే ప్రతీ ప్రణాళికా రాష్ట్ర వృద్ధిరేటును పెంచేలా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూడాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తు లకు విలువ జోడింపు లాంటి అంశాలపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఏపీ 15 శాతం వృద్ధిరేటు సాధించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సూచించా రు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి కావాల్సిన ఉత్పత్తులపై ప్రభావం లేకుండా చూడాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండ లాల వారీగా నివేదికలు ఇస్తే లక్ష్యాల సాధన సులువు అవుతుంద ని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, జాయింట్ సెక్రటరీ శాంతి ప్రియా పాండే, ప్రణాళికా విభాగం డైరెక్టర్ బి.గోపాల్, ఏపీ ఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ అలపర్తి తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

ఫార్చ్యూన్ ఇండియా కథనంలో 'ఆంధ్రా రైజింగ్ స్టార్' నారా లోకేష్ అంతరంగం

# అభివృద్ధి వికేంద్రీకరణ... అనుబంధ పర్యావరణ వ్యవస్థ!

**"ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ మాదిరి ఒకే నగరంలో అభివృద్ధి నంతటినీ కేంద్రీకరించకుండా ఈసారి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానాన్ని తీసుకుంటోంది. ఇది నాయుడు 4.0 అతిపెద్ద విజన్. మీకు నాయుడుగారి దార్శనికత తెలిసే ఉంటుంది. ఆయన కలలు కంటే వాటిని తప్పక నెరవేరుస్తారు. లేదా నెరవేర్చే బృందాన్ని తయారు చేస్తారు. ఆయన తన కలల సాకారానికి నిరంతరం పనిచేస్తారు. మేమందరం ఆయన మార్గంలో ప్రయాణిస్తాం. హైదరాబాద్‌లో ఆయన చేసిన అభివృద్ధి నమూనాల్లో చాలావాటిని ఇప్పుడు కూడా తీసుకున్నాం, కానీ ఈసారి విభిన్నంగా చేస్తున్నది ఏమిటంటే అభివృద్ధిని వికేంద్రీకరించడం" అని యువనేత నారా లోకేష్ అన్నారు. ఫార్చ్యూన్ ఇండియా జర్నలిస్టులు అశుతోష్ కుమార్, వి.కేశవ్‌దేవ్ "ఆంధ్రా రైజింగ్ స్టార్" పేరిట తాజా సంచికలో రాసిన కథనంలో లోకేష్ అంతరంగాన్ని ఆవిష్కరించారు.**

## అభివృద్ధి అంచనాకు 650 కేపీఐలు

జర్మనీలోని డైమ్లెర్‌క్రిస్లర్, జనరల్ ఎలక్ట్రిక్, 21వ శతాబ్దపు ప్రజా సేవ అయిన PS21 కోసం సింగపూర్ ప్రధానమంత్రి కార్యాలయం, తరువాత ప్రపంచ బ్యాంకులో పనిచేసిన తొలి సంవత్సరాలు ఆయనకు వివిధ ప్రక్రియలు, వ్యవస్థల గురించి అవగాహన కల్పించాయి. అందుకే లక్ష్యాలను చేరుకోవడానికి రాష్ట్రం కీలక పనితీరు సూచికలు (KPI) విధానాన్ని పరిశీలిస్తోంది అనడంలో ఆశ్చర్యం లేదు. "ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ వ్యవస్థ బ్యూటీ ఏమిటంటే, ఇది ప్రాంతీయ పార్టీ నేతృత్వంలో ఉండటం. మా నాయకుడు ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తే, అందరూ దాన్ని సాధించడానికి పనిచేస్తారు. 'నా KPI (Key Performance Indicator) అంటే ఏంటి' అనేది అందరి మదిలో మొదటి ఆలోచన. మేమందరం వేర్వేరు వేగాల్లో పనిచేయవచ్చు. కానీ అది మాకు ఉత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన అంటారు. "ప్రస్తుతం రాష్ట్రం దాదాపు 650 KPIలను పర్యవేక్షిస్తోంది. వృద్ధిని అంచనా వేయడానికి, ఆర్థిక పురోగతిని సమర్థవంతంగా ట్రాక్ చేయడానికి వివిధ పరిపాలనా స్థాయిల్లో సామర్థ్యాన్ని పెంపొందించడం అవసరం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆర్థిక సలహా మండలి అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఎస్.మహేంద్రదేవ్ అన్నారు.

## బంగారు లక్ష్యం... అభివృద్ధి వికేందరీకరణ!

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ మాదిరి ఒకే నగరంలో అభివృద్ధినంతటినీ కేంద్రీకరించకుండా, ఈసారి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానాన్ని తీసుకుంటోంది. "ఇది నాయుడు 4.0 అతిపెద్ద విజన్. మీకు నాయుడు గారి దార్శనికత తెలిసే ఉంటుంది. ఆయన కలలు కంటే వాటిని తప్పక నెరవేరుస్తారు. లేదా నెరవేర్చే బృందాన్ని తయారు చేస్తారు. ఆయన తన కలల సాకారానికి నిరంతరం పనిచేస్తారు, మనమందరం ఆయన దారిలోకి వస్తాం. హైదరాబాద్‌లో ఆయన చేసిన అభివృద్ధి నమూనాల్లో చాలావాటిని ఇప్పుడు కూడా తీసుకున్నాం, కానీ ఈసారి విభిన్నంగా చేస్తున్నది ఏమిటంటే అభివృద్ధిని వికేంద్రీకరించడం" అని లోకేష్ అన్నారు.

విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ పరిధిలో గ్రీన్ హైడ్రోజన్, పెట్రో కెమికల్స్, ఇనుము, ఉక్కు, ఐటీ, షిప్‌బిల్డింగ్ రంగాలను, అమరావతి ఎకనమిక్ కారిడార్‌లో ఫైనాన్స్, క్వాంటం, డీప్‌టెక్, R&D. తిరుపతి ఎకనమిక్ కారిడార్‌లో స్పేస్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, డిఫెన్స్, టూరిజం... ఇతర థీమాటిక్ క్లస్టర్‌లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. దక్షిణ కొరియాలోని బుసాన్ షిప్ బిల్డింగ్ క్లస్టర్‌కు లోకేష్ అధికారిక పర్యటనకు వెళ్లినప్పుడు చూసిన దాని ఆధారంగా ఒక నమూనా తయారు చేశారు. అక్కడ ఉక్కు, రివెట్లు, నావిగేషన్ సిస్టమ్స్, క్రేన్లు, అగ్నిమాపక పరికరాలు మొదలైనవి తయారుచేసే దాదాపు 360 కంపెనీలు ఒకే ఎకో సిస్టమ్‌గా ఉన్నాయి. కియా చుట్టుపక్కల కూడా సీట్‌బెల్ట్‌లు, బంపర్లు, వైపర్లు, గ్లాస్, ఎలక్ట్రానిక్స్ తయారు చేసే మరో 250 కంపెనీల ఆటోమోటివ్ క్లస్టర్ ఏర్పాటైంది. "ఆంధ్రలో ఫోన్ అసెంబుల్ చేసే కంపెనీని ఆకర్షించడం మాత్రమే కాదు. అన్ని విడి భాగాలను తయారు చేయడానికి దాదాపు వెయ్యి కంపెనీలు అవసరం. ఆ వెయ్యి కంపెనీలను కూడా ఒకే క్లస్టర్‌లోకి తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు.

## అనుబంధ పరిశ్రమలపైనా ప్రత్యేక దృష్టి

వాస్తవానికి రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ (APEDB) ఏదైనా ప్రధాన పెట్టుబడి వచ్చినపుడు, దానికి అనుబంధంగా ఏర్పాటు చేయవలసిన వందలాది విడి భాగాల తయారీదారుల డేటాను సంకలనం చేస్తోంది. పెద్ద క్లస్టర్లతో పాటు ప్రభుత్వం 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులను కూడా నిర్మిస్తోంది. ఇవి చిన్న, సూక్ష్మ సంస్థల కోసం కూడా ఉద్దేశించినవి. "ఇది వెనుకబడిన వర్గాల ప్రజలకు స్థానిక తయారీ యూనిట్ల ద్వారా ఉపాధి కల్పించి, తద్వారా పేదరిక చట్రం నుండి వారు బయటపడే మార్గాన్ని సుగమం చేస్తుంది" అని లోకేష్ చెప్పారు.

పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే సులభతరమైన విధానాలు, అమలు నమూనాలు సిద్ధంగా ఉండటంతో, ఇన్వెస్టిమెంట్స్ విషయంలో తదుపరి పెద్ద ముందడుగు వేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. స్వర్ణాంధ్ర లక్ష్యాలు పరిశ్రమ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) పెంపుదలకు




ఉపకరిస్తాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ GSDPలో పారిశ్రామిక ఉత్పత్తి నిష్పత్తి 23%గా ఉంది. 2047 నాటికి దీనిని 33%కి చేరుకోవడమే లక్ష్యం. "మేము మరిన్ని పెట్టుబడు లను లక్ష్యంగా పెట్టుకున్నాము. లీడర్‌షిప్ 20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పడం కల్పన లేదా అతిశయోక్తి కాదు. దీనిలో 11.76 లక్షల కోట్లకు ఒప్పందాలు కుదిరాయి.... ఇప్పటికే భూమిని కేటాయించాం, కొన్ని ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి, వారికి ప్రోత్సాహకాలు అమలులోకి వచ్చాయి" అని యువరాజ్ అన్నారు.

## వెయ్యి పరిశ్రమలను ట్రాక్ చేస్తున్నాం

వచ్చే నాలుగు నెలలకు ఏపీఈడీబీ తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుంది. "మేము ఏ సమయంలోనైనా 1,000 లీడ్స్‌ను ట్రాక్ చేస్తుంటాము... వాటిలో కొన్ని పక్కకు వెళ్లిపోతాయి, మరికొన్ని సిస్టమ్‌లోకి వస్తాయి" అని APEDB సీఈవో షన్మోహన్ సాగిలి అన్నారు. ప్రస్తుతం 420 కంటే ఎక్కువ ప్రాజెక్టులు MoU దశల్లో ఉన్నాయి. మరో 300 ప్రాజెక్టులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. నవంబరులో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ముందే అన్ని ప్రాజెక్టులను గ్రౌండ్ చేయడమే మా ప్రాధాన్యత. మేము కేవలం MoUలు చేసే రాష్ట్రంగా కాకుండా, ఈ లీడ్స్‌ను కాంక్రీట్ ప్రాజెక్టులుగా మార్చే రాష్ట్రంగా గుర్తింపు పొందాలన్నదే మా ముందున్న లక్ష్యం" అన్నారు.


రాష్ట్రం ఓడరేవుల్లో భారీ పెట్టుబడులు పెడుతోంది. దేశంలో రెండవ అతి పెద్దదైన 1,054 కి.మీ తీర ప్రాంతాన్ని పోర్ట్-ఆధారిత అభివృద్ధికి ఉపయోగించుకోవాలని యోచిస్తోంది. షిప్ బిల్డింగ్ రంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. "మేము త్వరలోనే రెండు షిప్ బిల్డింగ్ క్లస్టర్లను అందు బాటులోకి తెస్తాము. ఇది ప్రధానమంత్రి మోడీజీ, ముఖ్యమంత్రి నాయుడుజీ కల. దీన్ని తప్పకుండా పూర్తిచేయాలని వారు స్పష్టంగా చెప్పారు" అని లోకేశ్ అన్నారు. రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ, విశాఖపట్నం, మూలపేట లలో గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవులు అభివృద్ధి దశలో ఉన్నాయి. వీటి కోసం సుమారు రూ.23వేల కోట్ల పెట్టుబడి అవసరం. "రాష్ట్రం 2024లో తన సముద్రాభివృద్ధి విధానాన్ని (Maritime development policy) ఖరారు చేసింది. ఆ విధానం ప్రకారం ప్రతి 50 కి.మీ.కు ఒక అనుబంధ సముద్ర రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది" అని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య అన్నారు.

## అమరావతి విజయగాథ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని పునరుద్ధరించడం అనే మహోన్నత లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని ప్రతిబింబిస్తోంది. మరే ఇతర ప్రాజెక్టు దీని మాదిరి ప్రభుత్వాన్ని ప్రభావితం చేయలేదు. 29వేల మందికి పైగా రైతుల నుంచి స్వచ్ఛందంగా భూ సమీకరణ ద్వారా సేకరించిన భూమిలో ఇక్కడ రాజధాని నిర్మితమవుతోంది. ప్రభుత్వం, ఆర్థికం, విద్య, ఆరోగ్యం చుట్టూ నిర్మించిన తొమ్మిది సమీకృత ఉప-నగరాలను కలిగిన మాస్టర్ ప్లాన్‌ను ఇందుకోసం రూపొందించారు. వికేంద్రీకృత అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ భూమిని ఇచ్చిన వారికి అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వడంతో పాటు వార్షిక పింఛను చెల్లిస్తున్నారు. భూమిపై ఆధారపడి జీవనోపాధి కోల్పోయిన భూమిలేని వర్గాలకు కూడా పింఛను అందిస్తున్నారు. వారిని భవిష్యత్ ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి పథకాల్లో కూడా భాగస్వాములను చేశారు.

## భూములిచ్చిన రైతులతో ప్రత్యేక అనుబంధం

"భూ సమీకరణ భూ యజమాని, వారి భూమిపై నిర్మించే నగరం మధ్య ప్రత్యేకమైన అనుబంధాన్ని నెలకొల్పుతుంది. ఒకేసారి పరిహారం ఇవ్వడానికి బదులు, భూ యజమానులు అభివృద్ధి చేసిన ప్లాట్లను పొందుతారు. పట్టణీకరణ ద్వారా కాలక్రమేణా సృష్టించబడే విలువలో నేరుగా రైతులు భాగస్వాములవుతారు. "ఇది సాంప్రదాయ భూ సేకరణకు పూర్తిగా భిన్నమైన ప్రతిపాదన, అమరావతి ఈ విధానం ఆధారంగానే




నిర్మితమవుతోంది" అని CBRE ఇండియా సౌత్ ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా చైర్మన్ & సీఈవో అంశుమాన్ మ్యాగజైన్ అన్నారు. "భూ యజమానులను భాగస్వాములుగా మార్చే ఏ మోడల్‌కైనా ప్రాధాన్యత ఉండాలి. భూ సమీకరణం ప్రపంచంలో కొత్త ఆలోచన కాదు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత టోక్యో పట్టణాభివృద్ధిలో దీని పాత్ర గణనీయంగా ఉంది. దక్షిణ కొరియాలోని గంగ్నాం ప్రాంతం వ్యవసాయ భూమి నుంచి ఇలాగే అభివృద్ధి చెందింది. భారత్‌లో కూడా ఇప్పటికే ఇందుకు ఉదాహరణ ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వంటి నగరాల్లో దశాబ్దాలుగా టౌన్ ప్లానింగ్ స్కీమ్ మోడల్ ద్వారా భూ సమీకరణ, పునర్విభజన జరుగుతోంది" అని అంశుమాన్ అన్నారు.

## అమరావతి సాకారంతో అభివృద్ధి పరుగులు

అమరావతిని 8,352 చ.కి.మీ. విస్తీర్ణంలో అత్యున్నత జీవన ప్రమాణాలు, సుస్థిరత కలిగిన 'హ్యాపీ సిటీ'గా నిర్మించడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. సింగపూర్ ప్రభుత్వం సహకారంతో ఆ దేశానికి చెందిన ప్రముఖ పట్టణ ప్రణాళిక సంస్థ సుర్బానా జురాంగ్ ఈ ప్రణాళికను రూపొందించింది. "దీని వెనుక చాలా ఆలోచన ఉంది. ఇది దేశం మొత్తానికి ఒక మార్క్‌ను సెట్ చేయబోతుందని మేము నమ్ముతున్నాము. అమరావతి సాకారంతో ఆర్థిక వ్యవస్థలన్నీ పరుగులు తీయడం మీరు చూస్తారు. V12 ఇంజిన్ గురించి ఒకసారి ఆలోచించండి. ఆ తరహాలో అమరావతి ప్రధాన గ్రోత్ ఇంజన్ అవుతుంది" అని లోకేష్ ఆనందంతో చెప్పారు. పాత, కొత్త తరం రంగాల సరైన కలయికతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నమూనా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. "రాష్ట్రంలోని సుదీర్ఘ తీర ప్రాంతం బలమైన సముద్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి అపారమైన అవకాశాన్ని అందిస్తుంది. అదే సమయంలో ఇక్కడి అత్యంత విద్యావంతులైన శ్రామిక శక్తి AI వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల స్వీకరణకు దోహదపడుతుంది" అని మహేంద్రదేవ్ అన్నారు.

మిగతా... 4వ పేజీలో

చైతన్యరథం

# డైనమిక్ విధానాల వల్లే ఏపీలో పెట్టుబడుల వరద!

## ఫార్చ్యూన్ ఇండియాతో 'ఆంధ్రా రైజింగ్ స్టార్' నారా లోకేష్






గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకమైన అంశాల్లో ఒకటి విధానాల్లో వ్యూహాత్మక మార్పు. ఈ ఒక్క పరిణామంతో కర్ణాటక, తమిళనాడు వంటి పోటీ రాష్ట్రాల కంటే అధికంగా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులను ఆకర్షించింది. ఉదాహరణకు LG సంస్థ పెట్టుబడి. "ఏ రాష్ట్రంలోనైనా కంపెనీ పేరుతో భూమి రిజిస్టర్ కానంత వరకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వదు. అదే విధంగా AM/NSకి పర్యావరణ అనుమతి లేనందున భూమిని చదును చేయలేకపోయింది. మేము భూమిని చదును చేసి, కాంపౌండ్ వాల్ నిర్మించి వారికి ఇచ్చాము. ఈ రకమైన సహాయం ఇతర రాష్ట్రాల్లో సాధ్యం కాదు" అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ చెప్పారు. ఇందుకు కారణం మూడు "ఎస్" లే అంటున్నారు యువ నేత లోకేష్---విధాన అమలులో వేగం (Speed), స్థిరత్వం (Stability), ప్రభుత్వ సేవలు (Services) ఆ విజయ రహస్యాలు. "ఎవరికైనా సమస్య ఉంటే, నేను అక్కడకు వెళ్తాను. మేము ఫీడ్‌బ్యాక్‌ను చాలా సానుకూలంగా తీసుకుంటాము. మేము చాలా ముందుచూపుతో ఉంటాము. ఒక సంస్థ యొక్క బలం... దాని బలహీనతలను అంగీకరించి, వాటిని అధిగమించడమే." గత రెండు సంవత్సరాల్లో పెట్టుబడులను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో 26 విధానాలను తీసుకొచ్చింది. మరో నాలుగైదు విధానాలను తీసుకురాబోతున్నాం... మా విధానాలు చాలా డైనమిక్‌గా ఉంటాయి. అవి సంస్థలు దృష్టి కేంద్రీకరించిన అంశాలపై సరళమైన విధానాన్ని అందిస్తాయి" అని యువరాజ్ పేర్కొన్నారు.

### కలలు సాకారమయ్యే వరకు విశ్రమించని లోకేష్

మంత్రి లోకేష్ కేవలం కలలు కనడంతోనే సంతృప్తి చెందరు, అమలు కోసం నిరంతరం వెంటాడతారు. "ఈరోజు నేను ఆంధ్రప్రదేశ్‌కు డోలో 650 లాంటివాడిని. ఎవరికైనా తలనొప్పి వస్తే, లోకేష్ అనే ఒక మ్యాడ్ మ్యాన్ ఉన్నాడు, ఆయన వద్ద సర్వరోగ నివారిణి ఔషధం ఉందని అందరికీ తెలుసు. కానీ ఫైనల్‌గా సంస్థాగత సామర్థ్యం, అమలు నైపుణ్యాన్ని నిర్మించాలి. మేము సరిగ్గా ఇప్పుడు అదే చేస్తున్నాము" అని మంత్రి లోకేష్ అన్నారు. నిజానికి, వ్యాపారం చేయడాన్ని వేగవంతం చేయడానికి ఆయన వ్యవస్థలను, సంస్థలను యాక్టివేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థిరమైన పురోగతికి సంస్థాగత అభివృద్ధి, ఉద్యోగాల కల్పన ఆయన తదుపరి ప్రధాన లక్ష్యాలు. "నేను పూర్తిగా లోపరహితంగా ఉన్నానా అంటే లేదు, మేము సగం దారిలో ఉన్నామని నమ్ముతున్నాను" అని ఆయన చెప్పారు. రాబోయే ఆరు నెలల్లో వ్యవస్థలు, సంస్థలు తన జోక్యం లేకుండానే కార్యక లాపాలు నిర్వహించగలిగేంత బలంగా తయారవుతా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పద్ధతులు నేర్చుకోవడానికి మంత్రులు, ఉపాధ్యాయులను సింగపూర్ పంపుతోంది. ఇక రాష్ట్రంలో 2 మిలియన్ ఉద్యోగాలను సృష్టించే బాధ్యత గల మంత్రుల బృందానికి లోకేష్ నాయకత్వం వహిస్తున్నారు. లోకేష్‌ను ఇతరుల నుండి వేరుగా చూపేది ఏమిటంటే, ఫలితాలను అందించడానికి ఆయన ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌లా ఆలోచించగలరు. కుటుంబ డెయిరీ వ్యాపారాన్ని నిర్వహించిన రోజుల నుంచి ఆయనకు ఆ అనుభవం వచ్చింది.

### వ్యవస్థాపక ఉత్సాహం

లోకేష్ రాజకీయాల్లోకి రావడానికి చాలా కాలం ముందు, భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కుటుంబ వ్యాపార సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌ను నడపడంలో ఎక్కువ సమయం గడిపారు. 2008లో స్టాన్‌ఫోర్డ్ నుండి నేరుగా వచ్చి ఆ కంపెనీలో చేరారు. "నా వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో హెరిటేజ్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది" అని ఆయన చెప్పారు. ఆయన ఉద్యోగంలో చేరిన మొదటి నెలలోనే కంపెనీ రూ.6 కోట్లు నష్టపోయింది. ఇది ఆయనకు అగ్నిపరీక్షలా మారింది. తర్వాత మూడు సంవత్సరాల్లో, వర్కింగ్ క్యాపిటల్‌తో సహా అప్పును దాదాపు రూ.260 కోట్ల

> **మంత్రి లోకేష్ కేవలం కలలు కనడంతోనే సంతృప్తి చెందరు, అమలు కోసం నిరంతరం వెంటాడతారు. "ఈరోజు నేను ఆంధ్రప్రదేశ్‌కు డోలో 650 లాంటివాడిని. ఎవరికైనా తలనొప్పి వస్తే, లోకేష్ అనే ఒక మ్యాడ్ మ్యాన్ ఉన్నాడు, ఆయన వద్ద సర్వరోగ నివారిణి ఔషధం ఉందని అందరికీ తెలుసు. కానీ ఫైనల్ గా, సంస్థాగత సామర్థ్యం, అమలు నైపుణ్యాన్ని నిర్మించాలి. మేము సరిగ్గా ఇప్పుడు అదే చేస్తున్నాము" అని మంత్రి లోకేష్ అన్నారు. నిజానికి, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ని వేగవంతం చేయడానికి ఆయన వ్యవస్థలు, సంస్థలను యాక్టివేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.**

నుండి రూ.100 కోట్లకు తగ్గించడం ద్వారా కంపెనీని లాభాల బాటలో నడిపించారు. ఇందు కోసం కఠినమైన చర్చలు జరపాల్సి వచ్చింది. 12 నెలల ఏకీకరణ విరామం, కొంతమందిని ఒప్పించి వీడ్కోలు పలకడం... 25 ఏళ్ల వయసులో బోర్డుతో చర్చలు జరపడం వంటి అంశాలు ఆయనకు ఎంతో అనుభవాన్ని ఇచ్చాయి. మేము వీలైనంత సామర స్యంగా ఆ ప్రక్రియ పూర్తిచేశాం. అది నా వ్యక్తిత్వాన్ని మెరుగుపర్చింది. కష్టమైన పరిస్థితుల్లో టర్న్‌అరౌండ్‌లను ఎలా చేయాలో అర్థం చేసుకోవడానికి సహాయపడింది. దీనికి ఒక ప్రక్రియ ఉంది, దాన్ని సరిగ్గా అమలు చేసే విధానం ఉంది" అని లోకేష్ వివరించారు. 1995 నుండి లిస్టెడ్ అయిన ఈ కంపెనీలో ప్రస్తుతం కుటుంబం 53% వాటాను కలిగి ఉంది. పూర్తి పబ్లిక్-మార్కెట్ గవర్నెన్స్, పారదర్శక ప్రమాణాలతో నడుస్తోంది. ఈ వారసత్వం తనలో పొదుపు, జవాబుదారీతనాన్ని నింపిందని, దానిని ప్రస్తుత పాత్రలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని అన్నారు.

### వ్యాపారంలో చంద్రబాబుకూ తప్పని ఎదురుదెబ్బలు

డెయిరీ వ్యాపారం చాలా తక్కువ లాభాలు వచ్చే వ్యాపారం. అందులో ప్రతి రూపాయికి విలువ ఉంటుంది. పరిపాలనలో కూడా అదే పొదుపు ధోరణిని తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. హెరిటేజ్ విజయం సాధించడానికి ముందు మా నాన్న చంద్రబాబునాయుడు కూడా ఒక సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్. ఆతిథ్యం, కార్బైడ్, పెద్ద ఎత్తున మామిడి తోటల పెంపకం ప్రాజెక్టులు పెట్టి విఫలమయ్యారు. అయితే ఆ ఎదురుదెబ్బలు ఏవీ ఆయనను ఆపలేదు. ఇవన్నీ ఆయన రాజకీయాల్లో ఉన్నప్పుడే జరిగాయి. అదే ఆయన స్ఫూర్తివంతమైన ప్రయాణం. కుటుంబ ఆదాయం కోసం ఎప్పుడూ రాజకీయాలపై ఆధారపడకూడదని ఆయన ఎప్పుడూ చెప్పేవారు" అని లోకేష్ అన్నారు. వాస్తవానికి ప్రస్తుత మా కుటుంబ నివాసం అద్దె ప్రైవేట్ ఇల్లు. సీఎం అధికారిక కారుతో సహా కుటుంబానికి చెందిన వాహనాలు ఏవీ ప్రభుత్వం ఇచ్చినవి కావు. ప్రైవేట్‌గా మేం కొనుగోలు చేసినవే. స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ అయిన నా భార్య బ్రహ్మణి ఇప్పుడు హెరిటేజ్‌లో రోజువారీ కార్యకలాపాలను చూసుకుంటున్నారు. ఆమె గురించి చెప్పాలంటే, హెరిటేజ్ బ్రాండ్‌తోనే ఆమె మరింత గుర్తింపు పొందింది. ఆమె నాకంటే ఎక్కువగా ఆ బ్రాండ్‌తోనే జీవిస్తుంది" అని లోకేష్ చిరునవ్వుతో అన్నారు.

### ఇప్పుడు నేను సరైన బాధ్యతల్లోనే ఉన్నా!

చివరికి ముఖ్యమంత్రి అవుతారా అనే ప్రశ్నకు లోకేష్ డిప్లొమేటిక్‌గా స్పందించారు. "అభివృద్ధి చెందిన దేశాలను చూడండి. ఎప్పుడూ ఒక నాయకుడు ట్రాన్స్‌ఫర్మేషన్‌లో కీలక పాత్ర పోషిస్తాడు. అది దక్షిణ కొరియాలో పార్క్ చుంగ్ హీ అయినా, మలేషియాలో మహతీర్ మహమ్మద్ అయినా, సింగపూర్‌లో లీ క్వాన్ యూ వంటివారు. భారతదేశంలో పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో ఉన్న కాలాన్ని ఉదాహరణగా తీసుకోండి. వీరికి ఎప్పుడూ పూర్తి క్రెడిట్ దక్కలేదు. "ఇప్పుడు మోడీజీ నాయకత్వంలో జాతీయ స్థాయిలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ, నా తండ్రి, సీఎం చంద్రబాబునాయుడు వారి విధానాలను ముందుకు తీసుకెళ్లే నా సామర్థ్యాన్ని గుర్తించారు. నేను ఇప్పుడు సరైన నాయకత్వ బాధ్యతలతో సరైన చోటే ఉన్నాను...నేను అదృష్టవంతుడిని" అని లోకేష్ చెప్పారు.


### విజనరీ రిఫార్మర్‌గా యువ నేత లోకేష్

ఎంత శక్తివంతంగా కనిపించినా... రాజకీయంగా వినయం, నేర్పు, అనుభవాన్ని ఆయన గడించారు. టీడీపీ గత టర్మ్‌లో ఎన్నికల్లో పోటీ చేయకుండా మంత్రి పదవి పొందినందుకు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు లోకేష్ వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. 2019 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిలో 5,337 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నిక లోకేష్‌కు, ఆయన తండ్రికి కూడా పెద్ద ఎదురుదెబ్బ. ఆ ఎన్నికల్లో టీడీపీ 175 సీట్లలో కేవలం 23 సీట్లు మాత్రమే గెలిచి అత్యంత ఘోర పరాజయం చవిచూసింది. కానీ ఆ తర్వాత వచ్చిన మార్పు నిజంగా స్ఫూర్తిదాయకం. పార్టీ పోటీ చేసిన 144 సీట్లలో 135 స్థానాల్లో విజయఢంకా మోగించింది. 2024 ఎన్నికలకు ముందు లోకేష్ మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా యువగళం పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు... ఆ కృషి ఫలించింది. 39 సంవత్సరాలుగా టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గంలో 91వేల పైచిలుకు భారీ మెజారిటీతో గెలిచారు. యువగళం పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలను లోకేష్ ఒక హార్డ్-బౌండ్ పుస్తకంగా రాయించి, ముఖ్యులందరికీ జ్ఞాపికగా ఇస్తున్నారు. "ఒకరోజు ప్రజలు ఆంధ్రలో మార్పు తెచ్చిన లోకేష్ అనే వ్యక్తి ఉన్నాడు అని చెప్పాలని నేను ఆశిస్తున్నాను. ఆ గుర్తింపు తెచ్చుకునే ఏకైక మార్గం ప్రతి స్థాయిలో యువతకు ఉద్యోగాలు సృష్టించడం. మంత్రిగా ఉండటం అనేది అందుకు ఒక సాధనం మాత్రమే. "అధికారంలో లేనప్పుడు కూడా మేము పని ఆపలేదు, ఎల్లప్పుడూ అదే మా విధానం" అని లోకేష్ అన్నారు. ఈ ఫిలాసఫీ, వారసత్వం, వ్యవస్థాపక ఉత్సాహం (Entrepreneurial zeal) లోకేష్‌ను ఒక విజనరీ రిఫార్మర్‌గా మారుస్తుందనడంలో మాకు ఎలాంటి సందేహం లేదు.

## నేడు శాంతిభద్రతలపై

# ఉన్నతస్థాయి సమీక్ష

- డీజీపీ నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు హాజరు
- పోలీసుస్టేషన్ల పనితీరు, కేసులపై లోతైన విశ్లేషణ
- క్షేత్రస్థాయి నివేదికలతో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం 03:30 గంటలకు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వ హించనున్నారు. ఎన్నడూ లేని విధంగా పోలీసు వ్యవస్థలోని అన్ని శ్రేణుల అధికారులను ఈ సమీక్షలో భాగస్వామ్యులను చేస్తున్నా రు. డీజీపీ మొదలుకుని క్షేత్రస్థాయిలో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు మొత్తంగా 1,300 మంది అధికారులు ఈ సమా వేశానికి హాజరుకానున్నారు. శాంతిభద్రతలు, మహిళలు, చిన్నా రులపై నేరాల కట్టడి, సైబర్ క్రైమ్, సోషల్‌మీడియా సైకోలు, బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వంటి అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. పోలీసుస్టేషన్ల పనితీరుపై లోతైన విశ్లేషణ చేయనున్నారు. వివిధ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు, శాంతిభద్రతల నిర్వహణ వంటి అంశాలపై తన వద్ద ఉన్న రిపోర్టులను నేరుగా అధికారుల ముందే బయటపెట్టనున్నా రు. రాష్ట్రంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఉక్కుపాదం మోపాలని, మహిళలు, బలహీనవర్గాల రక్షణకు ప్రథమ ప్రాధా న్యం ఇవ్వాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశానికి పోలీసు ఉన్నతాధికారులు సచివాలయంలో ప్రత్య క్షంగా హాజరుకానుండగా జిల్లాల్లోని మిగిలిన అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనబోతున్నారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు



అమరావతి(చైతన్యరథం): అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖల య్యాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వ్యాజ్యాలను కొట్టివేసింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు నిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తోపాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఆక్వా రైతులకు శుభవార్త



- రూ.1.50లకే యూనిట్ విద్యుత్
- రాయితీని విస్తరిస్తూ కీలక నిర్ణయం
- జోన్ల విధానం, నిబంధనలు తొలగింపు
- 6,500 ఆక్వా ఫారాలకు ప్రయోజనం
- గత జూన్ 1 నుంచే అమలుకు ఉత్తర్వులు
- పాలకొల్లులో ఆక్వా రైతుల కృతజ్ఞత సభ
- జీవో విడుదల చేసిన మంత్రులు



అమరావతి(చైతన్యరథం): ఆక్వా రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసా గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై మంగళవారం ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నెంబర్- 57 జారీ చేసింది. గత జూన్ 1 నుంచే ఈ రాయితీ అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ. 1.50లకే యూనిట్ రాయితీని ప్రభుత్వం కల్పించనుంది. ఏపీఎస్ఏడీఏ, సీఏఏ చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ. 1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. ఆక్వా జోన్, నాన్ అక్వాజోన్ అనే తేడా లేకుండా రాయితీని అమలు చేయనుంది. భవిష్యత్తులో ఏపీఎస్ ఏడీఏ(ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ), సీఏఏ రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026 జూన్ 1వ తేదీ నుంచి రూ. 1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది.

ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కు కునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ డిస్కామ్‌లకు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. పాలకొల్లులో మంగళవారం అక్వా రైతుల కృతజ్ఞత సభలో మంత్రులు నిమ్మల రామా నాయు డు, కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ రాయితీకి సంబంధించి జీవో పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రగతి బాట...

# మారుమూల పల్లెలకు దారులు

- మరో 158 ఆవాసాలకు తొలిసారి రహదారి సౌకర్యం
- అమలులోకి డిప్యూటీ సీఎం పవన్ ప్రణాళికలు
- ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.422.10 కోట్ల నిధులు మంజూరు
- 347 కి.మీ పొడుగున, 146 రోడ్లు, 19 వంతెనల నిర్మాణం
- నిర్మాణంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పవన్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని చిట్టచివరి గ్రామానికి సైతం అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంకల్పం. ఆ దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే అడవితల్లి బాట పేరిట అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఎన్నో గిరిశిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లో సైతం జనజీవనానికి దూరంగా విసిరేసినట్టుండే మారుమూల పల్లెలు, ఆవాసాలకు, కుగ్రామాలకు రోడ్లను పరిచయం చేసేందుకు పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రణాళికలు కార్యరూపం దాల్చనున్నాయి. మరో 158 మారుమూల గ్రామాలకు అనుసంధాన రహదారులు నిర్మించేందుకు పరిపాలన అనుమతుల ప్రక్రియ పూర్తయ్యింది. 347 కిలోమీటర్ల పొడవున, 146 రోడ్లు, 19 వంతెనల నిర్మాణం చేపట్టనున్నారు. ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, కడప, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో పూర్తి రహదారి సౌకర్యం లేని ఆవాసాలను గుర్తించి, అంచనాలు రూపొందించారు. ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రూ. 422.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఐదేళ్లపాటు ఈ రోడ్ల నిర్వహణ నిమిత్తం మరో రూ. 24.47 కోట్లు విడుదలయ్యాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈ రోడ్ల నిర్మాణం చేపట్టనుంది.

### అధికారులకు డిప్యూటీ సీఎం దిశానిర్దేశం

"ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సహకారంతో 158 ఆవాసాలకు తొలిసారి రోడ్డు సౌకర్యం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. మారుమూల గ్రామాలకు నిర్మించే రోడ్ల నాణ్యత విషయంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి. మనం వేసే రోడ్లు పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడాలి. రహదారి సౌకర్యం లేని గ్రామాలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించే లక్ష్యంతో నిర్మిస్తున్న రోడ్లు, వంతెనల నిర్మాణంతో ఆయా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఏర్పడి, ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, మార్కెటింగ్ వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయ"ని డిప్యూటీ



సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# అమరావతికి రాజమార్గం

- మరో చారిత్రక ఘట్టం ఆవిష్కరణ
- సీడ్ యాక్సెస్ రోడ్డు, స్టీల్ బ్రిడ్జిలు, ప్రజాప్రతినిధుల భవనాలు సిద్ధం
- నేడు కాన్వాయ్‌తో ట్రయల్ రన్
- రేపు సీఎం చేతులమీదుగా ప్రారంభం

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణ ప్రక్రియలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి ముహూర్తం ఖరారైంది. రాజధాని నగరానికి రాజమార్గంగా చెప్పుకుంటున్న సీడ్ యాక్సిస్ రోడ్డులోని అత్యంత కీలకమైన రెండో భాగం ఆగస్టు 13 నుంచి ప్రజలకు అందుబాటులోకి రాబోతోంది. ప్రతిష్టాత్మక సీడ్ యాక్సె స్ రోడ్డును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజు స్టీల్ బ్రిడ్జిలు, ప్రజాప్రతినిధుల కోసంనిర్మించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీటవర్లను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవానికి ఒకరోజు ముందు అంటే ఆగస్టు 12న బుధవారం ముఖ్యమంత్రి కాన్వాయ్‌తో ఈ రహదారిపై అధికారికంగా ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం వీటికి తుది మెరుగులు దిద్దుతున్నారు. తొలుత విజయవాడ - మంగళగిరి రహదారిని సీడ్‌యాక్సెస్ రోడ్డుతో అనుసంధానించేందుకు బకింగ్‌హాం కెనాల్, గుంటూరు ఛానల్లపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను ముఖ్యమంత్రి మొదట ప్రారంభిస్తారు. అక్కడి నుంచి సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల టవర్ల వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన 6 ఎమ్మెల్యే టవర్లు, 3 ఎమ్మెల్సీ టవర్లలో మొత్తం 207 అత్యాధునిక ప్లాట్లు సిద్ధం చేశారు. వాటి తాళాలను సీఆర్‌డీ ఏ అధికారులు సీఎంకు అందజేస్తారు. ఈ నెల 17నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాల సమయంలో ప్రజాప్రతినిధులకు ఈప్లాట్లను కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



ఎక్కడ నుంచి యాక్సెస్ రోడ్డు ప్రారంభమవుతుంది

సీడ్ యాక్సెస్ రోడ్డు పరిధి మొత్తం 21.77 కిలోమీటర్లు. ఫేజ్-1 పొడవు 14.35 కిలోమీటర్లు. ఇది దొండపాడు నుంచి వెంకటపాలెం(మంతెన ఆశ్రమం) వరకు ఉంటుంది. ఇది ఇప్పటికే పూర్తి అయ్యి రాకపోకలు సాగుతున్నాయి. ఇక రెండో దశ 3.92 కిలోమీటర్ల పొడవు ఉన్న ఫేజ్-2 పనుల్లోని వెంకటపాలెం నుంచి ఉండవల్లి వరకు జరిగిన నిర్మాణం.ఈ భాగమే ఆగస్టు 13న ప్రారంభమవుతుంది. మొదటి, రెండు దశలు కలిపి రాజధానిలోని దొండపాడు నుంచి విజయవాడ-మంగళగిరి రోడ్డు వరకు రెండు దశల్లో 18.270 కిలోమీటర్ల మేర 9 వరుసల రహదారిగా సీడ్ యాక్సెస్‌రోడ్డు పనులు పూర్తిఅయ్యాయి.రాజధానిలో ఉత్తరంనుంచి దక్షిణానికి నిర్మిస్తున్న 17ఎన్ సిరీస్ లోని ప్రతి రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డుతో అనుసంధానిస్తారు. మూడో దశలో 3.50కిలో మీటర్ల పొడవు ఉన్న ఫేజ్-3 ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది. ఇంకా నిర్మాణం జరగాల్సిన ఈ రహదారిని ఎన్‌హెచ్ 16జాతీయ రహదారి మణిపాల్ ఆసుపత్రి వరకు విస్తరించనున్నారు. అత్యాధునిక మౌలికవసతులతో రూపు దిద్దుకున్న ఈ ప్రాజెక్టులు ప్రజలకు వేగవంతమైన పరిపాలనను చేరవేసేందుకు దోహదపడతాయి. ఈ మేరకు ట్రయల్ రన్‌కు తుదిమెరుగులు చేస్తున్నారు. బకింగ్ హామ్ కెనాల్ వద్ద బ్యూటిఫికేషన్ పనులు, గుంటూరు ఛానెల్, కొండవీటి వాగులపై జరుగుతున్న పనులు తుది దశకు చేరాయి. పనులు పూర్తి చేసి సభకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డు విశేషాలు

అమరావతి రాజధాని నగరంలో 'ఈ3 రోడ్డు'గా పిలిచే ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు ఎంతో కీలకమైన ప్రాజెక్టు. ఇది రాజధాని నగరం లోని ఉత్తరం నుంచి దక్షిణానికి ఉండే 17 ప్రధాన 'ఎన్' సిరీస్ రోడ్లను ఒకదానితో ఒకటి అనుసంధానించే మార్గం. మొత్తం 21.77కిలోమీటర్ల పొడవునా ఈ రహదారి విస్తరించి ఉంది. దొండపాడు గ్రామం వద్ద ప్రారంభమయ్యే ఈ రహదారి రాయ పూడి, వేంకటపాలెం, పెనుమాక, ఉండవల్లి, తాడేపల్లి మీదుగా సాగుతూ మణిపాల్ హాస్పిటల్స్ వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్ - 16)లో కలుస్తుంది. ఈ రోడ్డుకు సంబంధించి రైట్ ఆఫ్ వే 60మీటర్లుగా నిర్ణయించారు. ప్రస్తుతం 11 మీటర్ల వెడల్పుతో కూడిన క్యారేజ్ వేస్, సర్వీస్ రోడ్లు, సెంట్రల్ బీఆర్‌టీఎస్ కారిడార్‌తో నిర్మించారు.

## మూడు దశల్లో నిర్మాణం

60 మీటర్ల వెడల్పుతో నిర్మితమవుతున్న ఈ రహదారిని మూడు దశల్లో అభివృద్ధి చేశారు. ఫేజ్-1 పొడవు 14.35కిలోమీటర్లు. ఇది దొండపాడు నుంచి వెంకటపాలెం (మంతెన ఆశ్రమం) వరకు ఉంటుంది. ఇది ఇప్పటికే పూర్తి అయ్యి రాకపోకలు సాగుతున్నాయి. రెండోది 3.92 కిలోమీటర్ల పొడవు ఉన్న ఫేజ్-2 వెంకటపాలెం నుంచి ఉండవల్లివరకు సాగుతుంది. ఈ భాగమే ఆగస్టు 13న ప్రారంభమవుతుంది. భూసేకరణ సమస్యలు, కోర్టు వ్యాజ్యాలను అధిగమించి ప్రభుత్వం ఈ పనులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేసింది. 3.50 కిలోమీటర్ల పొడవు ఉన్న ఫేజ్-3 ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు నిర్మిస్తున్నారు. ఇందులో ఒక భారీ ఎలివేటెడ్ కారిడార్ 320 మీటర్ల ఐకానిక్ కేబుల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రతిపాదించారు.

## అత్యాధునిక మౌలికవసతులు

ఈ రహదారి నిర్మాణం ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపు దిద్దుకుంది. ఫేజ్-1, ఫేజ్-2లలో ఇరువైపులా 11 మీటర్ల క్యారే జ్‌వేతో 9 లైన్ల రహదారిని సిద్ధం చేశారు. మధ్యలో ప్రత్యేక బీఆర్‌టీఎస్ కారిడార్, ఇరువైపులా 11 మీటర్ల విస్తీర్ణంతో సర్వీసు రోడ్లు ఉంటాయి. దొండపాడు నుంచి ఉండవల్లి ఇస్కాన్ టెంపుల్ కరకట్ట రోడ్డు వరకు ప్రజల రాకపోకల కోసం బీఆర్‌టీఎస్ మార్గాన్ని ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ, భూగ ర్భంలో మంచినీటి సరఫరా పైప్‌లైన్లు, గ్యాస్ నెట్‌వర్క్, విద్యుత్ లైన్లు, సీవరేజ్ వ్యవస్థ, ఐసీటీ కేబుళ్లను అమర్చారు. ప్రత్యేక సైకిల్ ట్రాక్‌లు, కాలినడక బాటలు, గ్రీనరీ బెల్ట్‌లను సైతం ఏర్పాటు చేశారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డుకు ఎందుకు ఇంత ప్రాధాన్యం?

విజయవాడ నుంచి అమరావతి సచివాలయానికి హైకోర్టుకు వెళ్లే వేల మంది ఇరుకైన కరకట్ట రహదారిపై ఆధారపడే వారు. ఈ సీడ్ యాక్సిస్ రోడ్డు అందుబాటులోకి రావడంతో విజయవాడ నుంచి అమరావతికి వెళ్లేందుకు సమయం ఆదా అవుతుంది. దాదాపు అరగంట కలిసి వస్తుంది. విశాలమైన రహదారి కావడంతో ప్రమాదాల భయం లేదు. ఈ కారిడార్ వెంబడి ఉన్న ఉండవల్లి, పెనుమాక, మందడం ప్రాంతాల్లో భూముల రేట్లు పెరగనున్నాయి. ఐటీ కంపెనీలు, మాల్స్ రానున్నాయి. సందర్శకుల తాకిడితో రద్దీ పెరగనుంది.

## ప్రత్యేక ఆకర్షణగా స్టీల్ బ్రిడ్జిలు

ఈ రహదారిలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నవి ఉండవల్లి వద్ద నిర్మించిన భారీ స్టీల్ బ్రిడ్జిలు. వీటిని కూడా ఈ నెల 13న సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. 110 మీటర్ల పొడవుతో బకింగ్‌హామ్ కెనాల్‌పై ఒక స్టీల్ బ్రిడ్జి నిర్మించారు. రాజధానికి వరద ముప్పు లేకుండా చేసే కొండవీటి వాగుపై 280 మీటర్ల పొడవుతో మరో అధునాతన స్టీల్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు.

ఈ ప్రాంతాన్ని కేవలం ఒక రహదారిగానే కాకుండా ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణానది, కొండ వీటి వాగు అందాలను చూసేందుకు ఇక్కడ ప్రత్యేక వ్యూ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. పర్యావరణ హితంగా ఉండేందుకు సైక్లింగ్ ట్రాక్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, సుందరమైన ల్యాండ్ స్కేప్ గార్డెన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇక ఫేజ్-3 త్వరలోనే ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్‌గా మారి నేరుగా జాతీయ రహదారి-16కి అనుసంధాన మవుతుంది. ఈ ముఖ్యమైన సీడ్ యాక్సెస్ రహదారి, స్టీల్ బ్రిడ్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐఎస్ టవర్లు ప్రారంభం కానుండటంతో రాజధాని అమరావతికి మరింత కొత్త శోభ చేకూరనుంది.





## కాగితాల నుంచి కార్యరూపం దిశగా..

# విక్టరీ నగరాల మెట్రో కల

**వడివడిగా విశాఖ, విజయవాడ మెట్రో అడుగులు - రూ.21,616 కోట్ల మెట్రో మాస్టర్‌ప్లాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

విశాఖపట్నం, విజయవాడ వాసుల చిరకాల స్వప్నం మెట్రో రైలు. దశాబ్దాలుగా ఈ కల కేవలం చర్చలకు, కాగితపు లెక్కలకే పరిమితమైంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మొదటిసారిగా ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు ఏర్పాటు చేయాలంటూ నాటి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన వెళ్లింది. అప్పట్లో మెట్రో ఫీజిబిలిటీ కోసం కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) కింద కేంద్రం నిధులు సైతం మంజూరు చేసింది. కానీ 2019లో అధికార మార్పిడి జరిగి వైసీపీ ప్రభుత్వం వచ్చాక, రాష్ట్రంలో చంద్రబాబు ప్రారంభించిన అమరావతి వంటి పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల మాదిరిగానే మెట్రో రైలు కల కూడా మూలనపడింది. ఐదేళ్లపాటు ఎలాంటి కదలిక లేకపోవడంతో, మొబిలిటీ ప్లాన్ గడువు కూడా దాటిపోయింది. ఈ స్తబ్దతను చూడలేక అప్పటి మెట్రో రైల్ కార్పొరేషన్ బాధ్యతల్లో ఉన్న అధికారి రామకృష్ణారెడ్డి సైతం ఆ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే 2024లో ఎన్నికల ఫలితాల అనంతరం చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే, ఆగిపోయిన అభివృద్ధి ప్రాజెక్టులన్నింటినీ పునరుద్ధరించే క్రమంలో మెట్రో రైలుపై ప్రత్యేక దృష్టి సారించారు. రామకృష్ణారెడ్డిని తిరిగి వెనక్కి తీసుకొచ్చి, మెట్రో ప్రాజెక్టును సాకారం చేసే బాధ్యతను మళ్లీ ఆయనకే అప్పగించారు. ఇప్పుడు, సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆ కల కార్యరూపం దాల్చే దిశగా నిర్ణయాత్మక అడుగు పడింది. రెండు నగరాల్లో కలిపి తొలిదశలో 84.63 కిలోమీటర్ల మేర, రూ.21,616 కోట్ల వ్యయంతో మెట్రో నెట్‌వర్క్ ఏర్పాటుకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆర్థిక మదింపు కోసం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రాష్ట్ర ప్రజలందరికీ శుభవార్త.

ఈ ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న వ్యక్తిగత చొరవ, కూటమి ప్రభుత్వం అనుసరించిన నిరంతర కృషి సుస్పష్టం. అధికారంలోకి వచ్చిన వెంటనే మెట్రో డీపీఆర్‌లను తిరిగి రూపొందించి కేంద్రానికి పంపడం మొదలు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రులతో సమావేశమై ప్రాజెక్టుకు ఊపు తీసుకురావడం వరకూ ప్రభుత్వం అనేక కీలక చర్యలు తీసుకుంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యి, ఈ చర్చలు ఫలప్రదంగా జరిగాయని స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఆ తర్వాత కూడా రాష్ట్ర మంత్రి నారాయణ ఖట్టర్‌ను కలిసి, మెట్రో అనుమతులను వేగవంతం చేయాలని కోరడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఎంతటి ప్రాధాన్యత కనబరుస్తోందో అర్థమవుతుంది. మూలధన వ్యయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి పదేపదే ఆదేశించడం వెనుక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలన్న ఆయన దృఢ సంకల్పమే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే జాయింట్ వెంచర్ మోడల్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, కేంద్ర ప్రభుత్వం 20 శాతం నిధులు సమకూర్చనుండగా, మిగిలిన 60 శాతం విదేశీ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణంగా సమీకరించే ప్రణాళిక రూపొందింది. పనుల్లో జాప్యం జరగకుండా ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం మేర టెండరింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైల్ కార్పొరేషన్‌కు ఇప్పటికే అనుమతులు మంజూరు చేయడం ద్వారా ఆచరణాత్మక కృషి మొదలైంది. నగరాల వారీగా చూస్తే, విశాఖపట్నంలో తొలిదశ మెట్రో 46.23 కిలోమీటర్ల మేర, రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో సాగనుండగా, స్టీల్‌ప్లాంట్-కొమ్మాది, గురుద్వారా-పాత పోస్టాఫీసు, తాటిచెట్లపాలెం-చినవాల్తేరు కారిడార్లతో పాటు ఎన్‌ఏడీ,మద్దిలపాలెం, హనుమంతువాకవంటి ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌ఉద్యోగులకు, నిత్యం ప్రయాణించే వేలాదిమందికి నిజమైన లైఫ్‌లైన్‌గా మారనుంది. విజయవాడలో తొలిదశ మెట్రో 38.40 కిలోమీటర్ల మేర, రూ.10,118 కోట్ల వ్యయంతో పండిట్ నెహ్రూ బస్టాండ్-గన్నవరం, పండిట్ నెహ్రూ బస్టాండ్-పెనమలూరు మధ్య నిర్మించనున్నారు. గన్నవరం కారిడార్ ద్వారా విమానాశ్రయం నుంచి నగరంలోని ప్రధాన నివాస, వాణిజ్య ప్రాంతాల మధ్య ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ప్రస్తుతం బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, గన్నవరం, పెనమలూరు ప్రాంతాల్లో సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సర్వే వేగంగా సాగుతోంది. కోచ్ డిపోలు, స్టేషన్ల కోసం మొత్తం 80 ఎకరాల భూమి అవసరమని అంచనా వేయగా, సర్వే పూర్తయిన వెంటనే భూసేకరణకు జిల్లా యంత్రాంగం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రైట్స్ సంస్థ సాంకేతిక అధ్యయనాలు పూర్తయిన వెంటనే మూడేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ రెండు మెట్రో ప్రాజెక్టులు కేవలం రవాణా సౌకర్యాలు మాత్రమే కావు. అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో, విశాఖ, విజయవాడ నగరాల భవిష్యత్ రూపురేఖలను మలుపు తిప్పే పరివర్తనాత్మక ముందడుగులు. మెట్రో రైళ్లు అందుబాటులోకి వస్తే రోడ్డు రవాణాపై ఒత్తిడి గణనీయంగా తగ్గడంతో పాటు, కారిడార్ల వెంబడి కొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు ఏర్పడి ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకుంటాయి. స్థిరాస్తి రంగానికి ఊతం లభించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం, పెట్టుబడులు మరింతగా ఆకర్షితం కావడంవంటి బహుముఖ ప్రయోజనాలు ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి సమకూరనున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక, ఐటీ, పర్యాటక కేంద్రంగా ఎదుగుతున్న విశాఖపట్నానికి, వాణిజ్య-పరిపాలనా రాజధానిగా విస్తరిస్తున్న విజయవాడకు ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అత్యవసరమైన ఊతం. దశాబ్దాల నిరీక్షణ తర్వాత, రాజకీయ అస్థిరత కారణంగా మధ్యలో ఆగిపోయిన ఈ కల మళ్లీ ఊపందుకోవడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యక్తిగత చొరవ, నిరంతర పర్యవేక్షణ కీలక పాత్ర పోషించాయి. ఇకపై కేంద్రం నుంచి తుది ఆర్థిక మదింపు వేగంగా పూర్తి కావడం, భూసేకరణ ప్రక్రియ ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగాసాగడం,నిర్దేశించిన కాలపరిమితిలో నిర్మాణ పనులు పూర్తికావడం అత్యంత కీలకం. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో, స్థానిక ప్రజల సహకారంతో ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తే, రానున్న కొద్ది సంవత్సరాల్లోనే విశాఖ, విజయవాడ నగరాలు దేశంలోనే ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ కలిగిన నగరాల జాబితాలో సగర్వంగా చేరతాయనడంలో సందేహం లేదు. నవ్యాంధ్ర నిర్మాణ యజ్ఞంలో ఈ జంట మెట్రో ప్రాజెక్టులు నిజంగా ఒక చారిత్రక అధ్యాయాన్ని లిఖించనున్నాయి.

**- మహాదేవ**

***మార్చి 6, 2025***
***దిల్లీ పర్యటన, కేంద్ర మంత్రి ఖట్టర్‌తో భేటీ***


దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సుమారు అరగంటపాటు సమావేశమైన సీఎం చంద్రబాబు.. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదంగా జరిగాయని తెలిపారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించామని, ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీకి సహకరిస్తున్నందుకు ఖట్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

***మూలధన వ్యయంపై సాధారణ ఆదేశాలు (జూన్ 2025)***

మెట్రోవంటి మూలధన వ్యయ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇది నిర్దిష్టంగా మెట్రోను ప్రస్తావించకపోయినా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వేగవంతానికి సంబంధించిన సీఎం విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

***ఫిబ్రవరి 10, 2026***
***దిల్లీ పర్యటన, పలువురు కేంద్ర మంత్రులతో భేటీ***

దిల్లీ పర్యటనలో భాగంగా సీఎం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనల్లో మెట్రో ప్రాజెక్టుల అనుమతుల అంశాన్ని చర్చించినట్టు సమాచారం.



# ఆక్వాకు కూటమి భరోసా

- విద్యుత్ సబ్సిడీ అమలు జీవో విడుదల చేసిన మంత్రులు
- ప్రతి రైతుకి లబ్ధి చేకూరేలా జోన్ల విధానం, నిబంధనలు ఎత్తివేత
- అసబద్ధ నిబంధనలతో ఆక్వారంగాన్ని నాశనం చేసిన జగన్
- పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలకు రైతుల కృతజ్ఞతలు
- పాలకొల్లులో ఆక్వా రైతుల భారీ బహిరంగ సభ.
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నిమ్మల, అచ్చన్నాయుడు, గొట్టిపాటి



పాలకొల్లు (చైతన్య రథం): సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వారంగాన్ని ఆదుకునేందుకు రూపాయిన్నరకే యూనిట్ కరెంటు ఇస్తూ, కూటమి ప్రభుత్వం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జీవో విడుదల చేసింది. ఆక్వా రైతుల ఆనంద, పరవశం మధ్య మంగళవారం ఉదయం పాలకొల్లులో బ్రాడీపేట బైపాస్ రోడ్డు రామచంద్ర గార్డెన్ వద్ద జరిగిన రాష్ట్ర ఆక్వా రైతుల కృతజ్ఞత బహిరంగ సభలో విద్యుత్, వ్యవసాయ, మత్స్య శాఖ, ఇరిగేషన్ మంత్రులు.. గొట్టిపాటి రవికుమార్, అచ్చన్నా యుడు, నిమ్మల రామానాయుడు, ఆక్వారంగంతో సంబంధమున్న ఎమ్మెల్యేలు, అనేకమంది ప్రముఖుల మధ్య సబ్సిడీ కరెంట్ జీవో విడుదల చేశారు. వేలాదిగా తరలివచ్చిన రైతులు హర్షామోదాలు వ్యక్తం చేశారు. సభకు రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. 2019-24 మధ్య జగన్ అరాచక పాలనలో ఆక్వా రంగం కుదేలైందని వక్తలు ఆవేదన చెందారు. పాదయాత్రలో రూపాయిన్నరకే కరెంటు ఇస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత మడమతిప్పి మాట మార్చాడని జగన్‌ను దుమ్మెత్తిపోశారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల రైతులకే పరిమితమంటూ ఆక్వా రైతులను విభజించి సబ్సిడీ కరెంటు అందించే రైతులను సగానికి సగం తగ్గించేసాడని విమర్శించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకున్నట్లు అయిందని ఎద్దేవా చేశారు. ఫ్రీ ట్రాన్స్ఫార్మర్ల విధానం ఎత్తివేసి ప్రైవేట్‌గా కొనుగోలు విధానం ప్రవేశపెట్టి లక్షల రూపాయల భారం ఆక్వా రైతులు మీద మోపాడని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటికంటే మించి గొడ్డలి పార్టీ తన ఐదేళ్ల పదవీకాలంలో ఆరుసార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. రైతులకు ఇంత అన్యాయం చేసిన జగన్ ఓదార్పులు, మద్దతులు, పరామర్శల పేరిట ఆక్వా రైతులను కలిసి మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఆక్వా రైతుల అష్ట కష్టాలు ఎన్నికల ముందే కళ్లారా చూసిన కూటమి పార్టీలు ప్రభుత్వం ఏర్పడ్డాక ఆక్వా రైతులను ఆదుకుంటామని, రూపాయిన్నరకే కరెంటు ఇస్తామని, జోన్ల విధానం రద్దు చేస్తామని, 10 ఎకరాలు విస్తీర్ణ పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చి.. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. సభాధ్యక్షుడు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రూపాయిన్నరకు కరెంటు ఇవ్వడంవల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1100 కోట్లు భారం పడుతుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా ఆక్వా రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ కలసి ఆక్వా రైతులకు అండగా నిలబడ్డారని చెప్పారు. ఈ జీవోవల్ల ఎకరాకు 50 వేల పైబడి ఆక్వా రైతులకు ఆదావుతుందని రామానాయుడు వివరించారు.

ముఖ్య అతిధి.. వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తుల వ్యయం ఈక్వెడార్‌లాంటి ప్రపంచ దేశాలతో పోల్చి చెప్పారు. అక్కడ కిలో ఉత్పత్తికి 190 రూపాయలు అయితే.. మన దగ్గర 270.. 280 వరకు అవుతుందన్నారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం విడుదల చేసిన జీవోతో కూటమి ప్రభుత్వం ఇంచుమించు అన్ని హామీలు నిలబెట్టుకున్నట్టు అయ్యిందన్నారు.

ఆక్వా యూనివర్సిటీకి రూ.27 కోట్లు మంజూరు చేసినట్టు అచ్చన్నాయుడు సభాముఖంగా వెల్లడించారు. ఆక్వారంగంతో పాటు జగన్ అన్ని రంగాలకు చేసిన అన్యాయాలను, అరాచకాలను మంత్రి అచ్చంనాయుడు ఎండగట్టారు. ఆక్వా రంగానికి సంబంధించి ఫీడ్ తయారీ పరిశ్రమలకు నిస్సిగ్గుగా కుల రంగు పూయడానికి ప్రయత్నించాడని విమర్శించారు. ఫీడ్ పరిశ్రమలు రాత్రికి రాత్రి పుట్టుకొచ్చినవి కావని.. వాళ్ళ నాన్న హయాంకంటే ముందునుంచి ఉన్నాయన్న సంగతి గుర్తు చేశారు. జగన్ ఈ రాష్ట్రానికి పట్టిన శని అని విమర్శించారు. గొడ్డలి పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రాకుండా వెయ్యి అడుగుల గొయ్యి తీసి పాతిపెట్టేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. 2019లో నెత్తి నోరు కొట్టుకున్న గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు ఒక దొంగ, దుర్మార్గుడు, గొడ్డలి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి రాష్ట్రానికి శనిలా మారాడన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా తిరగడంగాని, మాట్లాడ్డంగాని లేకుండా పోయిందన్నారు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు, వ్యతిరేక విధానాలు, కక్షలు, విధ్వంసాలతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసాడన్నారు. 2024లో ప్రజలు సరైన తీర్పునిచ్చారని, స్వేచ్ఛగా తిరిగే, మాట్లాడుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. గొడ్డల పార్టీతో జాగ్రత్తగా ఉండాలని, భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత సర్వనాశనమై బాగు చేయలేని పరిస్థితుల్లోకి వెళ్తుందని అచ్చెన్నాయుడు భయాందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఆక్వారంగమే ప్రధాన ఆదాయమని, అటువంటి రంగాన్ని దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా తీసుకెళు _న్నామని చెప్పారు.

విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రూపాయిన్నర కరెంటు జీవో విడుదల వెనుకున్న కష్టనష్టాలు తన ప్రసంగంలో వివరించారు. ప్రధాని మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అవిరళ కృషి కారణంగానే ఈరోజు ఆక్వా రైతులను ఆదుకోగలుగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయం, ఆక్వా తదితర అన్నిరంగాలకు కలిపి విద్యుత్ శాఖ రూ.15 వేల కోట్ల సబ్సిడీ ఇస్తోందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వా యూనివర్సిటీకి భవనం ఏర్పాటు చేసిన విషయాన్ని, కృషి విజ్ఞాన కేంద్రంలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్‌లు ఉన్న సంగతిని గుర్తుచేసి కొద్దిపాటి వ్యయంతో వాటిని ఉపయోగించుకో వచ్చునని చెప్పారు. భాజపా ముఖ్య నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రాజోలు ఎమ్మెల్యే తదితరులు మాట్లాడారు. వీరితోపాటు మత్స్య శాఖ ఉన్నతాధికారి నాయక్, కలెక్టర్ నాగరాణి కూడా ప్రసంగించారు. వక్తలంతా తమ ప్రసంగాల్లో ఆక్వా రైతులకు ఉద్దేశించిన జీవో విడుదలపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జీవో విడుదల సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రులు అచ్చెంనాయుడు, గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజులను మంత్రి రామానాయుడు సన్మానించారు. రామానాయుడుని వారు సత్కరించారు. ఆక్వా రైతుల సమస్యలపై మంత్రులకు ఆక్వా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు వినతిపత్రం అందజేశారు.

# ప్రతి జిల్లాలో 'నవోదయ'

**- విద్యాలయాలు ఏర్పాటు చేయాలంటూ కేంద్ర మానవ వనరుల మంత్రికి ఎంపీల వినతి**



ఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర మానవ వనరుల మంత్రి ప్రహ్లాద్ జోషికి రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. మంగళవారం ఢిల్లీలో ప్రహ్లాద్ జోషితో ఎంపీలు భేటీ అయ్యారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా అన్ని జిల్లాల్లో జేఎన్వీలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2027-28 విద్యా సంవత్సరం నుంచి దశలవారీగా ప్రవేశాలు, విద్యాబోధన ప్రారంభించేలా చూడాలని కోరారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ వల్ల నవోదయ విద్యాలయాలు లేని ప్రాంతాల్లో ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతోందని వివరించారు. నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కేంద్రానికి ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రతిపాదనలు పంపారని ఎంపీలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు మార్గం సుగమమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనగా వివరించారు. నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం ఉచితంగా భూమి, తాత్కాలిక భవనాలు, మౌలిక వసతులు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్ర విద్యాశాఖ, నవోదయ విద్యాలయ సమితి, ఏపీ ప్రభుత్వంతోపాటు ఎంపీలతో ఉమ్మడి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఉమ్మడి సమీక్ష నిర్వహిస్తే త్వరితగతిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాలల ఏర్పాటు చేయడం వల్ల 'ఎన్ఈపీ-2020', 'వికసిత్ భారత్-2047' లక్ష్యాలు సాకారమవుతాయని వివరించారు.

## రాయలసీమ అభివృద్ధి పరుగులు తీస్తుంటే..

# వైసీపీకి కళ్లు మండుతున్నాయి

- ఐదేళ్లు సీమను గాలికొదిలి.. ఇప్పుడు రైతుల పేరిట వైసీపీ డ్రామాలు
- సీమ రైతు కన్నీళ్లపై రాజకీయాలు వైసీపీకి అలవాటుగా మారింది
- సీమవాసులు వైసీపీ మాయమాటలను ఇక నమ్మరు..
- అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు చరమగీతం తప్పదు
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరిక



మంగళగిరి (చైతన్య రథం): రాయలసీమ రైతుల కన్నీళ్లపై రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటుగా మారింది. సీమవాసులు ఇక వైసీపీ మాయమాటలను నమ్మరు. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలకు చరమగీతం తప్పదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. రాయలసీమ ప్రాంత రైతాంగానికి అండగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం హయాంలో రాయలసీమలో నీటి ప్రాజెక్టులను పట్టించుకోవడం లేదని, ఈ ప్రాంతం మళ్లీ కరువుబారిన పడే ప్రమాదముందని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టుల సందర్శనల పేరిట వైసీపీ నాయకులు తీర్థయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. “వంద పీనుగులను తిన్న రాబందు పాప ప్రక్షాళనకు తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది వైసీపీ నేతల వ్యవహారం” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, పేదల సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి ఏవిధంగా నిర్వీర్యమయ్యాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అప్పట్లో ఏమీ పట్టించుకోని నాయకులు ఇప్పుడు కుంభకర్ణుడిలా నిద్రలేచి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ శరవేగంగా అభివృద్ధి చెందుతుండటాన్ని చూసి నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు ఇప్పుడు యాత్రలు చేయడం కాదని, వారు అధికారంలో ఉన్న ఐదేళ్లలో జరిగిన వైఫల్యాలకు బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

### అన్నమయ్య, పింఛా ప్రాజెక్టుల విషయంలో అప్పుడే ఎందుకు యాత్ర చేయలేదు?

అన్నమయ్య ప్రాజెక్టు ఎందుకు తెగిపోయిందో తెలుసుకుని, దానిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని అప్పుడే జగన్‌రెడ్డి తాడేపల్లి వరకు పాదయాత్ర చేసి ఉంటే ప్రజలు నమ్మేవారని భూమిరెడ్డి పేర్కొన్నారు. అదే సమయంలో రాజంపేట నియోజకవర్గంలోని పింఛా ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, ఆ ప్రాజెక్టును పునర్నిర్మించాలి, మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అప్పుడే పాదయాత్ర చేసి ఉంటే బాగుండేదన్నారు. రాయలసీమ ప్రజల కన్నీళ్లు తుడవడానికి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తుంటే.. వైసీపీ నేతలు మాత్రం యాగీ చేస్తున్నారని ఆరోపించారు. గోరకల్లు జలాశయంలో నీటి నిల్వను 2016లోనే ప్రారంభించామని, అయితే వైసీపీ ప్రభుత్వం జీఓ నంబర్ 365 ద్వారా ఆ పనులను ప్రీ-క్లోజర్ చేసిందని దుయ్యబట్టారు. గోరకల్లు జలాశయ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జగన్ ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని నిలదీశారు. ఇది రాయలసీమ రైతాంగానికి చేసిన ద్రోహం కాదా అని ప్రశ్నించారు. అలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిపోయినప్పుడు కనీసం ఒక్క రూపాయి కూడా మరమ్మతులకు కేటాయించలేదని, జీఎన్ఎస్ఎస్‌లో అంతర్భాగమైన గోరకల్లు రిజర్వాయర్ కుంగిపోయినా నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ రెండు కీలక ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఎందుకు కేటాయించలేదో జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తూ, బనగానపల్లి నుంచి తాడేపల్లి వరకు వైసీపీ నేతలు పాదయాత్ర చేసి ఉంటే రాయలసీమ ప్రజలు వారిని అభినందించేవారని భూమిరెడ్డి అన్నారు.

### 102 ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం జీఓ 365తో అడ్డుకట్ట వేసింది

రాయలసీమ సమగ్రాభివృద్ధికి, ఈ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా 102 ప్రాజెక్టులు మంజూరు చేసిందని భూమిరెడ్డి గుర్తుచేశారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్క కలం పోటుతో జీఓ నంబర్ 365 తీసుకొచ్చి.. ప్రాజెక్టులన్నింటినీ అడ్డుకున్నారని ఆరోపించారు. దశాబ్దాలుగా వైసీపీని, జగన్ కుటుంబాన్ని గెలిపించిన రాయలసీమ ప్రజలపై జగన్‌రెడ్డి ఎందుకు కక్ష కట్టారని ప్రశ్నించారు. రాయలసీమపై నిజంగా ప్రేమవుంటే ఈ నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ జగన్ వద్దకు వైసీపీ నాయకులు పాదయాత్ర చేయాలని సూచించారు.

### హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు కృష్ణా జలాలు

హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం పేరుతో వైసీపీ ప్రభుత్వం ఉత్తుత్తి పనులు, ఉత్తుత్తి నీళ్ల విడుదలతో కాలం గడిపిందని భూమిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కానీ చంద్రబాబు నాయుడు పట్టుదలతో, నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ కృష్ణా నది జలాలను ఆఖరి ఆయకట్టు వరకు, రాష్ట్ర సరిహద్దుల్లోని కుప్పం నియోజకవర్గం వరకు తీసుకెళ్తున్నారని అన్నారు. కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్లడం, అనంతపురం, అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు జిల్లాల్లోని చివరి చెరువు వరకు నీటిని అందించడం కూడా నేరమా, పాపమా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, వాటి వ్యవస్థ ఆధునీకరణ కోసం ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తూ రైతాంగం కన్నీళ్లు తుడవడానికి అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఈ అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నేతలు మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

### రాయలసీమ అభివృద్ధికి ఎన్టీఆర్ వేసిన బాట

1985--89 మధ్య కాలంలో కూడా రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టేందుకు అప్పటి కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నించిందని భూమిరెడ్డి గుర్తుచేశారు. అయితే రాయలసీమ ప్రజలు వాస్తవాలను తెలుసుకున్నారని, ఇప్పుడు కూడా వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. దివంగత నందమూరి తారక రామారావు రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం కృష్ణా నదిలో వృథాగా సముద్రంలోకి పోతున్న మిగులు జలాలను రాయలసీమకు మళ్లించాలని ఆలోచించారని తెలిపారు. అందులో భాగంగానే హంద్రీ-నీవా సుజల స్రవంతి, గాలేరు-నగరి సుజల స్రవంతి, తెలుగు గంగ ప్రాజెక్టులకు రూపకల్పన చేసి పనులు ప్రారంభించారని చెప్పారు. అప్పట్లో కూడా మిగులు జలాల ఆధారంగా రాయలసీమ ప్రాజెక్టులను నిర్మించకూడదని, వాటిని అడ్డుకోవాలని కొందరు ప్రయత్నాలు చేశారని అన్నారు. అనేక ఉద్యమాలు, అడ్డంకులు ఎదురైనప్పటికీ తెలుగుదేశం పార్టీ ఆలోచన, ఆకాంక్ష గొప్పగా ఉండటంతో ఆ ప్రాజెక్టులను ఎవరూ ఆపలేకపోయారని తెలిపారు. నేడు హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమ సమగ్రాభివృద్ధికి నీరు అందుతున్నదని పేర్కొన్నారు.

### పులివెందులకు కూడా కృష్ణా జలాలు తెచ్చిన ఘనత చంద్రబాబుదే

పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం నేడు అత్యధిక ఆదాయం కలిగిన మండలంగా రికార్డుల్లోకి రావడానికి చంద్రబాబు నాయుడు ముందుచూపే ప్రధాన కారణమని భూమిరెడ్డి అభిప్రాయపడ్డారు. పులివెందుల నుంచి తెలుగుదేశం పార్టీ ఎన్నడూ గెలవకపోయినా, రాష్ట్ర ప్రజలంతా తన బిడ్డలేనని, కుటుంబ సభ్యులేనని చంద్రబాబు భావించి రాజకీయాలకు అతీతంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పులివెందుల నియోజకవర్గానికి, కడప జిల్లాకు మొట్టమొదటిసారిగా కృష్ణా నది నీటిని తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. దీనిని జగన్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.

### రాయలసీమ ఎత్తిపోతల పథకంపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీయాలి

రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి ఇప్పుడు వైసీపీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని భూమిరెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 2020లో రూ.3,825 కోట్ల అంచనా వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిందని, పనులు ప్రారంభించిన ఐదు నెలల్లోనే దొంగ బిల్లులు, బోగస్ పనులు రికార్డు చేసి దాదాపు రూ.950 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. 2020 అక్టోబర్ 29న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) స్టే ఇచ్చిందని, ఆ స్టేను ఎత్తివేయడానికి వైసీపీ ప్రభుత్వం లేదా జగన్ రెడ్డి స్వయంగా ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. అనంతరం 2021 జూలైలో త్రిసభ్య కమిటీ రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌తో పాటు ఇతర అనుమతులు లేకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దని స్పష్టం చేసిందని తెలిపారు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కోసం అవసరమైన పత్రాలను పరివేశ్ పోర్టల్ ద్వారా సమర్పించాల్సి ఉండగా, 2020 జూలై నుంచి 2024లో వైసీపీ ప్రభుత్వం దిగిపోయే వరకు నాలుగు సంవత్సరాల పాటు రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కోసం ఒక్క పత్రం కూడా పరివేశ్ పోర్టల్‌లో ఎందుకు అప్‌లోడ్ చేయలేదని జగన్ రెడ్డిని నిలదీశారు. రాయలసీమపై నిజంగా ప్రేమ ఉంటే వైసీపీ నాయకులు జగన్ రెడ్డిని ప్రశ్నించి నిలదీయాలని డిమాండ్ చేశారు. అనంతపురం నుంచి జగన్ రెడ్డి ఇంటి వరకు, లేదా కర్నూలు నుంచి బెంగళూరులోని జగన్ రెడ్డి నివాసం వరకు పాదయాత్ర చేసి, ఎన్జీటీలో స్టే ఎందుకు ఎత్తివేయలేకపోయారో, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేకపోయారో ప్రశ్నించాలని సూచించారు. రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పి, క్షమాపణ చెప్పిన తర్వాతే రాజకీయ కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

చెన్నై తాగునీటి కోసం రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎందుకు?

రాయలసీమ ఎత్తిపోతల పథకం రాయలసీమ రైతాంగ ప్రయోజనాల కోసం, ఈ ప్రాంత తాగునీటి అవసరాల కోసం చేపట్టామని వైసీపీ చెబుతున్నప్పటికీ, జగన్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఆర్టీ నంబర్ 364, 2023 అందుకు పూర్తి భిన్నంగా ఉందని భూమిరెడ్డి పేర్కొన్నారు. అందులో “రాయలసీమ ప్రాంత అవసరాలతో పాటు చెన్నై వాటర్ సప్లై, డ్రింకింగ్ వాటర్ అవసరాలను తీర్చడానికి రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌ను చేపట్టేందుకు అనుమతి” ఇచ్చినట్లు స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చెల్లించే డబ్బుతో చెన్నై తాగునీటి అవసరాల కోసం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడం సమంజసమా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. రాయలసీమకు ఖర్చు చేయాల్సిన దాదాపు రూ.3,800 కోట్లను చెన్నై తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేసే హక్కు జగన్ రెడ్డికి ఎవరు ఇచ్చారని నిలదీశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నై తాగునీటి అవసరాలకు 15 టీఎంసీల నీటిని అందించేందుకు చర్యలు తీసుకున్న విషయాన్ని భూమిరెడ్డి గుర్తుచేశారు. అప్పట్లో తమిళనాడు ముఖ్యమంత్రి దివంగత ఎంజీ రామచంద్రన్, ఎన్టీఆర్ కలిసి ప్రాజెక్టు అంచనా వ్యయంలో చెరో 50 శాతం భరించేందుకు నిర్ణయించారని చెప్పారు. చెన్నైకి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు వచ్చినప్పటికీ, ఎన్టీఆర్ దాన్ని అంగీకరించలేదని తెలిపారు. పైప్‌లైన్ ద్వారా నీటిని తీసుకెళ్తే రాయలసీమ ప్రాంత ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయని, గ్రావిటీ ద్వారా కాలువలు, రిజర్వాయర్ల ద్వారానే నీటిని తీసుకెళ్లాలని ఎన్టీఆర్ పట్టుబట్టారని అన్నారు. అందుకే కర్నూలు, ఉమ్మడి కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాల్లో అనేక జలాశయాలు నిర్మించి, కృష్ణా జలాలను రైతాంగానికి, తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా చేశారని వివరించారు. అదే నిజమైన చిత్తశుద్ధి అని అన్నారు.



## మత్స్యకారుల సంక్షేమానికి

# సీఎం చంద్రబాబు కృషి

- సముద్రంలో వేటకెళ్లే మత్స్యకారుల రక్షణ కోసం ట్రాన్స్‌పాండర్లు
- మత్స్యకారులకు 50 ఏళ్లకే పింఛన్, సబ్సిడీ వలలు, బోట్లు ఇస్తున్నాం
- వేటకెళ్లే మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు ఇచ్చేలా చర్యలు
- మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉన్నది తెలుగుదేశమే
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడి



సింగరాయకొండ (చైతన్య రథం): సముద్రంలో వేటకు వెళ్లే ప్రతీ మత్స్యకారుడి ప్రాణ రక్షణ, వారి కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మత్స్యకారుల రక్షణార్థం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్రాన్స్‌పాండర్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. రూ.70 లక్షలతో ప్రకాశం జిల్లాలో 250మంది మత్స్యకారులకు ట్రాన్స్‌పాండర్లను పంపిణీ చేస్తున్నాం. ఈ పరికరాలను బోట్లలో ఉంచుకోవడంవల్ల సముద్రంలో ఏదైనా ప్రమాదం జరిగినా, ప్రతికూల వాతావరణం లేదా తుఫాను హెచ్చరికలు ఉన్నా, బోటు ప్రమాదవశాత్తూ పక్క దేశాల జలాల్లోకి వెళ్తున్నా బ్లూటూత్ ద్వారా మత్స్యకారుల స్మార్ట్‌ఫోన్‌లకు తక్షణ అలెర్టులు వస్తాయన్నారు. అత్యవసర సమయాల్లో మత్స్యకారులు ఎస్.ఓ.ఎస్ సందేశాలను కంట్రోల్ రూమ్‌కు పంపి తమ ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు. దీనికితోడు వేటకు వెళ్లే ప్రతీ ఒక్కరికీ త్వరలోనే నాణ్యమైన లైఫ్ జాకెట్లను కూడా ప్రభుత్వం పంపిణీ చేయనుందని స్పష్టం చేశారు. మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రి.. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే వారి కష్టాన్ని గుర్తించి 50 ఏళ్లకే పింఛన్ మంజూరు చేస్తుండటంతోపాటు, సబ్సిడీపై వలలు, బోట్లు అందజేస్తున్నామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లి దురదృష్టవశాత్తూ అదృశ్యమైన మత్స్యకారుల కుటుంబాలకు వేగంగా డెత్ సర్టిఫికెట్లు ఇప్పించి, వారి కుటుంబాలకు తక్షణమే పింఛన్ మరియు ప్రమాద సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీని సులభతరం చేసేందుకు ప్రత్యేకంగా డీజిల్ బంకుల ఏర్పాటుకు కూడా అనుమతులు తెస్తున్నట్టు వెల్లడించారు.

మౌలిక వసతుల కల్పనపై మాట్లాడుతూ, సింగరాయకొండ ప్రాంత మత్స్యకారుల సౌకర్యార్థం నూతనంగా ఆధునిక చేపల మార్కెట్‌ను నిర్మించనున్నామని మంత్రి చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో నివసించే యానాది సామాజిక వర్గానికి అన్ని వసతులతో కూడిన శాశ్వత నివాస సదుపాయం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని మరియు మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు విశాఖపట్నం, భీమవరం ప్రాంతాలలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని, విశాఖ తీరంతోపాటు రాష్ట్రంలోని బీచ్‌లను పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేద ప్రజలు, పేదల ఆకలి తీర్చడానికి కూటమి ప్రభుత్వం రూ.5లకే కడుపునిండా పౌష్టికాహారాన్ని ఇచ్చే అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించిందని కొనియాడారు. మత్స్యకార సోదరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ తోడు ఉంటానని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చారు.

# ఏఐ ఆధారిత పన్ను నిర్వహణలో ఏపీ టాప్

- ప్రభుత్వ ప్రయత్నాన్ని అభినందించిన జీఎస్టీ కౌన్సిల్ సభ్యులు



విజయవాడ (చైతన్య రథం): పన్నుల నిర్వహణ విధానంలో కృత్రిమ మేథస్సు, డేటా ఆధారిత విశ్లేషణలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఎదుగుతూ మిగలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. పన్నుల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఉపయోగించుకుంటున్న తీరును అధ్యయనం చేయడానికి జీఎస్టీ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకంగా రాష్ట్రానికి వచ్చారు. జీఎస్టీ కౌన్సిల్ సెక్రటరియేట్ అదనపు కార్యదర్శి పంకజ్ కుమార్ సింగ్, సంయుక్త కార్యదర్శి డీపీ మిశ్రాలతో కూడిన బృందం మంగళవారం రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ కార్యాలయాన్ని సందర్శించింది. పన్నుల నిర్వహణలో ఏఐ అమలు చేస్తున్న తీరును స్వయంగా పరిశీలించి అధ్యయనం చేసింది.

ఈ బృందాన్ని రాష్ట్ర వాణిజ్యపన్నుల ప్రధాన కమిషనర్ బాబు ఏ, అధికారులు స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం పన్నుల నిర్వణలో ఏఐ వినియోగిస్తున్న తీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జీఎస్టీ కౌన్సిల్ అధికారులకు వివరించారు. రిజిస్ట్రేషన్లు, రిటర్నులు, ఆదాయపన్ను, వృత్తిపన్ను, పన్నుల బకాయిలు, ఆడిట్లు, తనిఖీలు, పరిశీలనవంటి విభాగాల్లో ఏఐ ఆధారిత డ్యాష్ బోర్డులను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. ప్రధానంగా రాబడికి సంబంధించి డ్యాష్ బోర్డు, ఈ-వే బిల్ డ్యాష్ బోర్డులు జీఎస్టీ కౌన్సిల్ అధికారులను ఆకట్టుకున్నాయి. ఈ-వే బిల్ డేటా ఆధారంగా ఎస్‌జీఎస్టీ నగదు చెల్లింపులు, ఐజీఎస్టీ సెటిల్మెంటును అంచనా వేసేందుకు ఈ-వే బిల్ డ్యాష్ బోర్డు ఉపయోగపడుతుందని, తద్వారా ఆదాయ పర్యవేక్షణకు కీలక సమాచారం లభిస్తుందని అధికారులు వివరించారు.

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తికి జీఎస్‌డీపీకి ప్రధాన సూచికగా జీఎస్టీ డేటాను వినియోగిస్తున్న విధానం, తక్షణ అంచనాల కోసం అనుసరిస్తున్న పద్ధతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేకించి ఏఐ ఏజెంటు ద్వారా నివేదికలు, డ్యాష్ బోర్డులు రూపొందిస్తున్న తీరును జీఎస్టీ కౌన్సిల్ బృందానికి ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు.

ఏఐ వినియోగించి వివిధ రంగాలకు సంబంధించి అధ్యయనాలు, సమాచారంతో ఒక నాలెడ్జ్ హబ్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నామని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమీషనర్ బాబు ఏ వివరించారు.

గతంలోలా కాకుండా పన్నులకు సంబంధించి ఆడిట్, కేసుల ఎంపిక, అవకతవకల గుర్తింపు ప్రక్రియ నుంచి నోటీసుల జారీ, పన్ను చెల్లింపుదారుల స్పందనల పరిశీలన, వాటిపై తుదినిర్ణయం వరకు మొత్తం ప్రక్రియను ఏఐ నిర్వహించేలా చేస్తున్నామని చెప్పారు. దీనికి సంబంధించి రిటర్న్లు పరిశీలన, ఆడిట్, తనిఖీ ప్రక్రియలను ప్రతినిధి బృందం ప్రత్యక్షంగా తిలకించింది. పన్నుల నిర్వహణ విధానాన్ని మరింత బలోపేతం చేయడానికి మైక్రోసాఫ్ట్, గూగుల్ సంస్థల ఏఐ ఇంజిన్లను వాణిజ్య పన్నుల శాఖ వినియోగించుకుంటోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆన్‌లైన్ లీగల్ కేస్ మేనేజ్మెంట్ సిస్టమ్‌తో అనుసంధానమై పనిచేసే లీగల్ ఏఐ మాడ్యూల్‌ను కూడా జీఎస్టీ కౌన్సిల్ సభ్యులు తిలకించారు. దీనిద్వారా వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన కేసులను గుర్తించడం, ప్రభుత్వ న్యాయవాదులకు అవసరమైన సూచనల తయారీలో సహకరించడం, అప్పీళ్ల అధికారులు, జీఎస్టీఏటీ, హైకోర్టు, సుప్రీం కోర్టు ముందున్న కేసులను పర్యవేక్షించడంవంటి పనుల నిర్వహణకు ఈ మాడ్యూల్ ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.

**ఆదర్శప్రాయంగా ఉన్నాయి: జీఎస్టీ కౌన్సిల్ సభ్యులు**

ప్రభుత్వ పన్నుల నిర్వహణ విధానంలో ఏఐ, డేటా విశ్లేషణలాంటి సాంకేతికతను అందిపుచ్చుకుని రాష్ట్ర రాబడి పెంచుకునే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవ, కృషి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉందని జీఎస్టీ కౌన్సిల్ సెక్రటరియేట్ అదనపు కార్యదర్శి పంకజ్ కుమార్ సింగ్ అన్నారు. దీనిద్వారా పన్నుల రాబడి, పన్నుల నిర్వహణ విధానాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఏపీ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందని కొనియాడారు.

# గయాల్ భూ సమస్యలు పరిష్కరించాలి

- అర్హులైన రైతులకు భూహక్కులు కల్పించాలి
- రెవిన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి డోలా

తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): గయాల్, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ఒంగోలు ఆర్డీవో, కొండపి, మర్రిపూడి, జరుగుమల్లి, టంగుటూరు, పొన్నలూరు మండలాల తహసీల్దార్లతో మంత్రి స్వామి సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కొండపి నియోజకవర్గంలో గయాల్ భూములు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడం, గతంలో పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ 22ఏలో నమోదు కావడంవంటి సమస్యలతో వేలాది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.
వీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి జిల్లాస్థాయిలో పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, జిల్లాస్థాయిలో పరిష్కారం కాని భూసమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అర్హులైన పేదలకు భూమి హక్కులు కల్పించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.



# లోకేశ్ అంటే జగన్‌కు భయం

**రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వ్యాఖ్య - డీఎస్సీ అక్రమాలంటూ గొడ్డలి పార్టీవి డ్రామాలని ఎద్దేవా - బీసీల విద్యకు కూటమి ప్రాధాన్యమిస్తుందని ఉద్ఘాటన**

గుంతకల్లు (చైతన్య రథం): 'జగన్‌కు మంత్రి నారా లోకేశ్ అంటే భయం. అందుకే, ఎప్పుడో ఏడాది కిందట జరిగిన మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నీ దగ్గర ఆధారాలుంటే చర్చకు రా అని మంత్రి లోకేశ్ సవాల్ చేసినా జగన్ భయపడి రావడం లేదు. మళ్లీ మరోసారి సవాల్ చేస్తున్నా. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని రుజువులుంటే అసెంబ్లీకి రా చర్చిద్దాం. మంత్రి నారా లోకేశ్ పేరు ఎత్తే అర్హత జగన్‌కు, వైసీపీ నేతలకు లేదు. గొడ్డలి పార్టీ చిల్లర రాజకీయాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్ సవిత మండిపడ్డారు. అనంతపురం జిల్లా గుంతకల్లులో రూ.18 కోట్లతో నిర్మించిన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో కలిసి మంత్రి సవిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా పది ఎంజేపీ గురుకుల పాఠశాలలను ప్రారంభించినట్లు తెలిపారు. రాయలసీమలో 5, ఉత్తరాంధ్రలో 5 ఎంజేపీ గురుకులాలను ప్రారంభించామన్నారు. వాటిలో గుంతకల్లులో అధికంగా ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ ఎంజేపీ గురుకుల పాఠశాలను ప్రారంభించామన్నారు.

**బీసీల విద్యను గాలికొదిలేసిన జగన్**

ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీల విద్యను జగన్ గాలి కొదిలేశారని



మంత్రి సవిత మండిపడ్డారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ గురుకులాల భవనాలు 70 నుంచి 80 శాతం పూర్తయినా జగన్ పట్టించుకోలేదన్నారు.

చివరికి పులివెందులలోని ఎంజేపీ గురుకులానికి సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. తరవాత వచ్చిన కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎంజేపీలకు నిధులు మంజూరు చేసి, ఆయా భవనాలను పూర్తి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా గుంతకల్లులో రూ.18 కోట్లతో నిర్మించిన విశాలమైన భవనాలను నిర్మించి, బీసీ బిడ్డలకు అంకితం చేశామని మంత్రి సవిత తెలిపారు.

**లోకేశ్ పేరెత్తే అర్హత జగన్‌కు లేదు**

సీఎం చంద్రబాబునాయుడుకు డీఎస్సీలు నిర్వహించడం కొత్త కాదని మంత్రి సవిత అన్నారు. లక్షలాది టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత ఆయన సొంతమన్నారు. ఐదేళ్లపాటు జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను, వారి తల్లిదండ్రులను ఊసూరు మనిపించారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనివల్ల నిరుద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారన్నారు. 2025 మెగా డీఎస్సీని విద్యా మంత్రి నారా లోకేశ్ దిగ్విజయంగా నిర్వహించారన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఏడాది కిందట జరిగిన మెగా డీఎస్సీలో ఇప్పుడు అక్రమాలు జరిగాయంటూ జగన్, గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందన్నారు. విద్యా మంత్రి నారా లోకేశ్ అంటే జగన్‌కు భయమని, అందుకే ఆయన రాజీనామా చేయాలంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ దేనికి రాజీనామా చేయాలి? తల్లికివందనం నిధులు అందజేసినందుకా? సంస్కరణలు తీసుకొచ్చి విద్యా శాఖను గాడిలో పెట్టినందుకా? సన్నబియ్యంతో విద్యార్థుల కడుపునింపుతున్నందుకా? 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినందుకా..? అని నిలదీశారు. ఆధారాలుంటే చర్చకు రావాలని మంత్రి లోకేశ్ సవాల్ చేసినా జగన్ భయపడి రావడం లేదన్నారు. మరోసారి సవాల్ చేస్తున్నామని, మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని రుజువులుంటే... అసెంబ్లీలో చర్చకు రావాలన్నారు. మంత్రి నారా లోకేశ్ పేరు ఎత్తే అర్హత కూడా జగన్‌కు, వైసీపీ నేతలకు లేదని మంత్రి సవిత మండిపడ్డారు.

# కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి

- **కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడింది కార్యకర్తలే**
- **టీడీపీ శ్రేణులకు యువనేత లోకేష్ అండ**
- **మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
- **మృతుల కుటుంబాలకు కార్యకర్తల భీమా చెక్కులు అందచేత**

తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల మరణించిన కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మణికే ఉదయ్ కుమార్, మర్రిపూడి మండలం కెల్లంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గోగుల ప్రవీణ్ కుమార్, చిలముకూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దాలు చిన్న నరసయ్య, టంగుటూరు మండలం ఆలకూరపాడుకు చెందిన టీడీపీ కార్యకర్త దివి కోటయ్యల కుటుంబ సభ్యులకు టీడీపీ కార్యకర్తల సంక్షేమ భీమా ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున చెక్కుల్ని మంగళవారం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడింది కార్యకర్తలే. టీడీపీ కార్యకర్తల కష్టాల్లో యువనేత నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమ నిధి తీసుకొచ్చారు. కార్యకర్తలకు ఎప్పుడు ఎక్కడ ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని మంత్రి డోలా అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ప్రమాద బీమా చెక్కులు అందుకున్న కార్యకర్తల కుటుంబ సభ్యులు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



## నెలాఖరులోగా శానిటేషన్ ఏజెన్సీల సిబ్బందికి

# ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేయాలి

**ఆసుపత్రుల పరిస్థితులపై సమీక్షలో మంత్రి సత్యకుమార్ ఆదేశం**

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత మరింత మెరుగుపడేందుకు ఆసుపత్రుల సూపర్నెంట్లు, ఏజెన్సీ సమన్వయంతో పనిచేయాలని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వైద్యుల హాజరు, వారందించే సేవలు, మందుల లభ్యతపట్ల ప్రజల సంతృప్తస్థాయికి తగ్గట్టుగా పరిశుభ్రత విషయంలోనూ సానుకూలత పెరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్‌లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం బోధనాసుపత్రులు, జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పరిశుభ్రత తీరు, సంతృప్త స్థాయి నమోదు ఇతర అంశాలపై అధికారులు, సదరు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, శానిటేషన్ ఏజెన్సీల వారితో మూడు గంటలపాటు చర్చించారు. ఈ ఏడాది ఏప్రిల్-జులై కాలంలో సెకండరీ ఆసుపత్రుల్లో



పరిశుభ్రత పట్ల ప్రజా సానుకూలత ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవటం, ఆసుపత్రుల్లోని సమస్యలు, సమన్వయంవంటి అంశాలపై సూపరింటెండెంట్లు, ఏజెన్సీల వారినుంచి వివరణ కోరారు.

ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలలు, బోధనాసుపత్రులు, సెకండరీ ఆసుపత్రుల్లో శానిటేషన్ మరియు సెక్యూరిటీ పెస్ట్ కంట్రోల్ సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన సిబ్బంది నియమకాలు, వాస్తవంలో నమోదవుతున్న హాజరు, వ్యత్యాసాలను మంత్రి ఆరా తీశారు. ఎఫ్ఆర్ఏఎస్ విధానంలో పూర్తిస్థాయి హాజరు నమోదు కాకపోవడానికి కారణాలపై మంత్రి అధికారులు, ఏజెన్సీల నుంచి తెలుసుకున్నారు. తాము తగు స్థాయిలో సిబ్బందిని నియమించినా ఎఫ్ఆర్ఏఎస్ హాజరు కొన్ని కారణాల వలన నమోదు కావడంలేదని ఏజెన్సీలు తెలుపగా, ఈ నెలాఖరుకు మొత్తం సిబ్బంది ఎఫ్ఆర్ఏఎస్ వ్యవస్థలో నమోదయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు, ఏజెన్సీలను మంత్రి ఆదేశించారు.

**నిరంతర సమీక్షలు జరగాలి**

మంగళవారంనాటి సమీక్షలో వైద్య సంస్థల ఉన్నతాధికారులు, సర్వీసులందించే ఏజెన్సీల మధ్య ఆశించిన స్థాయిలో సమన్వయం జరగడంలేదని, పారిశుధ్య మరియు సెక్యూరిటీల ప్రాధాన్యత దృష్ట్యా, ఈ అంశాలకు సంబంధించిన అన్ని సమస్యలనూ ప్రతివారం క్షుణ్ణంగా సమీక్షించి, తీసుకున్న నిర్ణయాలను తదుపరి చర్యలను తనకు అందజేయాలని శాఖ కార్యదర్శి వీరపాండియన్ ఆదేశించారు. వివిధ సంస్థల ప్రాంగణాల్లోని ప్రధాన ప్రాంతాలకు పర్యవేక్షణ అధికారులను నియమించాలని సూచించారు. పూర్తిస్థాయిలో ఎఫ్ఆర్ఏఎస్ ఎన్‌రోల్‌మెంట్ జరిగిన తర్వాత, మరో సమీక్ష నిర్వహిస్తామని అప్పటికి సేవల నాణ్యత మెరుగుపడాలని కార్యదర్శి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డిఐంఈ డాక్టర్ విష్ణువర్ధన్, పలువురు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పులివెందులకైనా నీళ్లిచ్చావా జగన్?

- ఐదేళ్లలో ఒక్క ఎకరా ఆయకట్టు కూడా పెంచలేదు..
- వేదవతి, గుండ్రేవులను ఎందుకు రద్దు చేశారు?
- డ్రిప్ పరికరాలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నా యాత్రలా?
- రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- పరిశ్రమలు, ఉపాధి అవకాశాలతో సీమకు కొత్త రూపం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్పష్టీకరణ



మంగళగిరి (చైతన్య రథం): జగన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో అదనంగా ఒక్క ఎకరా ఆయకట్టు ఎందుకు పెంచలేకపోయారో సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నిలదీశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాజకీయంగా తనకు అండగా నిలిచిన పులివెందుల ప్రజలకు కూడా నీటి ప్రయోజనం కల్పించలేకపోయారని విమర్శించారు. గాలేరు-నగరి సుజల స్రవంతి నుంచి హంద్రీ-నీవాకు లింక్ పేరుతో దాదాపు రూ.5,000 కోట్లు ఖర్చు చేశారని, ఇందులో జగన్ రాజకీయ వ్యాపార భాగస్వాములుగా పేర్కొంటున్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు కనీసం రూ.1,500-1,600 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. అంత భారీగా ఖర్చు చేసినప్పటికీ కనీసం ఒకటిన్నర సెంటు భూమికైనా నీరు ఇచ్చారా? అని నిలదీశారు. దాదాపు రూ.7,800 కోట్లు ఖర్చు చేస్తే పులివెందుల నియోజకవర్గంలోని కాలేటివాగు రిజర్వాయర్ పూర్తయ్యేదని, కానీ కనీసం 18 కిలోమీటర్ల కాలువను కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. ఒక మండలానికి రూ.600-700 కోట్ల పనులను పూర్తి చేయడానికి ఐదేళ్లు కూడా సరిపోలేదా? అని ప్రశ్నించారు. కనీసం 30-40 శాతం పనులు కూడా పూర్తి చేయలేని ప్రభుత్వమే జగన్ ప్రభుత్వమని ఆరోపించారు.

**వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను ఎందుకు రద్దు చేశారు?**

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలు ఇప్పటికీ సాగునీరు, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భూమిరెడ్డి పేర్కొన్నారు. 2018లోనే ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను ప్రారంభించి పనులు మొదలుపెట్టారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రాజెక్టులను రద్దు చేసిందని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులు కొనసాగించి ఉంటే కర్నూలు జిల్లాలో వలసలు ఆగిపోయేవని, కర్నూలు పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలంగా మారేదని అన్నారు. వైసీపీ నాయకులు ఇప్పుడు యాత్రలు చేయడం కాదని, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను ఎందుకు ఆపారో జగన్ రెడ్డిని నిలదీయాలని డిమాండ్ చేశారు. నిర్మాణ సంస్థ నచ్చకపోతే మరో సంస్థను పెట్టుకుని అయినా పనులు పూర్తి చేయాల్సి ఉండగా, కానీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

**రాజోలి రిజర్వాయర్ భూసేకరణ రైతులకు న్యాయం ఎక్కడ?**

జమ్మలమడుగు నియోజకవర్గంలో రాజోలి రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, వేలాది ఎకరాల భూసేకరణ చేపట్టి రైతుల నుంచి ప్రభుత్వం భూములు తీసుకుందని భూమిరెడ్డి తెలిపారు. కానీ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆ రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆరోపించారు. నేటికీ ఆ రైతులు భూములను అమ్ముకోలేక, కొనలేక, రుణాలు తెచ్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాజోలి రిజర్వాయర్ నిర్మాణాన్ని ఎందుకు ప్రారంభించలేదని, భూసేకరణ చేసిన రైతులకు ఎందుకు న్యాయం చేయలేదని, కడప జిల్లా వైసీపీ నాయకులు జగన్ రెడ్డిని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు.

**గండికోట నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఏమైంది?**

గండికోట నిర్వాసితుల విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం రాజకీయాలు చేసిందని భూమిరెడ్డి ఆరోపించారు. 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్వాసిత గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి రూ.6.75 లక్షలు చెల్లించిందని తెలిపారు. 2019 ఎన్నికల ముందు జగన్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారని, ఎంతమందికి ఆ మొత్తం చెల్లించారని ప్రశ్నించారు. చెల్లించకపోతే ఓట్లు అడగనని చెప్పి, 2024లో మళ్లీ ఓట్లు అడిగిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు.

**డ్రిప్ పరికరాలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నా యాత్రలా?**

2019-24 మధ్య మెట్ట ప్రాంత రైతులకు, పళ్ల తోటలు సాగు చేసే రైతులకు కనీసం మైక్రో ఇరిగేషన్ పరికరాలు కూడా సక్రమంగా ఇవ్వలేదని భూమిరెడ్డి ఆరోపించారు. ఒక్క సెంటీమీటర్ కాదు, ఒక్క తుంటకు కూడా మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదని విమర్శించారు. అప్పట్లో ఎందుకు ఇవ్వలేదని జగన్ రెడ్డిని వైసీపీ నాయకులు నిలదీయలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు కోరిన వెంటనే వారంలోపే, అవసరమైన చోట్ల గంటల వ్యవధిలోనే డ్రిప్ పరికరాలు అందించే చర్యలు చేపడుతోందని, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నందుకు కూడా వైసీపీ నాయకులు యాత్రలు చేస్తున్నారా అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. రైతులకు డ్రిప్ పరికరాలు అందించనందుకు అప్పట్లో యాత్ర చేయాల్సిందని, ఇప్పుడు అందిస్తున్నందుకు యాత్రలు చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు.

**గాలేరు-నగరి పనులు ఎందుకు పూర్తి చేయలేదు?**

గాలేరు-నగరి ప్రాజెక్టును జగన్ రెడ్డి ప్రారంభించి, కమలాపురం నియోజకవర్గంలో తన మామకు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు రాజకీయంగా ప్రచారం చేసుకున్నప్పటికీ, ఐదేళ్లలో కనీసం 5 కిలోమీటర్ల కాలువను కూడా పూర్తి చేయలేకపోయారని భూమిరెడ్డి విమర్శించారు. పులివెందుల నియోజకవర్గంలోని మగమేరు వాగు నుంచి ప్రారంభమయ్యే గాలేరు-నగరి రెండో దశ పనులను ఐదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. జీఎన్ఎస్ఎస్ ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచి కడప నియోజకవర్గం వరకు గాలేరు-నగరి కాలువలను పూర్తి చేయడానికి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో చర్యలు చేపడుతున్నారని, తగినన్ని నిధులు కూడా కేటాయిస్తున్నారని తెలిపారు.

**రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం**

రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే ప్రధాన హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయబోతున్నామని భూమిరెడ్డి తెలిపారు. త్వరలోనే మదనపల్లిలో దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని చెప్పారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం, కోల్డ్ స్టోరేజీలు తగినంతగా లేకపోవడం, ఆధునిక సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కెటింగ్ చైన్, కోల్డ్ స్టోరేజీలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రైతులు తమ తోటల నుంచి పంటలను సులభంగా తరలించుకునే రవాణా సదుపాయాలు, తోటల వరకు రహదారి సౌకర్యాలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణం వంటి కార్యక్రమాలను హార్టికల్చర్ మిషన్‌లో భాగంగా చేపడుతున్నామని వివరించారు. ఈ చర్యల ద్వారా రాయలసీమను "బంగారు సీమ", "రత్నాల సీమ"గా తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని అన్నారు.

**పరిశ్రమలు, ఉపాధి అవకాశాలతో రాయలసీమకు కొత్త రూపం**

రాయలసీమలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్త సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నామని భూమిరెడ్డి తెలిపారు. జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో జమ్మలమడుగులో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. సత్యసాయి జిల్లాలో యుద్ధ విమానాలకు సంబంధించిన జెట్ ఫైటర్ల తయారీ కర్మాగారాలు, రాకెట్ లాంచర్ల తయారీ కర్మాగారాలు రానున్నాయని తెలిపారు. కడపలోని కొప్పర్తి పారిశ్రామికవాడలో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు వస్తున్నాయని, ఓర్వకల్లు డ్రోన్ సిటీలో భారీ స్థాయిలో డ్రోన్ల తయారీ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని చెప్పారు. అనేక జాతీయ రహదారులు కూడా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రాయలసీమ మొత్తం కనెక్టివిటీతో దేశంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా త్వరలో రూపుదిద్దుకోబోతోందని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాయలసీమ సస్యశ్యామలంగా మారడంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ, నిరుద్యోగ సమస్య కూడా క్రమంగా రూపుమాపే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, వారి ఆకాంక్షలు ఎప్పటికీ నెరవేరవని భూమిరెడ్డి హెచ్చరించారు. రాయలసీమ ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకున్నారని, వైసీపీ నాయకుల రాజకీయ ప్రచారాలను నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**రాయలసీమ ఎత్తిపోతలపై మళ్లీ ప్రశ్న**

రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభించిన కొద్ది నెలల్లోనే, 2020 అక్టోబర్ 29న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చిందని భూమిరెడ్డి మరోసారి గుర్తుచేశారు. 2020 జూలైలో పనులు ప్రారంభించినట్లు పేర్కొంటూ, కేవలం నాలుగు నెలల్లోనే ఎన్జీటీలో స్టే వచ్చినా దాన్ని ఎత్తివేయడానికి జగన్ ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఈ ప్రాంతానికి ప్రాణాధారం, జీవాధారం అని చెప్పే వైసీపీ నాయకులు అప్పట్లో స్టే ఎత్తివేయడానికి ఎందుకు పోరాడలేదని నిలదీశారు. అలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిపోయినా ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని, గోరకల్లు రిజర్వాయర్ కుంగిపోయినా మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని మరోసారి ప్రస్తావించారు. "అలగనూరు, గోరకల్లు ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించండి" అని అప్పట్లో జగన్ రెడ్డిని డిమాండ్ చేస్తూ వైసీపీ నాయకులు బనగానపల్లి నుంచి తాడేపల్లి వరకు పాదయాత్ర చేసి ఉంటే రాయలసీమ ప్రజలు వారిని అభినందించేవారని పునరుద్ఘాటించారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాయలసీమ రైతాంగం కోసం కృష్ణా జలాలను చివరి ఆయకట్టు వరకు, కుప్పం వరకు తీసుకెళ్లే పనులు చేస్తుంటే, దీనిపై వైసీపీ నాయకులు యాత్రలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, నీటి వనరుల అభివృద్ధి కోసం ఈ రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తూ రైతుల కన్నీళ్లు తుడవడానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుంటే, దాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేయడం తగదని అన్నారు.

"రాయలసీమ ప్రజలు ఒకసారి మోసాన్ని నమ్మవచ్చు, రెండుసార్లు నమ్మవచ్చు. కానీ పదేపదే జరిగే మోసాలను ఎవరూ నమ్మరు. తెలుగుదేశం పార్టీకి రాయలసీమ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది. హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి, కాలువలను వెడల్పు చేసి, లైనింగ్ పనులు చేపట్టి, ఆఖరి ఆయకట్టు వరకు, కుప్పం వరకు నీటిని తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. రాయలసీమను సస్యశ్యామలం చేయడంతో పాటు హార్టికల్చర్, పరిశ్రమలు, ఉపాధి, రవాణా, నీటి వనరుల రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఒక ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం" అని భూమిరెడ్డి అన్నారు. రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న వైసీపీ నాయకుల రాజకీయ ఆకాంక్షలు ఎప్పటికీ నెరవేరవని, రాయలసీమ ప్రజలు వాటిని గట్టిగా తిప్పికొడతారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## టీచర్ల జీవితాలతో ఆటాడితే..

# తగిన గుణపాఠం తప్పదు జగన్



- డీఎస్సీపై వైసీపీ అనవసర రాద్ధాంతం సిగ్గుచేటు
- ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయనోళ్లు ఇప్పుడు ఆరోపణలా?
- టీచర్లను మద్యం షాపులవద్ద నిలబెట్టిన చరిత్ర జగన్‌ది
- గొడ్డలి పార్టీ నేతలకు ధైర్యముంటే అసెంబ్లీలో చర్చకు రావాలి
- మంత్రి కొల్లు రవీంద్ర సవాల్

మచిలీపట్నం (చైతన్య రథం): డీఎస్సీ విషయంలో అనవసర రాద్ధాంతం చేయడం కాదు. ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి డీఎస్సీపై చర్చించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. ఈమేరకు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుపరిపాలన చూసి ఓర్వలేక వైసీపీ నేతలు రోజుకో ఆరోపణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ ఆగడాలు రోజురోజుకీ శ్రుతి మించిపోతున్నాయి. రాష్ట్రంలో అన్ని వర్గాలకి సంక్షేమం, అభివృద్ధి అందుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,300 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే... జగన్‌రెడ్డి, గొడ్డలి పార్టీ నేతలు డీఎస్సీ ఆరోపణలు చేస్తున్నారు. అసలు వైసీపీ నేతలకు డీఎస్సీ గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదు. ఐదు సంవత్సరాలు డీఎస్సీ పేరుతో యువతని దగా చేశారు. యువతని నిర్వీర్యం చేసినటువంటి వ్యక్తి జగన్ రెడ్డి అని మంత్రి రవీంద్ర దుయ్యబట్టారు.

వైసీపీ నేతల గ్రామాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారు. డీఎస్సీపై ధర్నాల పేరుతో వైసీపీ నేతల వికృత చేష్టల్ని ప్రజలు చీదరించుకుంటున్నారు. డీఎస్సీపై వైసీపీ నేతలు చేసే కార్యక్రమాల్లో ఎక్కడా డీఎస్సీ రాసిన వారు లేకపోవడం వైసీపీ నేతల నీచ రాజకీయానికి నిదర్శనం. డీఎస్సీ గురించి మాట్లాడితే అక్కడ డీఎస్సీ అభ్యర్థులుండరు. రైతుల గురించి మాట్లాడితే ఒక్క రైతు ఉండదు. వైసీపీ రౌడీ మూకలను వెంటబెట్టుకుని బైక్ ర్యాలీలు, నిరాహార దీక్షలు అంటూ డ్రామాలాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం ఇలా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం. యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. డీఎస్సీ నిర్వహిస్తుంటే 350 కేసులు వేశారు. వైసీపీ నేతలు వేసిన కేసులన్నింటినీ కోర్టులు కొట్టేసినప్పటికీ.. సిగ్గులేకుండా రోడ్ల మీదకొచ్చి డ్రామాలాడుతున్నారు. రౌడీలు, గూండాలు, గంజాయి బ్యాచ్‌ను వెంటబెట్టుకుని వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. వైసీపీ నేతల నీచమైన కార్యక్రమాలతో రాష్ట్ర ప్రతిష్ట ఏమవుతుందో ఏ రోజైనా ఆలోచించారా? అని జగన్, వైసీపీ వైఖరిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు.

# రాష్ట్రాభివృద్ధిలో గిరిజనుల పాత్ర ఘనం

- 4వ రోజు ఆదివాసి వేడుకల్లో మంత్రి సంధ్యారాణి
- థింసా నృత్యంతో 10వేలమందితో భారీ ర్యాలీ




సాలూరు (చైతన్య రథం): ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కథలో గిరిజనుల పాత్ర ఎంతో ఘనం. మన్యంలోని ప్రతి కొండ, అడవి, గిరిజన గ్రామాలు ఒక గొప్ప చరిత్ర కలిగి ఉన్నాయి" అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు."ఆది" అంటే మొదట.. "వాసి" అంటే నివసించేవారే- ఈ భూమిపై ఆదినుంచి జీవిస్తున్నవారే ఆదివాసీలని పేర్కొన్నారు. సాలూరులో ఆదివాసి దినోత్సవ వేడుకలలో భాగంగా 10,000 మందితో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించి, సాంస్కృతిక, థింసా నృత్యాలు చేస్తూ గిరిజన నాయకులతో మంత్రి సంధ్యారాణి సందడి చేశారు. గతంలో రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా 4వ రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరుపుకోవడం 'న భూతో న భవిష్యతి' అని మంత్రి సంధ్యారాణి అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం కేవలం వేడుక కాదని, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక, చరిత్రకు గౌరవం, హక్కులకు గుర్తింపు, భవిష్యత్తుకు భరోసా అని వివరించారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని ఆదివాసి సమాజాల సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, హక్కులను గౌరవించడానికి ప్రత్యేక ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రకటించిందని గుర్తు చేస్తూ.. వేల సంవత్సరాలుగా ప్రకృతిని దేవతగా భావించి, అడవిని తల్లిగా చూసి, నీటిని జీవంగా భావించి, జీవవైవిద్యాన్ని కాపాడుతూ జీవించిన సమాజమే గిరిజన సమాజమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందని అంటూ.. ప్రతి గిరిజన కుటుంబం విద్యలో, ఆరోగ్యంలో, ఉపాధిలో, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు నాయుడు ఆకాంక్షగా వివరించారు. ఆదివాసీలు లేకుండా అడవి లేదు... అడవి లేకుండా ఆక్సిజన్ లేదు... ఆక్సిజన్ లేకుండా మానవ మనుగడ లేదన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 1000 కోట్లతో అడవితల్లికి బాటలు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అంటూ.. చంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి 16500 డీఎస్సీ ఉద్యోగాలు కల్పిస్తే.. దాదాపు 2000 ఉద్యోగాలు గిరిజనులకు వచ్చాయని సగర్వంగా, ధైర్యంగా చెప్పుకుంటున్నామన్నారు. గతంలో గిరిజనులకు 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఇచ్చిన చంద్రబాబు.. నేడు సూర్యాఘర్ పేరుతో ఉచిత విద్యుత్ అందిస్తున్నారని, ఆ ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంలో 13000 మందితో థింసా నృత్యం చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించామని, అలాగే గతంలో విశాఖపట్నంలో 25000 మంది గిరిజన విద్యార్థులతో 108 సూర్య నమస్కారాలు 108 నిమిషాలలో చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఘనత గిరిజనులదేనని మంత్రి సంధ్యారాణి భావోద్వేగంగా ప్రకటించారు.

## కన్నబిడ్డను కోల్పోవడం

# తల్లిదండ్రులకు తీరని వేదన



- ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగంను ఓదార్చిన హోంమంత్రి అనిత
- డీసీపీ నివాసానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించిన వైనం

విజయవాడ (చైతన్య రథం): గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె అఫీఫా (24) అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం విజయవాడలోని ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం నివాసానికి వెళ్లిన హోంమంత్రి అనిత ఆమెను, కుటుంబీకులను స్వయంగా పరామర్శించారు. కన్నబిడ్డను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న షిరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పారు.

చీరాల బీచ్‌కు వెళ్తున్న సమయంలో ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అఫీఫా ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 24 ఏళ్ల చిన్న వయసులోనే నిండు జీవితం ముగియడం అత్యంత బాధాకరమన్నారు. కన్నబిడ్డను కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా తీరని వేదనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును కుటుంబీకులను అడిగి తెలుసుకున్న హోంమంత్రి, ప్రమాదంలో గాయపడినవారి వివరాలపై ఆరా తీశారు. ఈ విషాద సమయంలో షిరీన్ బేగం, ఆమె కుటుంబీకులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. అఫీఫా అకాల మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత, షిరీన్ బేగం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అపారమైన దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం, మనోస్థైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.




# తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లకు మహిళా డ్రైవర్లు

- మహిళా సాధికారతలో మరో ముందడుగు..
- తల్లీబిడ్డల సేవల్లో అత్యాధునిక సౌకర్యాల కల్పన
- తప్పుడు లెక్కలతో వైకాపా దుష్ప్రచారం
- డీఎస్సీ నియామకాలపైనా ఆ పార్టీ వైఖరి గర్హనీయం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ధ్వజం
- 102 అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా 300 వాహనాలు ప్రారంభం
- మరో రెండు నెలల్లో 200 కొత్త వాహనాలు సిద్ధం చేస్తామని హామీ

నరసరావుపేట (చైతన్య రథం): మహిళలకు ఉద్యోగావకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించడంలో భాగంగా 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలకు మహిళా డ్రైవర్లను నియమించే దిశగా చర్యలు చేపడుతున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ సమర్థంగా పనిచేస్తున్నారని.. డ్రైవింగ్ కూడా వారికి సాధ్యమేనని చెప్పారు. 102 వాహనాల నిర్వహణ సంస్థ (కన్సార్టియం ఆఫ్ విద్యా వేదా ఫౌండేషన్ అండ్ శ్రీనివాసా టూర్స్ అండ్ ట్రావెల్స్) మహిళా డ్రైవర్ల నియామకానికి ప్రతిపాదన చేసిందని.. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా ఉందన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రి వద్ద మంగళవారం 102 ఆధునిక అంబులెన్స్‌ల సేవలను ప్రారంభించి మంత్రి మాట్లాడారు.

### 102.. 104.. 108.. ఒకే లక్ష్యం

గర్భధారణ నుంచి ప్రసవం వరకు 102, అత్యవసర పరిస్థితుల్లో 108, గ్రామస్థాయిలో పరీక్షలు, చికిత్సలకు 104 సేవలను అనుసంధానిస్తూ సమగ్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం తగ్గించి.. అవసరమైన సేవలను వీలైనంత వరకు వారి వద్దకే తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### తల్లీబిడ్డలకు మరింత భరోసా

102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రసవం అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చడానికే పరిమితం చేయకుండా గర్భధారణ దశనుంచే విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. యాంటీనాటల్ చెకప్‌లకు వెళ్లే గర్భిణులు 102 సేవలను



వినియోగించుకోవచ్చని చెప్పారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను ఆసుపత్రికి తరలించడంతోపాటు రక్తహీనతతో బాధపడే గర్భిణులకు అవసరమైన చికిత్స అందేలా సేవలను విస్తరిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 500 కొత్త 102 వాహనాలు అందుబాటులోకి తెస్తున్నామని.. తొలి విడతలో 300, మరో రెండు నెలల్లో 200 వాహనాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వాహనాల్లో ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగులు, ఫుట్‌రెస్ట్, జీపీఎస్ ట్రాకింగ్, అత్యవసర ఎస్‌వీఎస్ బటన్ వంటి సదుపాయాలు కల్పించామని తెలిపారు.

### 108, 104లోనూ మార్పులు

అత్యవసర వైద్య సేవల్లో 108ను బలోపేతం చేశామని మంత్రి తెలిపారు. అంబులెన్సుల సంఖ్యను 602 నుంచి 733కు పెంచామని.. సుమారు 170 అధునాతన జీవనాధార సదుపాయాలున్న వాహనాలు ఉన్నాయని చెప్పారు. పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అంబులెన్స్ చేరే సమయాన్ని కూడా తగ్గించామని తెలిపారు. 104 మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా గ్రామాల్లోనే 41 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా సేవలను విస్తరిస్తున్నామని చెప్పారు. పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి వైద్య సేవలను అందించేలా సంజీవని వేదికను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

### 102 ఖర్చుపై వైకాపా ఆరోపణలను వాస్తవ లెక్కలతో తిప్పికొట్టిన మంత్రి

102 నిర్వహణకు ప్రభుత్వం ఎక్కువ ఖర్చు (రెట్టింపు) చేస్తోందంటూ వస్తున్న విమర్శలను మంత్రి సత్యకుమార్ తిప్పికొట్టారు. కొత్త వాహనాలు, ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగులు, జీపీఎస్, అత్యవసర స్పందన వ్యవస్థవంటి అదనపు సదుపాయాలతో సేవల ప్రమాణాలను పెంచామని చెప్పారు. పెరిగిన వాహనాల ధరలు, కల్పించిన ఆధునిక సేవల కారణంగా ధరలు పెరిగాయని పేర్కొన్నారు. "వాహనాలు కొత్తవి.. సదుపాయాలు కొత్తవి.. పర్యవేక్షణ కొత్తది. గతంలో ఉన్న ఖర్చుతోనే ఇప్పుడు అదేస్థాయి సేవలు ఇవ్వడం ఎలా సాధ్యం?" అని మంత్రి ప్రశ్నించారు. కార్యక్రమం అనంతరం విలేకర్లకు అంబులెన్సులో ఉన్న అత్యాధునిక సౌకర్యాల (ఎయిర్ బ్యాగులు, బాలింతలు ఎక్కేందుకు ఏర్పాటు ఇతర) గురించి వివరించారు.

### వైకాపా హయాంలో లేని వాహనాలకు బిల్లుల చెల్లించారు..

గతంలో 102లో 500 వాహనాలు ఉండాల్సి ఉండగా 300లోపే వాహనాలు అందుబాటులో ఉన్నా.. 500 వాహనాలకు బిల్లులు చెల్లించిన పరిస్థితి ఉందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి వాహనం ఎక్కడుందో, ఎప్పుడు బయలుదేరిందో, ఎక్కడికి వెళ్లిందో జీపీఎస్‌తో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

### ఎన్టీఆర్ వైద్యసేవలపై విమర్శలు అర్థరహితం, అవాస్తవం

ఎన్టీఆర్ వైద్యసేవలను ప్రభుత్వం నిలిపివేసిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. "ఆరోగ్యశ్రీ ఆగలేదు.. పేరు మాత్రమే ఎన్టీఆర్ వైద్యసేవగా మారింది" అని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 2019-24 మధ్య ఐదేళ్లలో ఎన్టీఆర్ వైద్యసేవల కింద సుమారు రూ.9 వేల కోట్లు ఖర్చు కాగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే సుమారు రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గతంలో ఏడాదికి సగటున 8.2 లక్షలమంది లబ్ధి పొందితే.. ప్రస్తుతం ఏడాదికి సగటున 14.5 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. "సేవలు ఆగిపోయాయని ఎలా అంటారు? ఖర్చు పెరిగింది.. లబ్ధిదారుల సంఖ్య కూడా పెరిగింది. మరి సేవలు నిలిచిపోయాయని చెప్పడం ఎలా సాధ్యం?" అని మంత్రి నిలదీశారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన సేవలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య, నర్సింగ్, పారామెడికల్ తదితర విభాగాల్లో సుమారు 12 వేల నియామకాలు చేపట్టామని మంత్రి తెలిపారు. సిబ్బంది అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ సేవలు పెరిగాయని చెప్పారు. నరసరావుపేట ఆసుపత్రిలో మేజర్ సర్జరీలు 3,248 నుంచి 4,321కు, ఎక్స్‌రేలు 14 వేల నుంచి 15,450కు, ఈసీజీలు 5,832 నుంచి 6,900కు పెరిగాయని వివరించారు.

### 'డీఎస్సీ'పై అనర్హులతో దుష్ప్రచారం

డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను మంత్రి సత్యకుమార్ ఖండించారు. నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఎవరైనా భావిస్తే ఆధారాలతో ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి లోకేష్ స్పష్టంగా చెప్పినప్పటికీ ప్రతిపక్షం ముందుకు రాలేదన్నారు. 'ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలతో చర్చకు రండి. డీఎస్సీ నియామకాలపై బహిరంగ చర్చకు ప్రభుత్వం సిద్ధం. నిజంగా బాధితులుంటే వారు ముందుకు రావాలి. అనర్హుల ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు' అని మంత్రి మండిపడ్డారు. కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో సదుపాయాలను మెరుగుపరుస్తోందని, దానికనుగుణంగా వైద్య సదుపాయాలను కూడా ప్రజలకు చేరువ చేసేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే అరవింద్ బాబు, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ జె విజయలక్ష్మి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### 300 వాహనాల ప్రారంభం

మంత్రి సత్యకుమార్ యాదవ్ నరసరావుపేటలో 50 వాహనాలు ప్రారంభించారు. దీనికి అనుగుణంగా జిల్లాల్లోనూ అంబులెన్సుల సేవలు (మొత్తం 300) అధికారులు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నరసరావుపేటలో నిర్వహణ సంస్థ ముఖ్య ప్రతినిధి రంగనాథబాబు నరసరావుపేటలో మాట్లాడుతూ వాహనాలను తయారు చేసిన సంస్థ ద్వారానే అంబులెన్సులకు మరమ్మతులు, ఇతర చర్యలు ఉండేలా ఒప్పందాన్ని చేసుకున్నామని చెప్పారు. దీనివల్ల తమ సర్వీసులకు ఎటువంటి అవరోధం ఏర్పడదని తెలిపారు. ఇదిలావుంటే, ఏరియా ఆసుపత్రి నుంచి ఎమ్మెల్యే అరవింద్ బాబు ఇంటివరకు మంత్రి స్వయంగా అంబులెన్సు నడపడం స్థానికులను ఆకట్టుకుంది.






ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థ బలంగా ఉంటేనే ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది. చట్టాల రూపకల్పన నుంచి కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి వరకు, న్యాయవాదుల సంక్షేమం నుంచి డిజిటల్ న్యాయ పాలన వరకు ప్రతి అంశంలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో లా శాఖలో విస్తృత మార్పులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో "స్వర్ణాంధ్రప్రదేశ్-2047" విజన్‌కు అనుగుణంగా వేగవంతమైన, పారదర్శకమైన, ప్రజలకు అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. న్యాయ వ్యవస్థను ఆధునీకరించడం, కోర్టుల సామర్థ్యాన్ని పెంచడం, న్యాయవాదులకు భరోసా కల్పించడం, చట్టాలను కాలానుగుణంగా మార్చడం వంటి అనేక రంగాల్లో రెండేళ్లలో గణనీయమైన పురోగతి సాధించింది.

# సత్వర న్యాయం... సమర్థ పాలన

### లా శాఖలో సంస్కరణలకు కొత్త ఊపు

గత రెండేళ్లలో చట్టాల రూపకల్పన, సమీక్ష, ప్రభుత్వ నిర్ణయాలకు న్యాయబద్ధత కల్పించడంలో లా శాఖ కీలక పాత్ర పోషించింది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మొత్తం 70 చట్టాలు, 18 ఆర్డినెన్సులను రూపొందించడంతో పాటు వాటి తెలుగు అనువాదాలను సిద్ధం చేసి ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వం తీసుకునే ప్రతి కీలక నిర్ణయం చట్టబద్ధంగా, పారదర్శకంగా అమలయ్యేలా లా శాఖ సమర్థవంతంగా పనిచేసింది. అంతే కాకుండా సుమారు 10,750 ప్రభుత్వ ఫైళ్లను నిర్ణీత గడువులో పరిష్కరించి పరిపాలనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచింది.




### ఈ-కోర్టులతో డిజిటల్ న్యాయ పాలన

సాంకేతికతను న్యాయ వ్యవస్థలో సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం ఈ-కోర్టుల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చింది. కోర్టుల నిర్వహణను డిజిటలైజ్ చేయడం, కేసుల సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడం, న్యాయ ప్రక్రియలను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్ అమలును బలోపేతం చేయడానికి అదనంగా 305 పోస్టులను మంజూరు చేయడం ద్వారా సాంకేతిక సేవలను మరింత విస్తరించింది. డిజిటల్ న్యాయ పాలనతో ప్రజలకు సమయం, వ్యయం రెండూ ఆదా కావడంతో పాటు న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందే పరిస్థితి ఏర్పడుతోంది.

### కోర్టుల మౌలిక వసతులకు భారీ ప్రాధాన్యం

త్వరిత న్యాయ సేవలు అందించాలంటే కోర్టుల మౌలిక వసతులు బలోపేతం కావాల్సిందేనని భావించిన ప్రభుత్వం గత రెండేళ్లలో ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా కోర్టుల భవనాల నిర్మాణం, విస్తరణ, ఆధునీకరణ కోసం రూ.216 కోట్ల వ్యయంతో అనుమతులు మంజూరు చేసింది. కోర్టుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంది. రాబోయే కాలంలో కొత్త కోర్టుల ఏర్పాటు ద్వారా కేసుల పరిష్కార వేగాన్ని మరింత పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం అండ

న్యాయ వ్యవస్థ బలోపేతానికి న్యాయవాదుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. విధి నిర్వహణలో మరణించిన 1,173 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ.46.92 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. యువ న్యాయవాదులకు ప్రోత్సాహంగా "న్యాయ మిత్ర" పథకంలో స్టైఫండ్‌ను నెలకు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచింది. దీంతో న్యాయవాద వృత్తిలోకి కొత్తగా అడుగుపెట్టే యువతకు ఆర్థిక భరోసా లభిస్తోంది.


### ప్రభుత్వ న్యాయ వ్యవస్థకు మరింత బలం

ప్రభుత్వ తరపున సమర్థవంతమైన న్యాయవాదాన్ని అందించేందుకు 263 మంది ప్రభుత్వ న్యాయాధికారులను నియమించి వారికి రూ.31.58 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించింది. అలాగే 86 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ల గౌరవ వేతనాలను 25 శాతం పెంచింది. స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనాలు, ఇతర భత్యాలను కూడా పెంచడం ద్వారా న్యాయ సేవల నాణ్యతను మెరుగుపరిచింది. అదనంగా 216 మంది పారా లీగల్ వలంటీర్ల నియామకానికి రూ.5.91 కోట్లు కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో కూడా న్యాయ సేవలు ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టింది.

### హైకోర్టు బలోపేతానికి కీలక చర్యలు

రాష్ట్ర హైకోర్టు సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. లా ఆఫీసర్ల ఉద్యోగ విరమణ వయసును 60 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం ద్వారా వారి అనుభవాన్ని మరింత కాలం వినియోగించుకునే అవకాశం కల్పించింది. హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచింది. అదనంగా హైకోర్టు నిర్వహణ, ఈ-కోర్టుల అమలు, న్యాయ సేవల విస్తరణ కోసం కొత్త పోస్టులను మంజూరు చేసింది. ఇవన్నీ న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా తీసుకున్న కీలక నిర్ణయాలుగా నిలిచాయి.

## కూటమి ప్రభుత్వ హయాంలో న్యాయ శాఖలో సమగ్ర సంస్కరణలు







### ప్రజలకు మరింత చేరువగా న్యాయ వ్యవస్థ

ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మారింది. అందులో భాగంగా పరిపాలనలో పారదర్శకత, కేసుల వేగవంతమైన పరిష్కారం, డిజిటల్ సేవల విస్తరణ, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోంది. న్యాయ పాలనలో సాంకేతికత వినియోగాన్ని పెంచడం వల్ల కేసుల నిర్వహణ మరింత సులభతరమవుతుండగా, ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతున్నాయి.

### 2026-27... మరింత బలోపేతమైన న్యాయ వ్యవస్థ దిశగా

రాబోయే సంవత్సరానికి ప్రభుత్వం మరింత ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1,770 మంది సిబ్బంది నియామకం, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు, ఈ-కోర్టుల విస్తరణ, డిజిటల్ న్యాయ సేవల మరింత అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనుంది. కోర్టుల మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు న్యాయ సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించే కార్యాచరణను సిద్ధం చేసింది.

### స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యానికి బలమైన పునాది

గత రెండేళ్లలో లా శాఖ అమలు చేసిన సంస్కరణలు కేవలం పరిపాలనా మార్పులు మాత్రమే కాదు... ప్రజల జీవితాలను ప్రభావితం చేసే నిర్మాణాత్మక మార్పులు. చట్టాల ఆధునికీకరణ, కోర్టుల బలోపేతం, డిజిటల్ న్యాయపాలన, న్యాయవాదుల సంక్షేమం, పారదర్శక పరిపాలన వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలు న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాయి. "స్వర్ణాంధ్రప్రదేశ్-2047" లక్ష్య సాధనలో సమర్థవంతమైన న్యాయ పాలన కీలక పాత్ర పోషిస్తుందనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన, అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థను అందించాలనే దిశగా ఈ రెండేళ్లలో వేసిన అడుగులు భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి.

## కాలానుగుణ చట్టాలతో ప్రజలకు ఉపశమనం

కాలం చెల్లిన చట్టాలను సవరించడం, ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న నిబంధనలను తొలగించడం ద్వారా న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం 19 చట్టాలను సమగ్రంగా సమీక్షించింది. ఇందులో 16 చట్టాల్లో ఉన్న వివక్షాత్మక, కాలానుగుణంగా ఉపయోగం లేని నిబంధనలను తొలగించింది. అదే సమయంలో వ్యాపారాలు, పరిశ్రమలు, సాధారణ ప్రజలకు అనుకూలంగా 'ఆంధ్రప్రదేశ్ జనవిశ్వాస్ చట్టం-2026' రూపొందించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసింది.






**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● కృష్ణాపురం - పొందూరు మధ్య రూ.1.75 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆమదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలో రహదారి సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలోని కృష్ణాపురం గ్రామం నుంచి పొందూరు పట్టణానికి రూ. 1.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రహదారిని మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలతో అనుసంధానించే రహదారులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కృష్ణాపురం నుంచి పొందూరు పట్టణానికి రాకపోకలు సాగించే ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఈ నూతన బీటీ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రహదారి పరిస్థితుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రూ. 1.75 కోట్ల నిధులతో నూతన రహదారిని నిర్మించినట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రహదారి నిర్మాణం చేపట్టామని, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి వల్ల వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించడంతో పాటు విద్య, వైద్యం, వ్యాపారం తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని రహదారి అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. తమ గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# లాంఛనంగా 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రారంభం

**● గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు ఉచిత రవాణా సేవలు**

**● ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజులతో కలిసి ప్రారంభించిన జేసీ జి. విద్యాధరి**



విశాఖపట్నం (చైతన్యరథం): గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు మాతా-శిశు ఆరోగ్య సంరక్షణను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న '102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను మంగళవారం జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి లాంఛనంగా ప్రారంభించారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భాగస్వామ్యమై జెండా ఊపి వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... మాతా - శిశు మరణాల రేటును తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం, ప్రసవానంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడం, పేద కుటుంబాలపై రవాణా వ్యయ భారాన్ని తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలను, వారి నవజాత శిశువులను ఇద్దరు సహాయకులతో కలిసి పూర్తిగా ఉచితంగా ఇంటి వద్దకు చేర్చే పోస్ట్‌నేటల్ డ్రాప్‌బ్యాక్ సౌకర్యాన్ని '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' ద్వారా అందిస్తున్నట్లు వివరించారు.

**రియల్ టైం జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ**

ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వాహనాల్లో రియర్ సీట్ బెల్టులు, ఎయిర్‌బ్యాగ్‌లు, అగ్నిమాపక పరికరాలు, ఎయిర్ కండీషనింగ్, మొబైల్ ఛార్జింగ్ సదుపాయం, హ్యాండ్ శానిటైజర్, టిష్యూ పేపర్లు, డస్ట్‌బిన్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రియల్‌టైమ్ జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, అత్యవసర పరిస్థితుల్లో కాల్ సెంటర్‌కు సమాచారం చేరవేసే ఎమర్జెన్సీ అలర్ట్ స్విచ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# సాలూరులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం... పాల్గొన్న మంత్రి గుమ్మడి



సాలూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోని గిరిజనులకు మేలు జరుగుతోందని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. గిరిజనులకు మేలు చేసేందుకు నాడు జీవో 3 తీసుకువచ్చారని.. గత ప్రభుత్వ నిర్వాహకంతో జీవో 3 రద్దు అయిందన్నారు. దానికి ప్రత్యామ్నాయ జీవోను కూడా మళ్లీ చంద్రబాబు తీసుకొస్తారన్నారు. సాలూరు పట్టణంలో మంత్రి ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. మంత్రి నివాసం నుంచి జాతీయ రహదారి మీదుగా తహసీల్దార్ కూడలి వరకు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని ర్యాలీ చేశారు. గిరిజన వాయిద్యాలు నడుమ థింసా, కోలాటం నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులు లయబద్ధంగా స్టెప్పులేస్తూ ముందుకు సాగారు. అనంతరం మంత్రి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ అంబులెన్స్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిబిడ్డ అంబులెన్స్ ఎక్స్ప్రెస్ వాహనాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం ప్రారంభించారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి ప్రభుత్వం కొత్తగా తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు మంజూరు చేయగా, ఆసుపత్రి ఆవరణలో కొత్త వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ఆసుపత్రిలో కాన్పునిచ్చిన ఒక బాలింతరాలని, నవజాత శిశువుతో కలిసి ఎక్ర్పెస్‌లో ఎక్కించి. తగు ఆరోగ్య సూచనలు ఇచ్చి వారి ఇంటికి సాగానంపారు. అంతకుముందు బాలింతలతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్పొరేట్ ఆస్పత్రికి మించి నాణ్యమైన వైద్య సేవలను చంద్రబాబు ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉద్బోదించారు. ఉచితంగా అందుతున్న నాణ్యమైన వైద్య సేవలతో తల్లులకు బిడ్డలకు పూర్తి రక్షణ కలుగుతుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు.

# గిరిజన ఎమ్మెల్యే అంటే అంత చిన్నచూపా?

**● మాజీ మంత్రి పుష్ప శ్రీవాణిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తోయక**



పార్వతీపురం (చైతన్యరథం): కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణి ఇటీవల స్థానిక గిరిజన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీన్ని ఖండిస్తూ కూటమి నాయకులు మంగళవారం కురుపాం కోటలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కన్నీళ్లు పెట్టుకున్నారు. మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణి ఇటీవల ఓ సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ.. గిరిజన ఎమ్మెల్యే అంటే అంత చిన్న చూపా అంటూ పుష్ప శ్రీవాణిని ప్రశ్నించారు. తీరు మార్చుకోకపోతే గిరిజనులతో కలిసి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాజకీయాల్లో గిరిజనుల పట్ల వివక్ష, చిన్నచూపు ప్రదర్శించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, గిరిజనులను తక్కువ చేసి మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమం చూడలేకే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ఉనికిని కాపాడుకోవడానికి డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు, ర్యాలీలు, దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు.

**కురుపాంలో ఇంటింటి ప్రచారం**

మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం కురుపాం మండల కేంద్రంలో మంగళవారం నాడు "రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కె.వి.కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలు చూపుతున్న విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, అప్పలకొండ, సుకేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై ఆరోపణలు నిరూపించండి

**● బహిరంగ చర్చకు మేము సిద్ధం.. వైసీపీ సిద్ధమా? : రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**




పాడేరు (చైతన్యరథం): మెగా డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని, మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని.. వైసీపీ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో మెగా డీఎస్సీ పోస్టులను భర్తీ చేసిందన్నారు. నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారమే నిర్వహించామని తెలిపారు. అభ్యర్థుల అభ్యంతరాలు, రిజర్వేషన్లు, సర్టిఫికెట్ వెరిఫికేషన్, గ్రీవెన్స్ వంటి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తుది ఎంపికలు చేపట్టామని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాలు రావడం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు, విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీని కూడా సక్రమంగా నిర్వహించలేని వారు.. కూటమి ప్రభుత్వం తక్కువ సమయంలో వేలాది ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది నిరుద్యోగ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం బలమైన పునాది వేసిందని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు, పాండురంగస్వామి, టీడీపీ నాయకులు త్రినాథ్, బాలకృష్ణ రాజు, మహిళా నాయకులు దీనకుమారి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఏలూరే... కూటమి పాలనకు నిదర్శనం

**●వైసీపీ అలజడులకు ప్రజలే బుద్ధి చెబుతారు : ఎమ్మెల్యే చంటి**



ఏలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని వైసీపీ నేతలు ప్రజల్లో అలజడి సృష్టించేందుకు విధ్వంసక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. టీడీపీ నిర్వహిస్తున్న 'రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా ఏలూరు 25వ డివిజన్ శనివారపుపేటలో శనివారం ఆయన పాల్గొన్నారు. అమరావతి సర్కిల్ నుంచి సైకిల్‌పై శనివారపుపేటకు చేరుకుని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సిద్ధి వినాయక ఆలయంలో పూజలు నిర్వహించి, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక చేనేత పరిశ్రమను సందర్శించి నేత కార్మికులతో మాట్లాడటంతో పాటు స్వయంగా మగ్గం నేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తోందని చంటి తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఏలూరుకు సుమారు రూ.7 కోట్ల సాయం అందించినట్లు చెప్పారు. పేదలకు 10 హౌసింగ్ లోన్లు మంజూరు చేయించే చర్యలు చేపట్టామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు రాజకీయ అలజడులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థులు లేకుండా ధర్నాలు, అనుమతి లేకుండా బైక్ ర్యాలీలు నిర్వహించడం సరికాదన్నారు. ప్రజా ప్రశాంతతకు భంగం కలగకూడదనే ఉద్దేశంతోనే టీడీపీ సంయమనంతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.

## మెడికో ప్రియాంక కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం : బొడ్డు వెంకటరమణ చౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం ఏవీ అప్పారావు రోడ్డులోని ప్రసాదిత్య మాల్ వద్ద ఇటీవల చోటుచేసుకున్న మెడికో ప్రియాంక ఘటనపై మోరంపూడి సమీపంలోని గన్నీస్ శుభమస్తు ఫంక్షన్ హాల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, రూడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ... మెడికో ప్రియాంక మృతి తీవ్రంగా కలచివేసిందని, ఆమె కుటుంబానికి కూటమి ప్రభుత్వం, పార్టీ నాయకత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ప్రియాంక కుటుంబం పడుతున్న బాధను మాటల్లో చెప్పలేమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, కూటమి నాయకత్వం వారి వెన్నంటే ఉంటుందని స్పష్టం చేశారు. మెడికో ప్రియాంక మృతికి సంతాపంగా కూటమి నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ప్రియాంక కుటుంబ సభ్యులకు బొడ్డు వెంకటరమణ చౌదరి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సాగర్‌మాల స్టార్టప్, ఇన్నోవేషన్ కార్యక్రమంలో ఏపీకి ప్రాధాన్యత

**●రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వెల్లడి**



న్యూఢిల్లీ / కాకినాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర రంగంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, పోర్ట్ కార్యకలాపాల ఆధునీకరణపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ కీలక వివరాలను వెల్లడించింది. కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానమిస్తూ, సాగర్‌మాల స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ ఇనిషియేటివ్ (S2I2)ను 2025 మార్చి 19న దేశంలో సముద్ర రంగానికి సంబంధించిన ఆవిష్కరణలు, ఔత్సాహికతను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు మారిటైమ్ ఇండియా ఫౌండేషన్ (MIF)ను నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం కింద ఐఐటీ మద్రాస్, ఐఐటీ బాంబే, ఐఐటీ ఖరగ్‌పూర్, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ-చెన్నైలో మారిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసి, స్టార్టప్‌లకు సాంకేతిక అభివృద్ధి, పరీక్షలు, సామర్థ్య పెంపు, పైలట్ ప్రాజెక్టులు, వాణిజ్య స్థాయికి తీసుకెళ్లేందుకు సహకారం అందిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. అలాగే, MAR-a-THON పేరుతో దేశంలోనే తొలి మారిటైమ్ హ్యాకథాన్‌ను నిర్వహించినట్లు కేంద్రం వెల్లడించింది. ఇందులో దేశవ్యాప్తంగా స్టార్టప్‌ల నుంచి 330 దరఖాస్తులు అందగా, పోర్ట్ మౌలిక వసతులు, స్మార్ట్ పోర్ట్ ఆపరేషన్స్, సమగ్ర లాజిస్టిక్స్, గ్రీన్ మారిటైమ్ రంగం, భద్రత, షిప్‌బిల్డింగ్ వంటి ఆరు కీలక రంగాల్లో సమస్యలకు పరిష్కారాలను ఆహ్వానించారు. అనంతరం 36 స్టార్టప్‌లను 40 ప్రాజెక్టుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు.

## రైతులకు రాజముద్ర ఉన్న పాసు పుస్తకాలు అందిజేసిన ఎమ్మెల్యే వరుపుల

రౌతులపూడి (చైతన్యరథం): రాజముద్రతో ఉన్న పాసు పుస్తకాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం రైతులకు అందజేశారు. రౌతులపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద దబ్బాది, రౌతులపూడి, బలరాంపురం, ఉప్పంపాలెం, ఎస్.అగ్రహారం, శృంగవరం, ధార జగన్నాథపురం గ్రామాలకు చెందిన రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అర్హులైన కుటుంబాలకు మార్కెట్ ధర కంటే తక్కువకే సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని బలరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.7 లక్షలతో గంగవరంలో కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. కూటమి నాయకులు బాబీ, సత్యనారాయణ, చంద్రమౌళి, సాంబశివ రావు, భాస్కరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో తల్లి - బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన మంత్రి గుమ్మిడి



సాలూరు (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం, భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సాలూరు ఏరియా హాస్పిటల్‌కు 102 తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం అందుబాటులోకి రావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని తల్లులు, బిడ్డలకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అనంతరం తల్లీ--బిడ్డలను ఉచితంగా, సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఆసుపత్రికి రవాణా సౌకర్యం కల్పించడం ఈ సేవల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాకు మొత్తం 10 తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. ఇందులో సాలూరుకు 1, పార్వతీపురానికి 6, సీతంపేటకు 2, పాలకొండకు 1 వాహనం కేటాయించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా కొండలు, మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు రవాణా ఇబ్బందులు లేకుండా తల్లీ--బిడ్డలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ వాహనాలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి తెలిపారు. గిరిజన తల్లులు, బిడ్డల ఆరోగ్య భద్రత కోసం ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "గిరిజన ప్రాంతంలో పుట్టే ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలి... ప్రతి గిరిజన తల్లికి వైద్యం అందుబాటులో ఉండాలి. మారుమూల ప్రాంతంలో ఉన్నా వైద్య సేవలకు దూరం కాకూడదు. తల్లీ--బిడ్డల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది" అని మంత్రి స్పష్టం చేశారు.

## వైద్య విద్యార్థిని ప్రియాంక కేసు నిందితులపై కఠిన చర్యలు

**● బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన కూటమి నేతలు**



రాజమహేంద్రవరం: వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారని రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ప్రియాంక మృతి ఘటనను ప్రత్యేక కేసుగా పరిగణించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని ఆమె తండ్రి వెంకటేష్ కోరారని తెలిపారు. ఆయన ఆవేదనను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాజమహేంద్రవరంలో కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. ప్రియాంక కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ప్రియాంక మృతి ఘటన చాలా బాధాకరమని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. నిందితులకు ఎట్టిపరిస్థితుల్లోనూ కఠిన శిక్ష పడాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించి సమగ్ర దర్యాప్తు చేయిస్తామన్నారు. ఈ ఘటన వివరాలు తొలుత బయటకు ఎందుకు రాలేదో విచారిస్తామని చెప్పారు. తెదేపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు రెండు గంటల పాటు సమీక్షించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ప్రియాంక కుటుంబానికి రూ.10 లక్షల ఆస్పత్రి ఖర్చు, రూ.20 లక్షల పరిహారం ప్రభుత్వం అందించిందన్నారు. ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారని, నిందితులు తప్పించుకోకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించారని చెప్పారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## గత మూడేళ్లలో 21,286 కోట్ల విలువైన వర్జీనియా పొగాకు ఎగుమతి

**●పొగాకు ఉత్పత్తి, ఎగుమతుల్లో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశంగా భారత్**

**●అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడి ధరల్లో హెచ్చుతగ్గులు : ఏలూరు ఎంపీతో కేంద్ర వాణిజ్య మంత్రి**



ఢిల్లీ/ఏలూరు (చైతన్యరథం): గత మూడేళ్లలో దేశం నుంచి 21,286 కోట్ల విలువైన 4,45,321 మెట్రిక్ టన్నుల వర్జీనియా పొగాకు ఎగుమతులు జరిగినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు ధరలు, ఎగుమతులపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. FCV పొగాకు ఎగుమతుల పరిమాణం పరంగా 8.19%, విలువ పరంగా 31.20% పెరిగాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో, 2025-26 పంట కాలానికి, ప్రస్తుతం వేలంపాటలు జరుగుతున్నాయని చెప్పిన కేంద్ర మంత్రి, పొగాకు బోర్డు నిర్వహించే పారదర్శక ఎలక్ట్రానిక్ వేలం ద్వారా ధరల నిర్ధారణ జరుగుతుందన్నారు. అయితే ఈ ధరల హెచ్చుతగ్గులు అనేవి అంతర్జాతీయ డిమాండ్, సరఫరాల ఆధారంగా నిర్ణయించబడతాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. గత మూడేళ్లలో పంట పరిమాణం 2023-24 పంట సంవత్సరంలో 181.02 మిలియన్ కేజీలు ఉండగా, 2025-26 నాటికి 240.64 మిలియన్ కేజీలకు పెరగటంతోబాటు, సగటు ధర కిలోకు రూ.225 నుండి రూ. 288.65కు పెరిగిందని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు అస్థిరంగా ఉన్నప్పటికీ, భారతదేశం FCV పొగాకును ఎగుమతి చేసే అగ్రగామి దేశాలలో ఒకటిగా కొనసాగుతోందని, 127కు పైగా దేశాలకు పొగాకు ఎగుమతులు చేస్తూ, పరిమాణం పరంగా పొగాకు ఉత్పత్తి, ఎగుమతుల్లో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశంగా ఉందన్నారు. గత పదేళ్లలో భారతదేశం నుంచి వర్జీనియా పొగాకు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల ఎగుమతులు మొత్తంగా రూ. 6,450.66 కోట్ల (240.93 మిలియన్ కిలోలు) నుండి రూ. 17,192.04 కోట్ల (368.85 మిలియన్ కిలోలు)కు పెరగగా, పరిమాణం పరంగా 53.10%, విలువ పరంగా 166.51% పెరుగుదల నమోదైనట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ప్రతి ప్రాంతానికీ మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోండి

**●సంగడిగుంటలో కమిషనర్‌తో కలిసి ఎమ్మెల్యే నసీర్ క్షేత్రస్థాయి పర్యటన**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా ఎమ్మెల్యే నసీర్ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. సంగడిగుంట ప్రాంతంలో మంచినీటి సమస్య ఉందని తెలియడంతో గురువారం నగర కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. స్థానిక ప్రజలకు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ కు స్వయంగా వివరించారు. మంచినీళ్ల లేక ఎలాంటి అవస్థలు పడుతున్నారో తెలియజేశారు. వెంటనే మంచినీటి సమస్య లేకుండా చేయాలని కమిషనర్ కు సూచించారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని తెలిపారు. శానిటేషన్ సక్రమంగా ఉండటం లేదని, సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, దీనిపై పర్యవేక్షణ అవసరమని చెప్పారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి ఇబ్బందులు నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని, యజమానులకు వెంటనే నోటీసులు ఇవ్వాలని సూచించారు. పీకలవాగు స్ట్రోమ్ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసి ఆరు, ఏడు వార్డుల్లో మురుగు సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో డ్రెయిన్లను ఎమ్మెల్యే నసీర్ స్వయంగా కమిషనర్ చూపించి ప్రజల సమస్యలను వివరించారు. కొద్దిపాటి వర్షానికే సంగడిగుంట, కబాడీగూడెం ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య తలెత్తుతోందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టామని చెప్పారు. అవసరమైన చోట మంచినీటి ట్యాంక్ ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. దీంతోపాటు మురుగు శాశ్వత నివారణకు కార్యాచరణ ద్వారా పనులు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని, కనీవినీ ఎరుగని రీతిలో చేపట్టామని చెప్పారు.

**రూ.1.35 కోట్లతో ఔట్ ఫాల్ డ్రెయిన్ కు శంకుస్థాపన**

స్థానిక జామియానగర్ గొట్టాల రోడ్డు రూ.1.35 కోట్లతో ఔట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంలో మురుగు నీటి సమస్య లేకుండా చేసేందుకు ముందడుగు వేశామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను వేగవంతం చేపడతామని చెప్పారు.

## ఇంటింటికీ తెలుగుదేశానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన

**●చిలకలూరిపేట 33వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను వివరిస్తూ, తెలుగుదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని 33వ వార్డులో పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రభుత్వ పనితీరుపై ప్రజల మనోగతం తెలుసుకున్నారు. వారు తెలియచేసిన సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం రూ.9 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ప్రధాన పక్షమైన తెలుగుదేశం చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతంలో పార్టీ శ్రేణులతో పాటు. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులు కూడా కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి విజయాలు, రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, నిరంతరం అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు.

**ట్రాక్టర్లు ప్రారంభించిన ప్రత్తిపాటి..**

33వ వార్డులో కార్యక్రమానంతరం ప్రత్తిపాటి.. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.22 లక్షలతో కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్లను ప్రారంభించారు. చెత్తసేకరణ వాహనాల నిర్వహణలో అశ్రద్ధ పనికిరాదని, డ్రైవర్లు, మున్సిపల్ సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన : ఎమ్మెల్యే కాగిత



బంటుమిల్లి (చైతన్యరథం): బంటుమిల్లి మండలం బర్రిపాడు గ్రామంలో నిర్వహించిన “ఇంటింటికీ తెలుగుదేశం (డోర్‌టుడోర్)” కార్యక్రమంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పెడన నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఆషా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం” కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికీ వెళ్లి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పెడన నియోజకవర్గంలో రెండేళ్లలో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ అందించారు. కూటమి కార్యకర్తలు ఉత్సాహంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల ఆదరణతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## తెనాలిలో మెగా డీఎస్సీ విజేతల ర్యాలీ

తెనాలి (చైతన్యరథం): గుంటూరు జిల్లా తెనాలిలో మెగా డీఎస్సీ విజేతలు ర్యాలీ నిర్వహించారు. చినరావూరు పార్కు నుంచి గాంధీ చౌక్ వరకూ ఈ ప్రదర్శన కొనసాగింది. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విమర్శలపై టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈర్యాలీ చేపట్టారు. తమ కష్టాన్ని అవమానించేలా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ అత్యంత పారదర్శకంగా, నిబంధనల మేరకు జరిగిందన్నారు. అతి తక్కువ సమయంలో ప్రభుత్వం డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు.

## 50వ డివిజన్‌లో డోర్ టు డోర్ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్‌లోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను కలుసుకున్నారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామని, డివిజన్ అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టేందుకు కృషి చేస్తామని పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్దా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ అధ్యక్షులు కుప్పుల అరుణ శ్రీ గంగాధర్, ఎన్టీఆర్ జిల్లా బీసీ కార్యదర్శి యాట్ల ప్రసాద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వరరావు, వీర్ల వాసు, సుంకర శివ, కందుబోతు శ్రీను, రమాదేవి, మోబినా తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం దారుణం

**●ఫలితాలు వచ్చినప్పుడు అభినందనలు.. ఇప్పుడు బోగస్ అంటూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగమేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. డీఎస్సీ ఫలితాలు విడుదలైన వెంటనే తెనాలి మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఉత్తమ ఫలితాలు సాధించారని వైసీపీ నాయకులే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి అభినందనలు తెలిపారని గుర్తుచేశారు. అప్పుడు డీఎస్సీ ప్రక్రియపై ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయకుండా, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం అదే డీఎస్సీని బోగస్‌గా చిత్రీకరించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల పేరుతో మోసం జరిగిందని, డీఎస్సీ నిర్వహణ విషయంలో కాలయాపన తప్ప మరోటి చేయలేదని విమర్శించారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో మెగా డీఎస్సీ ని పారదర్శకంగా నిర్వహించి వేలాది మంది యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. విద్యారంగ సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాయని గళ్ళా మాధవి కొనియాడారు. నిరుద్యోగ యువత ఆశలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు నమ్మరని అన్నారు. తమ పార్టీకి చెందిన వ్యక్తులు ఎంపికైతే గొప్పలు చెప్పుకుని, ఇప్పుడు అదే డీఎస్సీని బోగస్‌గా విమర్శించడం వైసీపీ నాయకుల రాజకీయ అవకాశవాదానికి పరాకాష్ట అని విమర్శించారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకుని, అసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలని వైసీపీ నేతలకు హితవు పలికారు.

## తాడికొండలో ఇంటింటికి టీడీపీ... పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



తాడికొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “డోర్ టు డోర్ – ఇంటింటికీ” కార్యక్రమాన్ని తాడికొండ మండలం రావెల గ్రామంలో తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల లబ్ధి వారికి అందుతున్నదా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధైర్యముంటే నెల్లూరులో బహిరంగ చర్చకు రండి

**● వైసీపీ నేతలకు నుడా చైర్మన్ కోటంరెడ్డి సవాల్**



నెల్లూరు (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, రౌడీయిజం, అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని కాపాడి, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అద్భుతంగా ప్రగతి పథంలో నడుస్తుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నారా లోకేష్ చొరవతో డీఎస్సీ ద్వారా 16,000 పైచిలుకు టీచర్ పోస్టులను ప్రకటించి భర్తీ చేస్తుంటే కర్నూలులో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఉత్సాహంతో వేడుకలు చేసుకున్నారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తమకు కనీసం ఎన్నికల్లో పోటీ చేసేందుకు మనుషులు కూడా దొరకరనే భయంతో వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఎలాంటి ఆధారాలు, పస లేని ఆరోపణలతో డీఎస్సీపై రెండుసార్లు కోర్టుకు వెళ్లి భంగపడ్డారని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్ బొమ్మల క్యాలెండర్ ఇచ్చి నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిందని, ఐదేళ్ల పాలనలో ఒక్క ఫ్యాక్టరీ లేదా రూపాయి పెట్టుబడి కూడా తేలేకపోయిందని దుయ్యబట్టారు... నాడు పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని పరిపాలించి, హత్యలను ప్రోత్సహించి, తమపై 64 అక్రమ కేసులు పెట్టిన చరిత్ర వైకాపాదని మండిపడ్డారు. ఈ రోజు కాకాణి గోవర్ధన్‌రెడ్డి వంటి నేతలు అరెస్టులు, ధర్నాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ నాయకులు 30 ఏళ్ల లోపు యువతతో జెన్-జి పేరుతో చేస్తున్న నిరాహార దీక్షల్లో రాజానాల, నాగభూషణం, మొక్కాంబాల, ధూళిపాళ్ల వంటి పాత ముఖాలు తప్ప ఒక్క నిరుద్యోగి గానీ, టీచర్ గానీ కనపడలేదని ఎద్దేవా చేశారు. చివరికి ఆందోళనల్లో వెంకటేశ్వరస్వామి గోవింద నామాలను కూడా వక్రీకరించి పాటలు పాడారని, గతంలో స్వామితో పెట్టుకున్న నాయకులు ఎలా నాశనమయ్యారో తెలుసుకోవాలని హెచ్చరించారు. మరోవైపు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, నెల్లూరు కిసాన్ సెజ్‌లో సుమారు 6,000కోట్ల అంచనా వ్యయంతో టాటా పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన జరగబోతోందని, మరో 8,000 ఉద్యోగాల భర్తీకి లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని స్పష్టం చేశారు. చివరగా, వైసీపీ మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్ రెడ్డిలు తమ హయాంలో జిల్లాకు ఒక్క ఫ్యాక్టరీ అయినా తెచ్చారా అని నిలదీశారు. లోకేష్ భాషపై విమర్శలు చేసే కాకాణి ఇంగ్లీషులోనో, తమిళంలోనో మాట్లాడగలరా అని ప్రశ్నించారు. లోకేష్‌కి వైసీపీ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయ లబ్ధి కోసం గోవింద నామాలు వాడుకోవటం అపచారం

**● వైసీపీ తీరుపై మండిపడ్డ నెల్లూరు మహిళలు... 24 గంటల ఉపవాస దీక్ష**



నెల్లూరు (చైతన్యరథం): నిరసనల ముసుగులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్యమతస్థులతో కలిసి గోవిందనామాలను కించపరచడాన్ని నిరసిస్తూ నెల్లూరులో తెలుగు మహిళలు ఆందోళనకు దిగారు. నగర టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కపిర రేవతి ఆధ్వర్యంలో సంతపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేని మహిళలు సైతం పెద్దసంఖ్యలో దీక్షలో పాల్గొని తమ నిరసన తెలిపారు. హిందూ ధర్మాన్ని కాపాడండి, అన్యమతస్థులతో గోవింద నామాలను కించపరచకండి అంటూ ప్లకార్డులు చేతపట్టి నినాదాలతో హోరెత్తించారు. మంగళ వారం ఉదయం 9 గంటల నుండి రేపు ఉదయం 9 గంటల వరకు దీక్ష చేసి అనంతరం మహిళలతో కలిసి రంగనాయకులపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లి, గోవింద నామ స్మరణను పరిహాసం చేసిన పాపులకు మంచి బుద్ధి ప్రసాదించాలని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఆలోచనలు రాకుండా చేయాలని స్వామివారిని వేడుకోనున్నట్లు దీక్షలో పాల్గొన్న మహిళలు వెల్లడించారు. ఈసందర్భంగా మహిళా నేత కపీర రేవతి మాట్లాడుతూ... రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను వాడుకోవటం, హైందవుల మనోభావాలను కించరిచేలా గోవిందనామాలను జపిస్తూ డాన్సులు, కుప్పిగంతులతో వికారపు చేష్టలు చేయటాన్ని తప్పుపట్టారు. ధర్మ పరిరక్షణకై హిందూ సంఘాలు,హిందూ బంధువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

# బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా

ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ బియ్యం తగ్గింపు ధరల విక్రయ కేంద్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలపై నిత్యావసర సరుకుల ధరల భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే ఆగస్టు 1వ తేదీ నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. మార్కెట్లో ధరలు పెరుగుతున్న సమయంలో స్టీమ్ బియ్యం కిలో రూ.52, రా బియ్యం కిలో రూ.50కు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలు తగ్గింపు ధరల విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లలో, రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా బియ్యం అందించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# 2025 మెగా డీఎస్సీపై ఈ కుట్రలేంటి ? : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు

**●కందుకూరులో 2025 డీఎస్సీ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ ర్యాలీ... సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే**



కందుకూరు (చైతన్యరథం): 2025 మెగా డీఎస్సీపై వైసీపీ తప్పుడు ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులు కదం తొక్కారు. ఎంతో కష్టపడి ఉద్యోగాలకు ఎంపికైతే... తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కుట్రలు చేస్తారా? అంటూ వైసీపీ నేతలపై కన్నెర్ర చేశారు. 2025 మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు... కందుకూరులో మంగళవారం సాయంత్రం ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. వారికి మద్దతుగా వందలాదిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, యువత, మేధావులు, వివిధ వర్గాల ప్రముఖులు, సీనియర్ సిటిజన్లు, తరలివచ్చారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. కూటమి పార్టీల నేతలు కూడా ర్యాలీలో పాల్గొని ఉపాధ్యాయులకు సంఘీభావం తెలిపారు. ఉపాధ్యాయులతో రాజకీయాలు ఆడొద్దు, మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు, ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి, థాంక్యూ సీఎం సార్, థాంక్యూ లోకేష్ సార్, థాంక్యూ పవన్ కళ్యాణ్ సార్ అంటూ... పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం... మెగా డీఎస్సీ 2025 కు ఎంపికైన పలువురు ఉపాధ్యాయులు వైసీపీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు డీఎస్సీ కోసం ఎదురుచూసినా ఫలితంలేదని, తాను అధికారంలోకి రాగానే ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తానన్న జగన్ మాటలను నమ్మి మోసపోయామని పలువురు తమ అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా తెలియచేశారు. మెగా డీఎస్సీపై లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రకటించిన తర్వాతే తమలో ఆశలు చిగురించాయని పేర్కొన్నారు.

లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 16,300 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించాక... తామంత కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించామని చెప్పారు. తీరా ఉద్యోగాలలో జాయిన్ అయ్యాక, వైసీపీ వ్యవహరిస్తున్న తీరుతో ఎంతో బాధపడుతున్నామని అన్నారు.

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ...** డీఎస్సీని అడ్డుకునేందుకు వైసిపి 335 కేసులను వేసిందని గుర్తు చేశారు. అయితే ఆధారాలు లేకపోవడంతో కోర్టు వాటిని కొట్టేసిందన్నారు. మంత్ర లోకేష్ సారధ్యంలో డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, నిరుద్యోగులకు న్యాయం చేశారని కొనియాడారు.

# నెల్లూరు నగర ప్రజా సమస్యలపై తక్షణం స్పందించిన టీడీపీ నేత ధర్మవరం



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మెగా పైప్‌లైన్, యూజీడీ, రహదారి ప్యాచ్ వర్క్స్, తాగునీరు, లక్ష్మణ్ గుప్తా పార్కు మరమ్మతుల సమస్యలపై టీడీపీ బీజ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ గణేష్ కుమార్ తక్షణమే స్పందించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం, మంత్రి నారాయణ ఓఎస్డీ రాజాతో కలిసి సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్యాచ్ వర్క్స్ కారణంగా రహదారిపై రాళ్లు పేరుకుపోయి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న ప్యాచ్ వర్క్స్‌ను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని సూచించారు. మెగా పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి ప్రజలకు తాగునీరు త్వరగా అందేలా, యూజీడీ పనులను సమన్వయంతో పూర్తి చేసి రహదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లక్ష్మణ్ గుప్తా పార్కు మరమ్మతులు, రహదారి ప్యాచ్ వర్క్స్, యూజీడీ మరియు మెగా పైప్‌లైన్ పనులను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు.

# కష్టకాలంలో అండగా నిలిచిన సీఎంఆర్‌ఎఫ్ సహాయం : ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర



కనిగిరి (చైతన్యరథం): కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని 64 మంది లబ్ధిదారులకు రూ.40,03,016/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం కేవలం ఒక చెక్కు కాదు... కష్టకాలంలో కొండంత భరోసా అని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబం కన్నీటిని తుడిచేలా, "మీకు మేమున్నాం" అనే ధైర్యాన్ని అందిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజల కష్టం తన కష్టంగా భావించి... ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అడిగిన వెంటనే తమకు న్యాయం చేసిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి మరింత భరోసా...
# మార్కాపురంలో నూతన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ప్రారంభం



మార్కాపురం జిల్లా (చైతన్యరథం): తల్లీబిడ్డల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించేలా నూతన తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నూతన వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, జిల్లా డీఎంహెచ్ఓ తదితర అధికారులు పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సురక్షితమైన, వేగవంతమైన ఉచిత రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ సేవలకు ఆధునిక సాంకేతికతను జోడించి మరింత సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి తల్లి, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రతితల్లి ఆరోగ్యంగా.. ప్రతి బిడ్డ సురక్షితంగా" ఉండేలా ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.

# మట్టెంపాడు భూముల వ్యవహారంలో రాజీ లేదు: ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో అభివృద్ధి పనులకు ఊపందుకుంది. 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గ్రామంలో పర్యటించి రూ.1.30 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామస్తులకు తాగునీరు అందించేందుకు రూ.7.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్, రూ.60 లక్షల సైడ్ డ్రెన్లు, రూ.30 లక్షలతో నిర్మించిన ముస్లిం శ్మశానవాటిక ప్రహరీని ప్రారంభించారు. దీంతోపాటు రూ.10 లక్షల సిమెంట్ రోడ్డు, రూ.13.50 లక్షల సీసీ డ్రైన్, రూ.5.60 లక్షల మరో రోడ్డు, రూ.12.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో గ్రామానికి మంజూరైన రూ.90 లక్షల పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం టెండర్లు పిలిచి పూర్తి చేయించామని సోమిరెడ్డి తెలిపారు. తాళ్లపూడి పంచాయతీ పరిధిలో మూడు వాటర్ ట్యాంకులతో పాటు బీసీ, ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మించినట్లు చెప్పారు. ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారని, వెంటనే మంజూరు చేయిస్తానని తెలిపారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తల్లికి వందనం ద్వారా 948 మందికి రూ.1.10 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా 198 మందికి రూ.2.29 కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా 332 మందికి రూ.91 లక్షలు అందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 12 మందికి రూ.4.71 లక్షల సాయం అందించామని పేర్కొన్నారు.

**మట్టెంపాడు భూములపై రాజీ లేదు**

నెల్లూరు రూరల్ మండలం మట్టెంపాడులోని 480 ఎకరాల భూముల వ్యవహారంపై సోమిరెడ్డి తీవ్రంగా స్పందించారు. సుమారు 50 ఏళ్ల క్రితం సీలింగ్ కింద భూములను వదిలేసి పరిహారం పొందిన వారికి ఇప్పుడు వాటిపై హక్కులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎకరా రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు విలువ చేసే ఈ భూముల విలువ వందల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. కొందరు అధికారులను ప్రలోభపెట్టి భూములను దక్కించుకునేందుకు అనుకూలంగా ఉత్తర్వులు తెచ్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలన

**● భవన నిర్మాన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ**



తిరుపతి (చైతన్యరథం): నియోజకవర్గంలోని అవిలాల వద్ద నిర్మాణంలో ఉన్న తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాల కల్పనపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో సమగ్రంగా సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులో పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మీ మాట్లాడుతూ... పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఒకే వేదికపై సేవలు అందించే సమగ్ర కేంద్రంగా తిరుపతి పార్లమెంట్ నూతన కార్యాలయం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు, పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు, నాయకులు మరియు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే శాశ్వత కార్యాలయంగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముని రామయ్య, పార్లమెంట్ సెక్రెటరీ విజయ్ కుమార్, సోషియల్ మీడియా కోఆర్డినేటర్ రూపేష్ వర్మ పాల్గొన్నారు.

# కడప 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వ్యాన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి



కడప (చైతన్యరథం): కడప తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వ్యాన్లను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి మంగళవారం ప్రారంభించారు. కడప నగరంలోని ఎమ్మెల్యే నివాసం నందు గర్భిణులు, బాలింతలు మరియు నవజాత శిశువుల సురక్షిత ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' నూతన వ్యాన్లను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద బాలింతలకు, పసిపిల్లలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య రవాణా సేవలను ఉచితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం పొందిన అనంతరం బాలింతలను, శిశువులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు ఈ వ్యాన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మాతా శిశు,సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ సేవల విస్తరణ నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య... కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధి



నందికొట్కూరు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రజాదరణతో దూసుకుపోతోందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య వ్యాఖ్యానించారు. మంగళవారం జూపాడుబంగ్లా మండలం, జూపాడుబంగ్లా గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన "కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జయసూర్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా సుపరిపాలన అందించిందన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని చెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పనలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు. నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని తెలిపారు. అనంతరం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి

**●విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్**

**●కష్టాలను అధిగమించి ఉన్నత శిఖరాలకు చేరాలి**

**●బేటీ బచావో--బేటీ పడావో" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత**



పుట్టపర్తి (చైతన్యరథం): బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, వాటిని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో మంగళవారం "బేటీ బచావో– బేటీ పడావో"లో భాగంగా నిర్వహించిన "బాలికే భవిష్యత్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం బాలికలు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుకు సంబంధించి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపడకూడదని బాలికలకు సూచించారు. నేడు దేశంలో మహిళలు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళగా ఉండటం, దేశ ఆర్థిక శాఖకు మహిళ అయిన నిర్మలా సీతారామన్ నాయకత్వం వహించడం మహిళల సామర్థ్యానికి నిదర్శనమన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లతో పాటు మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బాలికలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించుకోవాలని మంత్రి సూచించారు. సెల్‌ఫోన్‌ను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడపకుండా చదువు, నైపుణ్యాభివృద్ధి, క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే అది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, వారి కష్టాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఎస్టీ కమిషన్ సభ్యులు సోంలా నాయక్, సైకియాట్రిస్ట్ సుధీర్ చంద్ర, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత మాలతీ, నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# డోన్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ఇంటింటి ప్రచారం



డోన్ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి – ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా 16వ రోజు ప్యాపిలి మండలంలోని రాంపురం, రాచావాండ్లపల్లె గ్రామంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వైసీపీ పాలనలో సర్వ నాశనమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరిగి అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. వైసీపీ అంటనే ప్రజలు భయపడే పరిస్థితి ఉందని, డీసీసీపై వైసీపీ నాయకులు చేస్తున్న యాగీ చూస్తుంటే ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం (చైతన్యరథం): తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరయ్యారు. వాహనాల క్రయ విక్రయాలకు సంబంధించి వీరిపై 2023లో ఆర్టీఏ అధికారులు 16 కేసులు నమోదు చేశారు. ఇందులో 10 కేసులకు సంబంధించి మంగళవారం కోర్టులో విచారణకు హాజరు కావాల్సి ఉంది. దీంతో జేసీ ప్రభాకర్ రెడ్డి, అస్మిత్ రెడ్డితో పాటు ఇతర నిందితులు కోర్టుకు హాజరయ్యారు.

## ఏపీఎన్ఆర్‌టీ సేవలపై
# ప్రవాసాంధ్రులకు అవగాహన





**ఫిలడెల్ఫియా:** అమెరికాలోని ఫిలడెల్ఫియా-నార్రిస్ టౌన్‌లో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక తెలుగు ప్రవాసులకు ప్రభుత్వం, ఏపీఎన్ఆర్‌టీ ద్వారా అందుతున్న వివిధ సేవలు, పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. ఏపీఎన్ఆర్‌టీ ఫిలడెల్ఫియా సిటీ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూష ముసునూరి మాట్లాడుతూ ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్‌టీ అందిస్తున్న వివిధ రకాల కమ్యూనిటీ సేవలు, ప్రభుత్వ పథకాల సమాచారం, సంస్థలో నమోదు చేసుకునే (రిజిస్ట్రేషన్) విధానంలను క్షుణ్ణంగా వివరించారు. స్థానిక తెలుగు ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్‌టీ నిర్వహిస్తున్న అధికారిక వాట్సాప్ కమ్యూనిటీ గ్రూపుల్లో చేరడం ద్వారా ముఖ్యమైన సమాచారాన్ని, సేవలను సులభంగా పొందవచ్చని సూచించారు. ప్రవాసంలో నివసిస్తున్న తెలుగువారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఏపీఎన్ఆర్‌టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్ రవితేజ ముత్తు, నార్త్ ఈస్ట్ రీజినల్ కో-ఆర్డినేటర్లు రాధాకృష్ణ ముల్పూరి, శ్రీధర్ సాధినేని మాట్లాడుతూ... ఏపీఎన్ఆర్‌టీ కార్యకలాపాలు, ప్రవాసాంధ్రులకు అందుబాటులో ఉన్న సేవల వివరాలను తెలిపారు. స్థానిక తెలుగువారిని ఏకం చేస్తూ మరిన్ని భవిష్యత్తులోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.



## భారత స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో
# భద్రత కట్టుదిట్టం

**విమానాశ్రయాలకు ముందుగా చేరుకోవాలి: ప్రయాణికులకు ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ సూచన**

**దుబాయ్:** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశంలోని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నారు. ఈ నేపథ్యంలో భారత్ నుంచి యూఏఈకి రాకపోకలు సాగించే ప్రయాణికులు విమానాశ్రయాలకు ముందుగానే చేరుకోవాలని ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ సూచించాయి.

ఆగస్టు 10 నుంచి 20 మధ్య ప్రయాణించే వారు తమ షెడ్యూల్ విమానం బయల్దేరే సమయానికి చాలా ముందుగానే విమానాశ్రయానికి చేరుకోవాలని ఎయిర్ ఇండియా సూచించింది. అదనపు భద్రతా తనిఖీలు, విమానాశ్రయ అధికారిక ప్రక్రియలకు అదనపు సమయం కేటాయించుకోవాలని తెలిపింది. ప్రయాణం సాఫీగా సాగేందుకు ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని పేర్కొంది.

స్పైస్ జెట్ కూడా ఆగస్టు 11 నుంచి 20 వరకు ప్రయాణించే ప్రయాణికులకు ఇదే తరహా సూచనలు జారీ చేసింది. ఈ తేదీల్లో విమానాశ్రయాల్లో భద్రతా తనిఖీలకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నందున ప్రయాణికులు ముందుగానే చేరుకోవాలని కోరింది. చెక్-ఇన్, సెక్యూరిటీ, ఇతర విమానాశ్రయ ప్రక్రియల కోసం తగినంత సమయం కేటాయించుకోవాలని సూచించింది.

యూఏఈలో భారతీయులు అతిపెద్ద ప్రవాస జనాభాగా ఉన్నారు. జూలై, ఆగస్టు నెలల్లో పాఠశాలలకు వేసవి సెలవులు ఉండటంతో అనేక మంది భారతీయులు కుటుంబ సభ్యులను కలిసేందుకు స్వదేశానికి వెళ్తుంటారు. సెలవులు ముగియడంతో ఆగస్టు రెండు, మూడు వారాల్లో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు తిరిగి యూఏఈకి వచ్చే అవకాశం ఉంది. దీంతో భారత్-యూఏఈ విమాన మార్గాల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది.

యూఏఈ విమానాశ్రయాల ద్వారా భారత నగరాలకు కనెక్టింగ్ విమానాల్లో ప్రయాణించే వారు కూడా తమ విమానయాన సంస్థల నుంచి తాజా సూచనలను తెలుసుకోవాలి. బయల్దేరే విమానాశ్రయంతో పాటు చేరుకునే విమానాశ్రయంలోనూ అదనపు సమయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఎయిర్‌లైన్స్ అధికారులు సూచించారు.

# ఉప్పొంగిన దేశ భక్తి

## హాంగ్‌కాంగ్‌లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు
## ఉత్సాహంగా పాల్గొన్న ప్రవాస భారతీయులు, యుద్ధవీరులు





**హాంగ్‌కాంగ్:** 'సురభి ఏక్ ఎహసాస్' 10వ వార్షికోత్సవం సందర్భంగా హాంగ్‌కాంగ్‌లో తెలుగువన్ రేడియో ఆన్ ఇంటర్నెట్‌లో (టోరీ) రేడియో జాకీ జయ పీసపాటి 27వ కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఆమె 2012 నుంచి భారత సాయుధ దళాలకు అంకితం చేస్తూ 'జై హింద్' అనే టాక్ షో నిర్వహిస్తున్నారు. ఇందులో కార్గిల్ యుద్ధవీరులు, వీరనారీమణులు, సాయుధ దళాల కుటుంబాలకు మద్దతు ఇచ్చే స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. ఈ సంవత్సరం కూడా హాంగ్‌కాంగ్‌లోని ప్రవాస భారతీయులు దేశ భక్తి, అభిమానంతో దేశ రక్షకులైన సైనికుల కోసం ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు సహా పిల్లలు, పెద్దలు అందరూ అదే ఉత్సాహంతో, స్ఫూర్తితో దేశభక్తి ఉప్పొంగేలా గీతాలు పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. భారత-నేపాలీ యుద్ధ స్మారక చిహ్నానికి ఆనుకొని ఉన్న హ్యాపీ వ్యాలీలోని హిందూ దేవాలయం మోహన్ హాలులో భారత కాన్సులేట్ జనరల్, హిందూ సంఘం సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. హాంకాంగ్, మకావులలోని భారత కాన్సుల్ జనరల్ రాజేష్ ఎన్ నాయక్‌తో పాటు కాన్సుల్స్ మిస్ సుర్భి గోయల్, కాన్సుల్ కె.వెంకట్‌రమణ, మేఘనాథ్ మధుకర్ గావిత్, హిందూ సంఘం అధ్యక్షుడు లాల్ హర్దాసాని, హాంకాంగ్, చైనాల్లోని భారతీయ జనతా పార్టీ ఓవర్సీస్ ప్రెసిడెంట్ సోహన్ గోయెంకా, హిందూ స్వయం సేవక్ సంఘ్ అధ్యక్షుడు నిర్మల్ లాంగని, పూజ్ బ్రహ్మ సమాజ్ హాంకాంగ్ అధ్యక్షురాలు నీనా పుష్కర్ణ, ఇతర ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

గౌరవ కాన్సుల్ జనరల్ రాజేష్ ఎన్ నాయక్ సభనుద్దేశించి ప్రసంగిస్తూ... సైనికుల త్యాగాలను, భారత త్రివిధ దళాల విశేష సేవలను ప్రముఖంగా ప్రస్తావించారు. సురభి ఎక్ ఎహసాస్ నిర్వాహకుల స్ఫూర్తిని ప్రశంసించారు. హ్యాపీ వ్యాలీలోని హిందూ దేవాలయం వెనుక ఉన్న ఇండియన్ సోల్జర్స్ వార్ మెమోరియల్, హిందూ/సిక్కు శ్మశానవాటికలు హాంకాంగ్‌లో భారత్, నేపాలీ సైనికులను గౌరవించే ప్రధాన ప్రదేశాలని హిందూ అసోసియేషన్ అధ్యక్షుడు లాల్ హర్దాసాని పేర్కొన్నారు. ఈ స్థలంలో ధార్మిక సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు జరిగిన ఎనిమిది మంది ప్రథమ ప్రపంచ యుద్ధ సైనికుల పేర్లు శిలాఫలకంపై ఉన్నాయి. ప్రతి సంవత్సరం భారత కాన్సులేట్ జనరల్, హాంగ్‌కాంగ్, స్థానిక ప్రవాస భారతీయ సంఘాలు నిర్వహించే స్మరణోత్సవాలకు ఇది కేంద్ర బిందువుగా నిలుస్తోంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖ నిధులతో, హిందూ అసోసియేషన్ హాంగ్‌కాంగ్ సమన్వయంతో ఈ స్థలానికి ప్రధాన సంరక్షణ, నిర్మాణ పునరుద్ధరణ చేశారని తెలిపారు.



కార్గిల్ యుద్ధవీరుడు, సేనా పతక గ్రహీత అయిన కెప్టెన్ నవీన్ నాగప్ప హాంకాంగ్‌లోని ప్రవాస భారతీయులకు పంపిన వీడియో సందేశం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 'పరమవీరచక్ర' గ్రహీత కెప్టెన్ విక్రమ్‌బాత్రా యుద్ధ రంగంలో తన అనుభవాలను, శౌర్యం, మహోన్నత త్యాగం గురించి వినయంగా ప్రస్తావించారు.

ఈ ఏడాది జాతీయ చేనేత దినోత్సవం గురించి కూడా సమావేశంలో సగర్వంగా పేర్కొన్నారు. గౌరవనీయ కాన్సుల్ జనరల్ రాజేష్ ఎన్.నాయక్, తోటి కాన్సుల్స్, హిందూ అసోసియేషన్ అధ్యక్షుడు లాల్ హర్దాసాని రేడియో జాకీ జయ పీసపాటి తదితరులు.. భారతదేశ వారసత్వం పట్ల గర్వాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ సుందరమైన చేనేత వస్త్రాల్లో కనిపించారు.

సాంస్కృతిక ప్రదర్శనలిచ్చిన వారందరికీ రాజేష్ ఎన్ నాయక్ ప్రశంసా చిహ్నాలను ప్రదానం చేశారు. ఐక్యతా మంత్రాలైన జై హింద్, వందేమాతరం నినాదాలతో సభా మందిరం మార్మోగింది. వచ్చే ఏడాది మళ్లీ కలుస్తామని వాగ్దానం చేశారు. హాంకాంగ్‌లోని ప్రసిద్ధ రెస్టారెంట్ 'బాంబే డ్రీమ్స్' అందించిన అల్పాహారాన్ని అందరూ స్వీకరించారు. హాంకాంగ్ తెలుగు సమఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు, రేడియో జాకీ జయ పీసపాటి వందన సమర్పణ చేశారు.



# జెండా పండుగ సగర్వంగా నిర్వహించుకుందాం




## - దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

దేశ ప్రజలందరూ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగస్వాములు కావాలని, స్వాతంత్య్ర దినోత్సవానికి ముందు ప్రతి ఇంట్లో దాన్ని ఒక వేడుకగా జరుపుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారత 80వ స్వాతంత్య్ర దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని మోదీ మంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్య్ర సమరయోధులకు ఘనంగా నివాళు లర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్య్ర సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు.

త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# నీట్ రద్దుచేయండి!



వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షను తమిళనాడు తొలినుంచీ వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో నీట్‌కు వ్యతిరేకంగా మంగళవారం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఆరోగ్యశాఖ మంత్రి కె.అరుణ్‌రాజ్ ఈ తీర్మానాన్ని తీసుకువచ్చారు. దీనికి ప్రధాన విపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకే మద్దతు తెలిపాయి. టీవీకేకు మిత్రపక్షాల నుంచి ఎలాగూ మద్దతు ఉంది. ఒక్క బీజేపీ మాత్రం సభ నుంచి వాకౌట్ చేసింది.

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఆరోగ్య మంత్రి అరుణ్ రాజ్ మాట్లాడుతూ నీట్ ను రద్దు చేయాలన్నారు. ఈ ప్రవేశ పరీక్షవల్ల విద్యార్థుల దృష్టి కోచింగ్ సెంటర్ల వైపు మళ్లింది. ఫీజులు భారీగా వసూలు చేసే కోచింగ్ సెంటర్లు పెరిగిపోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని, సామాజికంగా ఆర్థికంగా వెనకబడిన విద్యార్థుల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాష్ట్రాల హక్కులకు ఈ పరీక్ష వ్యతిరేకం అనే విషయాన్ని తమిళనాడులోని ప్రతి ప్రభుత్వం వాదిస్తోన్న విషయాన్ని గుర్తుచేశారు. 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్య కోర్సుల్లో ప్రవేశం ఉండాలని విజయ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. గతంలో డీఎంకే ఇదే ప్రతిపాదన చేసిన సంగతి తెలిసిందే.

నీట్ పేపర్ లీక్ అంశాన్ని కూడా తమిళనాడు ప్రభుత్వం తీర్మానంలో ప్రస్తావించింది. విద్యార్థుల ఆత్మహత్యలకు ఈ పరీక్ష ఒత్తిడి కారణమని పేర్కొంది. నీట్ రద్దుతోనే వాటికి ముగింపు వస్తుందని అభిప్రాయపడింది.

# రాహుల్ ఫొటోపై దుమారం

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ, చిన్నారితో కలిసి పడవలో ఉన్న రాహుల్ గాంధీ ఫొటోను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఈ ఫొటో ఎక్కడ తీశారు? ఎప్పుడు తీశారు? రాహుల్‌తో ఉన్న మహిళ, చిన్నారి ఎవరు.. వారెవరో తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది.. అంటూ ఆయన ప్రశ్నలు సంధించారు. మామూలుగా రాహుల్ గాంధీ పార్టీ కార్యకలాపాల నుంచి అప్పుడప్పుడు విరామం తీసుకొని విదేశీ పర్యటనలకు వెళ్తుంటారు. వీటిపై బీజేపీ విమర్శలు చేస్తూనే ఉంటుంది. ఈ ఏడాది జూన్ 22 నుంచి జులై 13 మధ్యలో రాహుల్ విదేశీ పర్యటన రహస్యంగానే మిగిలిపోయింది. ఆయన ఎక్కడకు వెళ్లారు.. ఎవరిని కలిశారు.. ప్రయాణ ఖర్చుల్ని ఎవరు భరించారు..అంటూ అని కొన్నిరోజుల క్రితం బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా నిలదీసిన విషయం తెలిసిందే.

అయితే తాజాగా గిరిరాజ్ సింగ్ పంచుకున్న ఈ ఫొటో అదే పర్యటనకు సంబంధించినదా అనే విషయం స్పష్టంగా తెలియలేదు. కాగా, వైరల్ అవుతున్న ఈ ఫొటోపై రాజకీయ చర్చ మొదలైన తర్వాత కాంగ్రెస్ వివరణ ఇచ్చింది.

దీంతో కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను ఖండించింది.



వారు రాహుల్ గాంధీ మిత్రుడి కుటుంబ సభ్యులు. కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సమయంలో ఈ ఫొటో తీసినట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ స్నేహితుడు మాత్రం ఆ ఫొటోలో లేరని స్పష్టం చేశారు. అమెరికాలోని టెక్సాస్‌లో దిగిన చిత్రమది. ఈ తరహా ఆలోచన ఏమాత్రం తగదు. మీలో దాగిఉన్న నిరాశే ఇలాంటి స్పందనకు కారణమవుతోంది. అలా జరగకుండా చూసుకోండి. ఈ ఫొటో నిజమో కాదో మీరే తెలుసుకోవచ్చు..అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మండిపడ్డారు.

# నకిలీ న్యాయవాదులు!

చట్టాన్ని రక్షించాల్సిన స్థానంలో ఉంటూ.. కోర్టులనే మోసం చేస్తున్న 105 మంది నకిలీ న్యాయవాదుల దందాను అలహాబాద్ హైకోర్టు ఆదేశాలతో యూపీ బార్ కౌన్సిల్ బట్టబయలు చేసింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) దేశవ్యాప్తంగా లాయర్ల విద్యార్హతల వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టడంతో ఇది వెలుగుచూసింది. ఈ తనిఖీల్లో కేటుగాళ్లు ఎల్ఎల్‌బీ పట్టాలనే కాకుండా, పదో తరగతి, డిగ్రీ మార్కులను కూడా ఫోర్జరీ చేసినట్లు తేలింది. ఇందులో అలహాబాద్ విశ్వవిద్యాలయం పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీలు కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబీ జిల్లాకు చెందిన అమర్‌సింగ్ అనే వ్యక్తి ఏకంగా 35 ఏళ్లుగా నకిలీ ధ్రువపత్రాలతో న్యాయవాదిగా చలామణి అవుతున్నట్లు తెలిసింది.

ఈ నకిలీల వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి కఠిన చర్యలకు ఆదేశించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉత్తర్ ప్రదేశ్ బార్ కౌన్సిల్ అందించిన 105 మంది నిందితుల జాబితా ఆధారంగా ప్రయాగ్ రాజ్ పోలీసులు మూడు రోజుల్లోనే 39 మందిపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. మిగతా 66 మందిపై త్వరలోనే చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# పార్లమెంటు ఆవరణలో పోటాపోటీ నిరసనలు

అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో మంగళవారం కొంతసేపు గందరగోళం నెలకొంది. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల దాడి గురించి హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడాలని.. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మరోవైపు జార్ఖండ్‌లో విద్యార్థులపై పోలీసుల లాఠీ ఛార్జీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడాలని బీజేపీ ఎంపీలు నినాదాలు చేశారు. ఢిల్లీ విషయంలో మీడియాలో చర్చలు జరిపిన రాహుల్ జార్ఖండ్ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. మరోవైపు లోక్‌సభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు






పలికారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ బుధవారానికి వాయిదా పడింది.

వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్ షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మెలిక పెట్టారు.



# హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్

హైదరాబాద్‌లో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతోంది. కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు కానున్నాయి. ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం జరగనుంది. అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి. ట్రంప్ టవర్స్‌కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది. ఈ టవర్ల ఎత్తు 240 మీటర్లు ఉంటుంది. ఇవి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన టవర్లుగానూ, భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన ట్రంప్ టవర్లుగానూ నిలవనున్నాయి. దీనికి సంబంధించి త్వరలో జరిగే భూమి పూజకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు వెల్లడించాయి. ముంబయికి చెందిన ట్రిబెకా డెవలపర్ ట్రంప్ బ్రాండ్‌తో నిర్మాణాలు చేపడుతోంది. ట్రంప్ టవర్స్ పేరుతో దేశంలో ఇప్పటికే 8 ప్రాజెక్టులు ప్రకటించింది. పుణె, ముంబయి, కోల్‌కతా, గురుగ్రామ్‌ల్లో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసింది. దక్షిణ భారతంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్‌ను నిర్మించబోతోంది. భూమి ధర మినహాయిస్తే ఈ ప్రాజెక్టుకు రూ.1700-1800 కోట్లు ఖర్చవుతుందని ట్రిబెకా డెవలపర్ వ్యవస్థాపకుడు కల్పేశ్ మెహతా పేర్కొన్నారు. విక్రయం ద్వారా రూ.3500 కోట్ల నుంచి రూ.4200 కోట్ల మేర ఆదాయం సమకూరొచ్చని పేర్కొన్నారు. ఈ లగ్జరీ అపార్ట్‌మెంట్లలో ఒక్కో ఫ్లాట్ ధర రూ.5 కోట్ల నుంచి ప్రారంభం అవుతుందన్నారు.

# దశాబ్దాల నష్టానికి మీరే పరిహారం చెల్లించాలి

**- ఇరాన్‌కు ట్రంప్ డిమాండ్**



యుద్ధంతో జరిగిన నష్టానికి తమకు పరిహారం చెల్లించాలన్న ఇరాన్ డిమాండ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చారు. పైపైచ్చు ఇరానే తమకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇరాన్ కారణంగా గత ఐదు దశాబ్దాల్లో అమెరికాకు జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకు ముందుగా పరిహారం చెల్లించాలన్నారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల్లో ఈ అంశాన్ని కూడా ప్రస్తావిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఇరాన్ కూడా పరిహారం చెల్లించాల్సిందే. వాళ్ల దాడుల్లో ఎంతో మంది చనిపోయారు. తీవ్రగాయాలపాలయ్యారు. రోడ్ సైడ్ బాంబులు, ఇతర దాడుల్లో ఇరాన్ వాళ్లు చాలా ఫేమస్. జనరల్ సులేమానీ నాయకత్వంలో అనేక దారుణాలు జరిగాయి. యూఎస్ఎస్ కోల్ యుద్ధనౌకపై దాడి సహా పలు సందర్భాల్లో అనేక మంది చనిపోయారు. మరణాలు వేల సంఖ్యలోనే ఉన్నాయి. గత 50 ఏళ్లుగా ఇరాన్ దాడులు చేస్తూనే ఉంది. గత ఐదు నెలల్లోనే 52 వేల మంది కన్నుమూశారు. కాబట్టి, భవిష్యత్తులో జరిగే చర్చల్లో ఇరాన్ చెల్లించాల్సిన పరిహారం కూడా ఒక భాగం కావాలని ట్రంప్ అన్నారు.

శాంతి చర్చల్లో హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం కీలకంగా మారింది. ఇక హర్మూజ్‌ను తెరిచేందుకు ఇరాన్ ఇప్పటికే పలు డిమాండ్ యూఎస్ ముందుంచిన విషయం తెలిసిందే. యుద్ధం వల్ల తమకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు 300 బిలియన్ డాలర్లు కోరినట్టు సమాచారం. దీంతో, పాటు ఫ్రీజ్ చేసిన విదేశాల్లోని 100 బిలియన్ డాలర్ల నిధులను కూడా విడుదల చేయాలని ఇరాన్ కోరింది. అమెరికా తమ డిమాండ్లను అంగీకరించే వరకూ హర్మూజ్ మూసే ఉంటుందని ఇరాన్ సైనిక దళం ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ తెలిపింది. లేని పక్షంలో హర్మూజ్ యుద్ధ క్షేత్రంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇరాన్ నుంచి ట్రంప్ ఎదురు పరిహారం కోరుతుండడం చర్చలను మరింత క్లిష్టంగా మార్చింది.

## ఎయిర్‌ఫోర్స్ వన్ వదిలి..

# చిన్న విమానంలో రహస్యంగా ట్రంప్ ప్రయాణం!



ఇరాన్ దాడులకు భయపడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ చిన్న మిలటరీ విమానంలో రహస్యంగా పర్యటించాల్సి వచ్చింది. ట్రంప్ ఇటీవలి తుర్కియే పర్యటనకు సంబంధించి అంతర్జాతీయ మీడియా సంస్థ 'వాషింగ్టన్ పోస్ట్' సంచలన కథనాన్ని ప్రచురించింది. గత జులై నెలలో నాటో సదస్సులో పాల్గొన్న డొనాల్డ్ ట్రంప్ భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్‌పోర్టులోని ఫుడ్ ట్రక్కులో దాక్కోవాల్సి వచ్చిందని సదరు మీడియా సంస్థ పేర్కొంది. ఆయన ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కాకుండా ఓ చిన్న మిలిటరీ విమానంలో రహస్యంగా తుర్కియే నుంచి బ్రిటన్ ప్రయాణించారని వెల్లడించింది.

వాషింగ్టన్ పోస్ట్' కథనం మేరకు.. నాటో సదస్సు కోసం ట్రంప్ మొదట ఖతార్ దేశం బహుమతిగా ఇచ్చిన అత్యాధునిక కొత్త ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తుర్కియే వెళ్లారు. అయితే, ఇరాన్ సరిహద్దులకు ఆనుకుని ఉన్న తుర్కియేలో పార్క్ చేసిన ఈ కొత్త విమానం భద్రతపై నిఘా వర్గాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో పక్కా వ్యూహం ప్రకారం.. తుర్కియే రాజధాని అంకారా విమానాశ్రయంలో కెమెరాల ముందు అందరూ చూస్తుండగా.. ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానం ఎక్కారు. లోపలికి వెళ్లిన వెంటనే.. ఎవరికీ అనుమానం రాకుండా మరో ద్వారం నుంచి దిగిపోయి.. ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ట్రక్కు సహాయంతో రన్‌వేపై సిద్ధంగా ఉన్న చిన్న మిలిటరీ విమానంలోకి ఆయనను మార్చారు. ట్రంప్ ఆ విమానంలోనే ఉన్నారని శత్రువులను నమ్మించేందుకు, ఆయన భద్రత దృష్ట్యా ఈ ఏర్పాటు చేశారని తెలుస్తోంది. మీడియా ప్రతినిధులు, వైట్ హౌస్ సిబ్బంది అంతా అధ్యక్షుడు 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలోనే ఉన్నారని భావించారు. కానీ, ఆ పెద్ద విమానం టేకాఫ్ అవ్వడానికి ముందే ట్రంప్ ఉన్న చిన్న మిలిటరీ విమానం రహస్యంగా బ్రిటన్ వైపు దూసుకెళ్లింది. అదే రోజు రాత్రి 10:20 గంటలకు ట్రంప్ ఉన్న చిన్న మిలిటరీ విమానం సురక్షితంగా బ్రిటన్‌లోని 'రాఫ్ మైల్డెన్‌హాల్' వైమానిక స్థావరానికి చేరుకుంది. జులై 8న ఈ ఘటన జరిగిందని మీడియా కథనం పేర్కొంది.

# బాబ్ అల్ మాండెబ్‌లో నౌకపై హూతీల దాడి




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. బాబ్ అల్ మాండెబ్ జలసంధి లోని నౌకపై హూతీలు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయినట్లు యెమెన్ తీరరక్షక దళం వెల్లడించింది. మృతులను పాకిస్థాన్, ఇండోనేషియాకు చెందిన వారిగా భావిస్తున్నారు. గల్లంతైన వారి వివరాలు తెలియాల్సి ఉంది. టాంజానియా జెండా కలిగిన కార్గో నౌక ఒమన్ నుంచి జిబౌటి మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో దాడి జరిగినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై హూతీలు ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.

చమురు రవాణాలో మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తుంది. సూయజ్ కాలువ దిశగా ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక మార్గం. అంతర్జాతీయ వాణిజ్యంలో 10-12 శాతం చమురు దీని ద్వారానే పయనిస్తోంది. ప్రధాన మార్కెట్ల మధ్య ఎల్ఎన్‌జీ, ఇతర వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు ఈ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా.

# కలిసి పనిచేద్దాం

**- ఇస్రోకు నాసా ఆహ్వానం**

చంద్రుడిపై కీలక పరిశోధనలు చేస్తున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఆహ్వానం పలికింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై 2032 నాటికి శాశ్వత మానవ స్థావరం ఏర్పాటు చేసేందుకు అమెరికా తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల తలపెట్టిన మూన్ బేస్ మిషన్ లో భాగం కావాలని ఇస్రోను నాసా ఆహ్వానించింది.

ఇండియా-యూఎస్ సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో ఇటీవల జరిగింది. ఇస్రో చైర్మన్ నారాయణన్. అమెరికా రాయబారి సెర్గియో గోర్ మాట్లాడుతూ.. ద్వైపాక్షిక అంతరిక్ష సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం, దాని ప్రాముఖ్యతను ప్రస్తావించారు.

ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలను మరింత బలోపేతం చేసుకోవడం, శాస్త్రీయ సమాచారాన్ని పంచుకోవడం, సహకారం, వీటికి సంబంధించిన చర్చలను ముమ్మరం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. గతేడాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోదీ చేసిన సంయుక్త ప్రకటనకు అనుగుణంగా ఇరు దేశాలు సాధారణ, వాణిజ్య అంతరిక్ష పరిశోధనల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపైనా ఇరు పక్షాలు ప్రధానంగా దృష్టి సారించాయి.

## కొలంబియాను కుదిపేసిన భూకంపం



దక్షిణ అమెరికా దేశం కొలంబియాను పెను భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో నమోదైన శక్తిమంతమైన భూకంపం సోమవారం కొలంబియాలో పెను విధ్వంసం సృష్టించింది. ఈ విపత్తులో ముగ్గురు చిన్నారులు సహా 169 మంది మరణించారు. భవనాల శిథిలాల కింద వందలమంది చిక్కుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. దేశ రాజధాని బొగోటాకు 400 కిలోమీటర్ల దూరంలో చోకో ప్రాంతంలోని శాన్ జోస్ డెల్ పామార్ వద్ద ఈ భూకంప కేంద్ర స్థానం ఉన్నట్టు గుర్తించారు. దాదాపు 107 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం జనించిందని అమెరికా జియలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది.

## సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష



సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాటు ఆయన సోదరుడు మాహెర్ అల్ అసద్‌కు స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. సిరియాలో 14 ఏళ్ల పాటు సాగిన అంతర్యుద్ధంలో మానవత్వానికి వ్యతిరేకంగా పాల్పడిన నేరాలు, యుద్ధ నేరాలకుగానూ ఈ శిక్ష విధించింది. దక్షిణ దారా ప్రావిన్స్‌లో అణచివేతకు పాల్పడినందుకు అసద్ బంధువు అతేఫ్ నజీబ్‌కు కూడా మరణ దండన విధించింది. ఈ తీర్పు వెలువడిన సమయంలో నజీబ్ ఒక్కరే న్యాయస్థానంలో ఉన్నారు.

2024 డిసెంబర్లో తిరుగుబాటుదారులు సిరియా రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించుకోవడంతో.. అసద్ తోపాటు ఆయన సోదరుడు మాహెర్ రష్యాకు పారిపోయారు. నజీబ్‌ను స్థానిక అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సైన్యంలో బ్రిగేడియర్ జనరల్ గా పనిచేసిన నజీబ్.. దారా ప్రావిన్స్‌లో రాజకీయ భద్రతా విభాగానికి అధిపతిగా ఉన్నారు. మాహెర్ సైతం సైన్యంలో పనిచేశారు. సిరియన్ అబ్జర్వేటరీ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నివేదిక ప్రకారం.. సిరియా అంతర్యుద్ధంలో దాదాపు ఐదు లక్షల మందికి పైగా ప్రజలు మృతి చెందారు.

స్పోర్ట్స్

చైతన్యరథం

# డబ్ల్యుటీసీ ఫైనల్ చేరాలంటే..




శ్రీలంకతో ఈ నెల 15 నుంచి టీమిండియా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ మొదలు కానున్న నేపథ్యంలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటీసీ) ఫైనల్ అవకాశాలపై చర్చ మొదలయింది. డబ్ల్యుటీసీ ఫైనల్‌కి వచ్చే ఏడాది వరకు సమయం ఉంది. వచ్చే ఏడాది జూన్ 9 నుంచి 13 వరకు లండన్‌లోని ఓవల్ మైదానంలో డబ్ల్యుటీసీ ఫైనల్ జరుగుతుంది. అయితే శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో మన జట్టు ఎన్ని మ్యాచ్‌లు గెలిస్తే మనకు అవకాశం వస్తుందనే విషయమై అభిమానుల్లో కూతుహలం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక్కో జట్టు అవకాశాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

ఈ డబ్ల్యుటీసీ సర్కిల్‌లో ఆస్ట్రేలియా ఇంకా 14 టెస్టులు ఆడనుంది. అందులో ఎనిమిది మ్యాచుల్లో గెలిస్తే ఫైనల్ కి చేరుతుంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా ఇంకా 10 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో ఆరు టెస్టుల్లో గెలిస్తే చాలు. న్యూజిలాండ్‌కి ఇంకా 10 మ్యాచ్‌లు ఉన్నాయి. అందులో ఏడు గెలిస్తే ఫైనల్లో చోటు దక్కుతుంది. నాలుగో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ ఆరు మ్యాచుల్లో గెలిస్తే ఫైనల్ టికెట్ దక్కుతుంది. వారింకా 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. టీమిండియా చేతిలో ఇంకా తొమ్మిది టెస్టులు ఉన్నాయి. వాటిలో 8 మ్యాచ్‌లు గెలిస్తేనే ఫైనల్ కి వెళుతుంది. శ్రీలంకదీ ఇంచుమించు భారత్ పరిస్థితే. 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. ఏడు గెలిస్తేనే ఫైనల్‌లో చోటు దక్కుతుంది. పాకిస్థాన్ ఆడాల్సిన మ్యాచ్‌లు 7. అన్నీ గెలిస్తేనే తుది పోరుకు అవకాశం.. అయితే ఇతర జట్ల ఫలితాలు కూడా ఇక్కడ కీలకం కానున్నాయి. వెస్టిండీస్, ఇంగ్లాండ్‌కు ఈ డబ్ల్యుటీసీ సైకిల్లో ఫైనల్ కి చేరే అవకాశం దాదాపు లేనట్లే. వరుస ఓటములే దీనికి కారణం.

ఈ సమీకరణాలన్నీ ఆగస్టు 10 నాటి ఫలితాల వరకు ఉన్న పాయింట్ల ఆధారంగా వేసిన అంచనాలు. మ్యాచ్లు జరిగే కొద్దీ లెక్కలు మారుతాయి. అలాగే ఏదైనా టెస్టు డ్రా అయినా సమీకరణాలు మారుతాయి.

# పాపం విండీస్..!



ఒకప్పుడు ప్రపంచ క్రికెట్‌ను శాసించిన వెస్టిండీస్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. వన్డే ప్రపంచ కప్ 2027కు నేరుగా అర్హత సాధించే అవకాశాన్ని ఆ జట్టు కోల్పోయింది. సెప్టెంబర్ 30 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచే జట్లకు నేరుగా ప్రపంచ కప్ బెర్త్ దక్కనుంది. ఆతిథ్య దేశాలు దక్షిణాఫ్రికా, జింబాబ్వేతో కలిపి మొత్తం 10 జట్లు నేరుగా అర్హత సాధించనున్నాయి. తాజాగా ఐర్లాండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఆ జట్టు టాప్-8లోకి దూసుకొచ్చింది. ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌తో పాటు ఆతిథ్య జట్లు దక్షిణాఫ్రికా, జింబాబ్వే వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించాయి. వెస్టిండీస్ ఇంకా భారత్‌తో రెండు వన్డేలు ఆడాల్సి ఉంది. వాటిలో రెండింటినీ గెలిచినా.. ఆఫ్ఘనిస్థాన్‌ను వెనక్కి నెట్టి టాప్-10లోకి వచ్చే అవకాశం లేదు.

**క్వాలిఫయర్ ద్వారా..**

ఈ పరిస్థితుల్లో వన్డే ప్రపంచ కప్ 2027లో చోటు దక్కించుకోవడం కోసం వెస్టిండీస్ జట్టు.. ఐసీసీ వరల్డ్ కప్ క్వాలిఫయర్ టోర్నీలో ఆడాల్సి ఉంటుంది. ఇందులో ఐర్లాండ్‌తో పాటు క్రికెట్ వరల్డ్ కప్ లీగ్-2లో మెరుగైన ప్రదర్శన చేసిన జట్లు, క్వాలిఫయర్ ప్లే ఆఫ్స్ నుంచి వచ్చిన జట్లు పాల్గొంటాయి. క్వాలిఫయర్‌లో విజేతగా నిలిస్తే వెస్టిండీస్ నేరుగా ప్రపంచ కప్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ రెండు, మూడు లేదా నాలుగో స్థానాల్లో నిలిస్తే మాత్రం ప్రపంచ కప్ 'సూపర్ సిరీస్' ప్లే ఆఫ్‌లో ఆడే అవకాశం ఉంటుంది. అందులో అగ్రస్థానం దక్కించుకుంటే వరల్డ్ కప్‌లో చివరి బెర్తును ఖరారు చేసుకుంటుంది.

2023 ప్రపంచ కప్‌కు కూడా వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించలేక క్వాలిఫయర్స్‌కు వెళ్లింది. అయితే అక్కడా విఫలమై తొలిసారి ప్రపంచ కప్‌కు దూరమైంది. అనంతరం ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అర్హత సాధించలేకపోయింది. ఇప్పుడు 2027 ప్రపంచ కప్ బెర్త్ కోసం మరోసారి క్వాలిఫయర్ మార్గాన్నే నమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఐపీఎల్ ఆటగాడు అభిషేక్ పోరెల్ అరెస్ట్



ఐపీఎల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను అత్యాచారం కేసులో పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన అత్యాచారం, బెదిరింపుల కేసులో అభిషేక్‌ను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కర్ణాటకకు చెందిన ఓ వైద్య విద్యార్థిని గత జూన్‌లో హుగ్లీలోని మొగ్రా పోలీస్ స్టేషన్లో అభిషేక్‌పై ఫిర్యాదు చేసింది. పెళ్లి చేసుకుంటానని చెప్పి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని, ఇద్దరం కలిసి విదేశాలకు కూడా వెళ్లామని ఆమె తెలిపింది. గత ఏడాది నుంచి తమ మధ్య విభేదాలు తలెత్తాయని, తనపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు అభిషేక్‌ను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో ఆ యువతి కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రికెటర్‌ను అరెస్టు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో మంగళవారం అభిషేక్ పోరెల్‌ను కోల్‌కతా పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

# గంగూలీ దంపతులకు బెదిరింపు లేఖలు

భారత మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, ఆయన సతీమణి డోనా గంగూలీని చంపేస్తామంటూ బెదిరింపు లేఖలు రావడం కలకలం రేపింది. ఆరు నెలలుగా ఇలాంటి లేఖలు వస్తున్నాయని గంగూలీ కుటుంబసభ్యులు తెలిపారు. ఎవరో ఆకతాయిలు ఇలా చేస్తున్నారని వారు మొదట్లో పెద్దగా పట్టించుకోలేదు. కానీ బెదిరింపు లేఖలు పదే పదే వస్తుండటంతో పోలీసులను ఆశ్రయించారు. ఇటీవల వచ్చిన లేఖలో గంగూలీ, ఆయన భార్యతోపాటు వారి సన్నిహితులకు హాని చేస్తామని బెదిరించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ బెదిరింపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని.. తమకు భద్రత కల్పించాలని గంగూలీ కుటుంబసభ్యులు కోరారు.

గంగూలీ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దక్షిణ కోల్‌కతాలోని ఠాకూర్‌పుకూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బెదిరింపు లేఖలు కొరియర్ ద్వారా వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బెల్ఘరియాకు చెందిన వ్యక్తి ఈ లేఖలు పంపినట్లు అనుమానిస్తున్నారు. కొరియర్ సంస్థ నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.. లేఖలతో సంబంధం ఉన్న మొబైల్ నంబర్, సిమ్ కార్డు కదలికలపై ఆరా తీస్తున్నారు. అన్ని లేఖల వెనుక ఒకే వ్యక్తి ఉన్నాడా? బెదిరింపులకు కారణమేంటి? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.



# విరాట్ ఎనర్జీ వేరే లెవల్!



భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ప్రశంసలు కురిపించాడు. ఫీల్డింగ్‌లో కోహ్లి చూపించే ఎనర్జీ అద్భుతమని కొనియాడాడు. విరాట్ ప్రభావం జట్టులోని మిగతా ప్లేయర్లపైనా పడుతుందని వెల్లడించాడు. ప్రాక్టీస్‌లో చూపించే ఉత్సాహాన్నే.. మ్యాచ్‌లోనూ ప్రదర్శిస్తాడని తెలిపాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ గురించి దిలీప్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే.. ఫీల్డింగ్ విషయంలో రాజీ పడడు. పవర్ ప్లేలో కవర్స్, షార్ట్ మిడ్ వికెట్ వంటి స్థానాల్లో అతడి రిఫ్లెక్సులు, డైవ్స్, బంతిని ఆపే విధానం అద్భుతంగా ఉంటుంది. బంతి తన వైపు రానప్పుడు కూడా అతడి ఫీల్డింగ్ ప్రయత్నాలు ఆగవు. నాన్‌స్ట్రైకర్ వైపు పరుగెత్తి త్రో అందుకుని వికెట్ కీపర్‌కు బంతిని అందిస్తుంటాడు. విరాట్ ఇప్పటికే టెస్టు, టీ20లకు వీడ్కోలు చెప్పేశాడు. కెరీర్‌లో ఈ దశలోనూ చివరి ఓవర్లలో లాంగ్ ఆన్‌లో ఫీల్డింగ్ చేస్తాడు. అక్కడి నుంచి పరుగెత్తుకొస్తాడు. అతడి తీవ్రత పక్కనున్న వారిని ప్రభావితం చేస్తుంది. విరాట్ ప్రాక్టీస్‌లో ఎలా ఉంటాడో.. మ్యాచ్‌లోనూ అలాగే ఉంటాడు. అతడితో కలిసి ఫీల్డింగ్ చేసే మిగతా ఆటగాళ్లు కూడా తమ స్థాయిని మరింత పెంచుకుంటారు. జట్టుపై అతడి ప్రభావం ఇప్పటికీ ఉందని దిలీప్ వివరించాడు.

2021 నవంబర్‌లో టీమిండియా సహాయక బృందంలో చేరిన దిలీప్.. ఇటీవలే ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతడి హయాంలో భారత్ 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లతో పాటు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023, 2025 ఆసియా కప్ టైటిళ్లు సాధించింది. 2023 వన్డే ప్రపంచకప్, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ రన్నరప్‌గా నిలిచింది. జింబాబ్వే పర్యటన అనంతరం దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. అతడి స్థానంలో భారత మాజీ క్రికెటర్ శుభదీప్ ఘోష్ ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

# భారత్‌తో మరింత క్రికెట్

**- ఈసీబీ యోచన**

భారత్‌తో మరిన్ని సిరీస్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) యోచిస్తోంది. టీమిండియాతో మరిన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఈసీబీ ఆసక్తి చూపుతోంది. ముఖ్యంగా వన్డేల్లో మూడు దేశాల ట్రై- సిరీస్‌లను తిరిగి మొదలెట్టాలని భావిస్తోంది. అలాగే భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఈసీబీ సీఈఓ రిచర్డ్ గౌల్డ్ వెల్లడించారు.

వన్డే క్రికెట్లో మూడు దేశాల ట్రై- సిరీస్‌లను తిరిగి ప్రవేశపెట్టే దిశగా చర్చలు జరుగుతున్నాయని రిచర్డ్ గౌల్డ్ తెలిపారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో కొన్ని ట్రై-సిరీస్‌లు నిర్వహించే ప్రణాళికలు ఇప్పటికే సిద్ధమవుతున్నాయన్నారు.

వన్డేలతో పాటు టెస్టు క్రికెట్‌పైనా ఈసీబీ ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్, ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌లను అత్యున్నత స్థాయి పోటీగా రిచర్డ్ గౌల్డ్ అభివర్ణించారు. భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్లు ఆడేందుకు ఈసీబీ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో దక్షిణాఫ్రికాతో కూడా ఇలాంటి సుదీర్ఘ టెస్టు సిరీస్‌లు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

చైతన్య రథం
సినిమా
బుధవారం 12 ఆగస్టు 2026 X

# 'అవతార్'ను దాటేసిన ది ఒడిస్సీ

హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తాజా సినిమా 'ది ఒడిస్సీ' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధిస్తూ.. నోలన్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రంగా నిలవడంతో పాటు ఐమ్యాక్స్ చరిత్రలోనూ సరికొత్త రికార్డును సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా 1.1 బిలియన్ డాలర్ల వసూళ్లు సాధించిన 'ది ఒడిస్సీ'.. ఇప్పటివరకు నోలన్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన 'ది డార్క్ నైట్ రైజెస్' రికార్డును అధిగమించింది. చైనా, జపాన్ లాంటి భారీ మార్కెట్లలో ఇంకా విడుదల కాకముందే ఈ ఘనత సాధించడం విశేషం.

జేమ్స్ కేమరూన్ తెరకెక్కించిన 'అవతార్' ఇప్పటివరకు ఐ మ్యాక్స్ చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. 'అవతార్' ఐ మ్యాక్స్ ద్వారా సుమారు వి271 మిలియన్లు రాబట్టగా.. 'ది ఒడిస్సీ' ఇప్పటికే 289 మిలియన్ డాలర్లు వసూలు చేసి ఆ రికార్డును బద్దలు కొట్టింది. ఈ రికార్డు వెనుక నోలన్ సినిమాలకు ఉన్న ప్రత్యేకమైన థియేట్రికల్ క్రేజ్ కీలకంగా కనిపిస్తోంది. పెద్ద తెరపై, ముఖ్యంగా





ఐమ్యాక్స్‌లో తన సినిమాలను చూడాలని ప్రేక్షకులు కోరుకునేలా నోలన్ చిత్రాలను రూపొందిస్తుంటారు. 'ది ఒడిస్సీ'ను పూర్తిస్థాయిలో ఐ మ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరించడం కూడా ఈ ఆసక్తిని మరింత పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐమ్యాక్స్ స్క్రీన్లలో సెప్టెంబర్ వరకు ది ఒడిస్సీ టికెట్లు ముందుగానే అమ్ముడవడం.. సినిమాకు ఉన్న డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. అమెరికా మార్కెట్‌లోనే ఐ మ్యాక్స్ వెర్షన్ 147.3 మిలియన్ డాలర్లు రాబట్టగా.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మరో 141.8 మిలియన్లు డాలర్లు వచ్చాయి. అ ఐ మ్యాక్స్ ఫార్మాట్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో పెరుగుతున్న ఆదరణను ఈ సినిమా మరోసారి నిరూపించింది.

ఇక ఈ శుక్రవారం చైనాలో 800 ఐమాక్స్ స్క్రీన్లలో 'ది ఒడిస్సీ' విడుదల కానుంది. దీంతో చైనా మార్కెట్‌లోనూ భారీ వసూళ్లు సాధించి మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. జపాన్ మార్కెట్ కూడా ఇంకా మిగిలి ఉండటంతో.. సినిమా తుది వసూళ్లు మరింత భారీ స్థాయికి చేరే అవకాశం ఉంది.

'ది ఒడిస్సీ' విజయం కేవలం నోలన్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్ మాత్రమే కాదు. ఓటీటీ స్ట్రీమింగ్ యుగంలోనూ బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేకమైన సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు ఎంత విలువ ఇస్తున్నారో ఈ సినిమా నిరూపించింది.

# శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు..




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఇరుముడి'. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు భక్తి అంశాలను మేళవిస్తూ దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించడంతో సినిమా కథపై సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఈ చిత్రం శబరిమల నేపథ్యంతో సాగుతుందనే ప్రచారం జోరుగా సాగింది. ఈ వార్తలపై దర్శకుడు శివ నిర్వాణ స్పష్టతఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇరుముడి' కథకు శబరిమల దేవాలయంతో ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

సినిమాలో హీరో జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక ముఖ్యమైన భాగం మాత్రమే. అయ్యప్ప దీక్షలో భక్తులు కఠినమైన నియమాలు పాటిస్తారు. అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలి. అలాంటి పరిస్థితుల్లో వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్షను తీసుకుంటే అతని జీవితంలో ఎలాంటి సంఘర్షణలు చోటు చేసుకుంటాయి అనే అంశమే కథలో ప్రధానంగా ఉంటుంది. ఈ 41 రోజుల కాలమే సినిమాకు ప్రధాన బలం. దీక్షకు ముందు హీరో జీవితం ఎలా ఉండేది? దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగింది? అతని జీవితంలో ఎలాంటి మార్పులు వచ్చాయి? అనే అంశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. కఠినమైన నియమాలు ఉండటం వల్లే అయ్యప్ప దీక్షనేపథ్యాన్ని ఎంచుకున్నాం. కానీ ఇది శబరిమల యాత్రకు సంబంధించిన కథకాదు అని స్పష్టం చేశారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రాహుల్ సిప్లిగంజ్‌పై కేసు

బిగ్ బాస్ విజేత, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌పై విశాఖలో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆయనతోపాటు మరో 15 మందిపై విశాఖ పోలీసులు కేసు నమోదు చేశారు. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది పెళ్లి పేరుతో తనను మోసంచేశాడంటూ ఓ యువతి ఎంవీపీ కాలనీ పోలీసులను ఆశ్రయించింది. ఈనేపథ్యంలో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది కర్వారపు రాహుల్‌రెడ్డిపై బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. వివాహం చేసుకుంటానని నమ్మించి తనను శారీరకంగా వాడుకొని మోసం చేశాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే బెదిరింపులు, పరువు నష్టం, దొంగతనంతోపాటు తనప్రాణాలకు ముప్పు పొంచి ఉందంటూ ఆ ఫిర్యాదులో యువతి పేర్కొంది. ఈ కేసులో అడ్వకేట్ గీతా ప్రసన్న చందన, ఆమె భర్త శివ నారాయణ, జర్నలిస్టులు నరేష్, ఉదయ్, సాయిరాంతోపాటు సువర్ణ, హరిణ్యరెడ్డి, కార్తీక్, కేఆర్ రెడ్డిలపై కూడా కేసు నమోదు చేశారు.

మరోవైపు ఈ ఏడాది మార్చి 10వ తేదీన కేవలం రాహుల్‌రెడ్డిపై మాత్రమే విశాఖ పోలీస్ కమిషనర్‌కు ఆ యువతి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత నెలలు గడిచాక మరో 11మంది పేర్లను చేర్చుతూ ఆ యువతి రెండో ఫిర్యాదు ఇచ్చింది. దీనిపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్‌రెడ్డి నుంచి బాధితురాలు రూ.కోటి డిమాండ్ చేసి అది నెరవేరక పోవడంతోనే ఈ ఫిర్యాదు చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలన్నీ దర్యాప్తులో తేలాల్సి



ఉంది. ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదైనంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదని, దర్యాప్తు పూర్తిచేసిన తర్వాతే వాస్తవాలు వెల్లడవుతాయని పోలీసులు అంటున్నారు.

# అక్టోబర్ 30న 'రణబాలి'?

టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్‌గా పేరున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరోసారి కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్‌తో పాటు దర్శకుడి ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించిన గత చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో ఈ జంట మరోసారి తెరపై కనిపించనుండటంతో అభిమానులు 'రణబాలి' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

తొలుత 'రణబాలి' చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. అయితే సినిమా చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తికాకపోవడంతో విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. దీంతో కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడు ఉంటుందా అని విజయ్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొత్త విడుదల తేదీపై ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. అక్టోబర్ 30న 'రణబాలి'ని థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిలిం నగర్లో టాక్ నడుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సినిమా కంటెంట్ మార్కెటింగ్




# 'తుడక్కం' రికార్డ్ కలెక్షన్లు

యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మళయాళ సూపర్‌స్టార్ మోహన్ లాల్ కుమార్తె విస్మయ తొలి సినిమాతోనే అదరగొట్టేశారు. జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది.

బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. దీంతో



అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది.

విస్మయ మోహన్ లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు.

సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.